
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:193 హైదరాబాద్, ఆదివారం, 2 ఫిబ్రవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

## బడ్జెట్‌లో స్టార్టప్‌లకు సూపర్ న్యూస్.. లక్షల వర్షం




కేంద్ర ప్రభుత్వం స్టార్టప్ కంపెనీలకు సూపర్ న్యూస్ చెప్పింది. ఇవాళ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో స్టార్టప్స్ గురించి ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. స్టార్టప్‌లు, మైక్రో స్కేల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ మరింత వృద్ధిలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వీటికి ఊతం ఇస్తూ ప్రోత్సాహకాలు ప్రకటించారు. ముఖ్యంగా ఎంఎస్‌ఎంఈకి బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చారు. వీటి ద్వారా 36 శాతం ఉత్పాదకత వస్తోందన్నారు. స్టార్టప్‌ల కోసం రూ.20 కోట్ల వరకు రుణాలు ఇస్తున్నట్లు ప్రకటించారు నిర్మలమ్మ. అంకుర సంస్థలకు ప్రత్యేక క్రెడిట్ కార్డులు ఇస్తామన్నారు.

స్టార్టప్‌లకు ప్రోత్సాహకంగా రూ.5 లక్షలు లిమిట్ కలిగిన క్రెడిట్ కార్డులు ఇస్తామని ఆర్థిక మంత్రి వెల్లడించారు. మొదటి ఏడాది 10 లక్షల మందికి ఈ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. స్టార్టప్స్ కోసం ఫండ్ ఆఫ్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలపారు నిర్మలా సీతారామన్. కార్మికులు ఎక్కువగా పనిచేసే కంపెనీలకు కూడా చేయూత అందిస్తామన్నారు. తోలు బొమ్మలు, బొమ్మల రంగానికి చేయూతను అందిస్తామని.. వాటికి ప్రోత్సాహకంగా క్లస్టర్స్ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు రాబోయే 5 ఏళ్లలో రూ.1.5 లక్షల కోట్ల రుణాలు ఇస్తామని వివరించారు.

## 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ ఇది: ప్రధాని మోదీ

: కేంద్రంలో ఎన్డీయే సర్కార్ మూడోసారి కొలువుదీరిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ )పై ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. ఇది 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని కొనియాడారు. దీంతో పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ పద్దు దేశాన్ని వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుందని పేర్కొన్నారు.



'భారత అభివృద్ధి ప్రయాణంలో ఈ బడ్జెట్ ఒక ముఖ్యమైన మైలురాయి. ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలు నెరవేర్చే బడ్జెట్. అనేక రంగాల్లో యువతకు అవకాశాలను కల్పిస్తున్నాం. బడ్జెట్‌లు సాధారణంగా ఖజానాను నింపడంపై దృష్టి సారిస్తాయి. కానీ.. ఈ బడ్జెట్ మాత్రం ప్రజల జేబులు నింపేందుకు, సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించింది. ఈ బడ్జెట్‌లో రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్ను లేదు. అన్ని ఆదాయ వర్గాలకు పన్నులను తగ్గించారు. ఇది మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనకరం" అని ప్రధాని పేర్కొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సున్నా: టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్



హైదరాబాద్: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ 2025-26 (గో తెలంగాణకు ఇచ్చింది సున్నా అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. తెలుగు కోడలు అయి ఉండి కూడా నిర్మలమ్మ తెలంగాణపై ప్రేమ చూపలేదన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని అసహనం వ్యక్తం చేశారు.

భాజపా తెలంగాణపై వివక్ష చూపిస్తోందని.. రాజకీయంగా రాష్ట్రాన్ని దెబ్బతీయాలని చూస్తోందని ఆరోపించారు. త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో అక్కడ రాజకీయ లబ్ధి కోసం భాజపా కేంద్ర బడ్జెట్‌ను ఉపయోగించుకుంటోందని మండిపడ్డారు. తెలంగాణకు ఎన్నికల సమయంలో ప్రధాని మోదీ, భాజపా నాయకులు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (%=వఋఖత్ష్ర =వ౧౧౨%), ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు.. కేంద్ర మంత్రులను, ప్రధాన మంత్రిని కలిసి తెలంగాణకు రావాల్సిన అనేక అంశాలపై విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా కేంద్రం తెలంగాణకు అవసరమైన అంశాల్లో సహకారాన్ని అందించాలని కోరారు.

## మళ్లీ ఎన్‌కౌంటర్: భారీగా మావోయిస్టులు హతం

రాయ్‌పూర్, ఫిబ్రవరి 01: ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకొంది. బీజాపూర్ జిల్లాలోని గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు హతమయ్యారు. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని భద్రతా దళాలు వెల్లడించాయి. మరోవైపు మావోయిస్టుల కోసం భద్రతా దళాలు చేపట్టిన కూబింగ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది.గంగలూరు పోలీస్ స్టేషన్ పరధిలో మావోయిస్టులు సమావేశమయ్యారంటూ భద్రతా దళాలకు శనివారం ఉదయం సమాచారం అందింది. దీంతో ఆ ప్రాంతానికి చేరుకొన్న భద్రత దళాలు కూంబింగ్ చేపట్టాయి.

## మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి కీలక సమావేశం.. కారణమిదే..

తెలంగాణ ముఖ్యమంత్రి కె. రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులతో కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరుగుతోంది. రాష్ట్ర కేంద్ర బడ్జెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బడ్జెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ఫైనాన్స్ డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం.



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షిస్తున్నారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరుపుతున్నారు.

రాష్ట్ర బడ్జెట్ తయారీపై చర్చ..

తెలంగాణ ప్రభుత్వం ఈ సమావేశంలో బడ్జెట్ 2025-26 రూపకల్పనపై ప్రాధాన్యత ఇచ్చే ప్రతిపాదనలు పరిశీలించనుంది. ముఖ్యంగా, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను పరిగణనలోకి తీసుకొని, ప్రభుత్వం అవసరమైన రుణాల కోసం సూచనలపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు.. కిషన్‌రెడ్డి ఏం చెప్పారంటే?

2025 ఎ దిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్.. మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ ద్వారా తెలంగాణకు జరిగే లబ్ధిని వివరించారు.



"ఈ బడ్జెట్ ఎంతో ప్రత్యేకమైంది. పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చింది. పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసే బడ్జెట్ ఇది. రూ.12లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చి.. మోదీ సర్కార్ ఎంతో గొప్ప నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వేసిన మొదటి అడుగు ఇది. కొవిడ్, ఆ తర్వాత యుద్ధాల కారణంగా చాలా దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాయి.

తెలంగాణకు ఎమిచ్చారని డిబేట్‌లలో కొందరు అంటున్నారు. ఇది రాష్ట్ర బడ్జెట్ కాదు.. కేంద్ర బడ్జెట్. కేంద్రం అమలు చేసే అన్ని పథకాల్లో తెలంగాణ కూడా భాగస్వామిగా ఉంటుంది. వచ్చే ఐదేళ్లలో ఎంఎస్‌ఎంఈలకు బడ్జెట్‌లో రూ.1.50లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో తెలంగాణకు కూడా లబ్ధి చేకూరుతుంది. రాష్ట్రంలో 10లక్షలకు పైగా ఎంఎస్‌ఎంఈలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా 27 రంగాల్లో స్టార్టప్ కంపెనీలు ఉన్నాయి. వీటి కోసం రూ.10వేల కోట్లతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీని ద్వారా తెలంగాణలో ఉన్న స్టార్టప్ కంపెనీలకు లబ్ధి చేకూరుతుంది. 50 ఏళ్ల వరకు వడ్డీ రహిత రుణాలతో తెలంగాణకు కూడా లబ్ధి కలుగుతుంది.కేంద్ర ప్రభుత్వం ఏ సంస్కరణలు తీసుకొచ్చినా.. దాని లబ్ధి తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు ఉంటుంది. ఇప్పటికే అమలవుతోన్న కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిని, నిధుల వాటాను కూడా బడ్జెట్‌లో పెంచారు. అర్బన్ స్టేట్‌గా ఉన్న తెలంగాణకు రూ.10వేల కోట్లు రాబోతున్నాయి. రాష్ట్రంలో ఉన్న 125 అర్బన్ లోకల్ బాడీస్‌కు అమృత్ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంది. స్వనిధి పథకం కింద రాష్ట్రంలో ఉన్న స్ట్రీట్ వెండర్స్‌కు లబ్ధి చేకూరుతుంది. ఇప్పటికే ఈ పథకం కింద రాష్ట్రంలో 7.5లక్షల మంది లబ్ధి పొందారు. గిగ్ వర్కర్లకు ఐడీ కార్డులు, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కల్పిస్తామని బడ్జెట్‌లో కేంద్రం ప్రకటించింది. దీని ద్వారా రాష్ట్రంలో ఉన్న గిగ్ వర్కర్స్‌కు ఎంతో మేలు జరుగతుంది" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సుప్రీం వార్నింగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వేసిన అనర్హతా పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీపై సుప్రీంకోర్టు ప్రశ్నల వర్షం కురిపించింది. ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత అని ప్రశ్నించింది. రీజనబుల్ టైమ్ అంటే మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేవరకా అంటూ అసహనం ప్రదర్శించింది.



అయితే ఎంత కాలం పడుతుందా అన్నదాదనిపై తాను స్పీకర్‌ను అడిగి నిర్ణయం చెప్తానని ముకుల్ రోహిత్గి సుప్రీంకోర్టుకు తెలిపారు. తదుపరి విచారణ వచ్చేవారానికి వాయిదా వేస్తూ ధర్మాసనం నిర్ణయం తీసుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై ఎన్నికల్లో గెలిచి, తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మందిపై అనర్హతా వేటు వేయాలని రెండు వేర్వేరు పిటిషన్లను బీఆర్ఎస్ నేతలు దాఖలు చేసారు. పోచారం, కాలే యాదయ్య, సంజయ్ కుమార్, కృష్ణమోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, అరికెపూడి గాంధీలపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. వారిని అనర్హులుగా ప్రకటించాలని ఆ మేరకు తెలంగాణ స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ పిటిషన్ ద్వారా సుప్రీంకోర్టును అభ్యర్థించింది. ఈ అంశంపై తెలంగాణ హైకోర్టు ఇప్పటికే తీర్పు ఇచ్చింది. స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించలేమని, ఎటువంటి గడువు విధించలేమని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ తీర్పును సవాలు చేస్తూ బీఆర్ఎస్ పార్టీ తరపున ఈ పిటిషన్లు దాఖలు చేశారు. బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యేలలో 10 మంది కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద వారిని అనర్హులుగా ప్రకటించాలని హైకోర్టును ఆశ్రయించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను వెంటనే అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌ను ఆదేశిస్తూ హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చారు. సింగిల్ జడ్జి తీర్పుపై శాసనసభ కార్యదర్శి హైకోర్టు ప్రత్యేక బెంచ్‌ను ఆశ్రయించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై ఎప్పుడైనా చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు ఉందని, దీనికి కాలపరిమితి లేదని ప్రత్యేక బెంచ్ తీర్పు ఇచ్చింది. అయితే, స్పీకర్ ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ హైకమాండ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇలాంటి పిటిషన్లపై నిర్ణయం తీసుకునే హక్కు స్పీకర్ కు మాత్రమే ఉందని.. కోర్టులు ఆదేశించలేవని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నారు. తదుపరి విచారణలో స్పీకర్ ఏం చెబుతున్నారన్నది ఆసక్తికరంగా మారింది.

భారతశక్తి
VOICE OF INDIAN

# ప్రజాభివృద్ధికి కావాల్సిందేంటి?

కుల, మత, ప్రాంత, లింగ, భాషా భేదాలకు అతీతంగా ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం జరిగే స్వతంత్ర భారతాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నది రాజ్యాంగ ప్రవేశికలోని సుందర స్వప్నం. అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ సమానత్వాన్ని సాధించాలన్నది మరో లక్ష్యం. ఎప్పుడో ఏడున్నర దశాబ్దాల కిందట నిర్దేశించుకున్న ఆ గమ్యాలను మనం ఇప్పటికీ చేరుకోలేకపోయాం! దానికి కారణమేంటి? ప్రజలను ఓటర్లుగా చూస్తూ, వర్గాల వారీగా వారిని విభజిస్తూ ఓట్లు కొల్లగొట్టడానికే రాజకీయ పక్షాలు సదా ప్రయత్నిస్తున్నాయి. సామాజిక సమ్మిళిత ప్రగతికి మార్గాలేంటో అన్వేషించకుండా, తమను అధికారంలోకి తెచ్చే వ్యూహాలకే పార్టీలు పదును పెడుతుంటాయి. అందులో భాగంగానే ఎన్నికల వేళ అవి ఎడతెరిపి లేకుండా వాగ్దానాల వర్షాన్ని కురిపిస్తుంటాయి. పదవులకు గురిపెట్టి పార్టీలు పోటీలుపడి ప్రకటిస్తున్న ప్రజాకర్షక పథకాలు రాష్ట్రాల ఆర్థికారోగ్యానికి హానికరమైనవని ఆర్థికవేత్తలు కొన్నేళ్లుగా హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ నాయకులు ఎప్పటికప్పుడు సరికొత్త తాయిలాలతో జనాన్ని బులిపిస్తున్నారు. దిల్లీ ఎన్నికల సందర్భంగా వెల్లువెత్తుతున్న హామీలే ఇందుకు తాజా నిదర్శనాలు!

‘జీవన నాణ్యత, సామాజిక సుహృద్భావాలపై ఉచిత పథకాలు ప్రభావం చూపిస్తాయి. కాబట్టి సంపద సృష్టికి అక్కరకొచ్చే అభివృద్ధి విధానాల వైపు ప్రభుత్వాలు మళ్లాలి’ అని పదిహేనో ఆర్థిక సంఘం అధ్యక్షుడు ఎన్.కె.సింగ్ స్పష్టంగా చెప్పారు. ఆయా పథకాల అమలుకు అయ్యే ఖర్చెంత, దాంతో చేకూరే లాభమెంత అన్నది ప్రజలకు తెలియజేయాలని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు నిరుడు సూచించారు. ఆర్థిక వ్యవస్థకు, ప్రజలకు దీర్ఘకాలంలో మేలు చేయని రాజకీయ వరదానాల కట్టడికి రాష్ట్రాలతో చర్చించి కేంద్రం ఒక మార్గదర్శక నియమావళిని రూపొందించాలని దువ్వూరి తాజాగా అభిప్రాయపడ్డారు. అది సహేతుకమైనదే. జీవన సమరంలో నెగ్గుకురాలేని పేదలెందరో ఉన్న మన దేశంలో అణగారిన వర్గాలకు ప్రభుత్వాలు అండగా నిలబడాల్సిందే. అందరికీ విద్య, వైద్యం అందించే, ఉపాధి చూపించే నైపుణ్య శిక్షణ పథకాలూ కచ్చితంగా అవసరమే. మహిళలకు సాధికారత కల్పించి, ఆర్థిక కార్యకలాపాల్లో వారిని భాగస్వాములను చేసే సర్కారీ చొరవ హర్షించదగినదే. కానీ, పెట్టుబడి వ్యయాన్ని తగ్గించి ఓటుబ్యాంకులకు మాయవలలు విసరడానికి పరిమితమయ్యే పార్టీల పోకడలే ప్రజాభారతానికి ప్రమాదకరమైనవి!

సొంత పన్నుల ద్వారా రాష్ట్రాలకు సమకూరుతున్న ఆదాయంలో రకరకాల రాయితీల విలువ 2018-19లో రూ.1.87 లక్షల కోట్లుగా ఉండేది. 2023-24కు వచ్చేసరికి అది రూ.4.73 లక్షల కోట్లకు పెరిగింది. రిజర్వ్‌బ్యాంక్ నివేదిక ప్రకారం- రాష్ట్రాలూ కేంద్ర పాలిత ప్రాంతాల అప్పుల మొత్తం 2016లో రూ.32.59 లక్షల కోట్లు. 2024-25లో అవి రూ.93.93 లక్షల కోట్లకు ఎగబాకుతున్నాయి. తెస్తున్న అప్పులతో మౌలిక సదుపాయాలను పెంచి సంపదను సృష్టిస్తున్నారా అంటే- మూలధన వ్యయం తీసికట్టుగా ఉంటోంది. అభివృద్ధేతర ఖర్చులకు 2019-20లో రూ.10.1 లక్షల కోట్లు కరిగిపోతే... ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆ మొత్తం రూ.16.9 లక్షల కోట్లకు చేరింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్థిక క్రమశిక్షణను పాటించడం అత్యావశ్యకమని రిజర్వ్ బ్యాంకు ఇటీవలే రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఇలాంటి హెచ్చరికలను ఖాతరు చేయని ప్రభుత్వాలు- ఒకచేత్తో ఇస్తూ, పన్నుల బాదుడుతో మరోచేత్తో ప్రజల సొమ్మును గుంజుకుంటున్నాయి. మేలిమి చదువులు, తీరైన వసతులు, ఉపాధి అవకాశాల కల్పన, అసమానతల నివారణ ద్వారా జనం బతుకుల్లో వెలుగులు నింపాల్సింది పోయి ప్రజాస్వామ్యాన్ని ప్రలోభస్వామ్యంగా మారుస్తున్నాయి!

# వాట్సాప్ సేవలు ఎలా పొందాలి

విజయవాడ, ఫిబ్రవరి 1, (

ఏపీలో సరికొత్త వ్యవస్థ ద్వారా పౌరసేవలు అందుబాటులోకి వచ్చాయి. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ ద్వారా పౌరసేవలు ప్రారంభమయ్యాయి. 9552300009 నెంబరుపై ‘మన మిత్ర’ ద్వారా 161 పౌరసేవలు పొందవచ్చు. ఈ సరికొత్త వ్యవస్థ గురించి మరిన్ని వివరాలు ఇక్కడ తెలుసుకోండి...పౌరసేవలు అందించేందుకు దేశంలో తొలిసారిగా ఏపీ ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్ కు శ్రీకారం చుట్టింది. జనవరి 30వ తేదీన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ఈ సేవలను ప్రారంభించారు. దీని కోసం అధికారిక వాట్సప్ నంబర్ 919552300009 ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.ధ్రువపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదు అనే ఆలోచనతో వాట్సప్ గవర్నెన్స్ ను తీసుకొచ్చింది. వాట్సాప్ ఉంటే చాలు?. 9552300009 నెంబరుపై ‘మన మిత్ర’ ద్వారా 161 పౌరసేవలు అందుకోవచ్చు. త్వరలో మరో 360 సేవలు అందుబాటులోకి రానున్నాయి.

ఈ సేవలను ఏ విధంగా పొందాలి..?

ప్రభుత్వ సేవలను వాట్సాప్ ద్వారా పొందేందుకు వీలుగా ఏపీ ప్రభుత్వం మన మిత్ర’ పేరుతో సరికొత్త పద్ధతిలో సేవలను అందిస్తోంది.

ఈ సేవలను పొందాలనుకునేవారు ముందుగా ప్రభుత్వం ప్రకటించిన 9552300009 నెంబర్ ను మన మొబైల్ లో సేవ్ చేసుకోవాలి.

9552300009 వాట్సాప్ నెంబర్ ఈ ఎకౌంట్‌కు వెరిఫైడ్ ట్యాగ్ (టిక్ మార్కు) ఉంటుంది.

ఈ నెంబర్ కు హాయ్ అని మేసేజ్ చేయాలి. వెంటనే ఏపీ ప్రభుత్వ పౌర సేవలకు స్వాగతం అని సందేశం వస్తుంది. చివర్లో “సేవను ఎంచుకోండి” అనే ఆప్షన్ ఉంటుంది.

ఈ ఆప్షన్ పై నొక్కితే ప్రభుత్వ శాఖల పేర్లు కనిపిస్తాయి. ఇందులో విద్యుత్తు, దేవాదాయ, రెవెన్యూ, పురపాలకశాఖ, ఏపీఎస్ఆర్టీసీ సేవలతోపాటు వినతులు స్వీకరించేందుకు వీలుగా ఆప్షన్లు డిస్ ప్లే అవుతాయి.



మీకు కావాల్సిన ఆప్షన్ పై నొక్కి సంబంధిత శాఖ సేవలను పొందవచ్చు.

9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా 36 ప్రభుత్వ డిపార్ట్మెంట్లని ఇంటిగ్రేట్ చేశారు. మొత్తం 161 సేవలు అందుబాటులో ఉంటాయి.


ఇక ఈ వాట్సాప్ గవర్నెన్స్ వ్యవస్థను ఏపీ ప్రభుత్వం మరింత బలోపేతం చేయాలని నిర్ణయించింది. తొలి విడతను ప్రారంభించి?161 సేవలను అందుబాటులోకి తీసుకురాగా? త్వరలోనే రెండో విడత సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చే ఆలోచనలో ఉంది. రెండో విడతలో 360 సేవలను అందుబాటులో ఉంచాలని భావిస్తోంది.

రెండో విడత వాట్సాప్ గవర్నెన్స్ కు ఏఐ టెక్నాలజీని కూడా జోడించనుంది. ప్రతి సర్టిఫికెట్ పైన క్యూఆర్ కోడ్ ఉంటుంది. వాట్సాప్ గవర్నెన్స్ తో ఎక్కడా నకిలీకి ఆస్కారం ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ నెంబర్ ద్వారా ఫిర్యాదు పరిష్కార సేవలు అందుబాటులో ఉన్నాయి. దీంతో ఫిర్యాదు పరిస్థితి తెలుసుకోవచ్చు. ధ్రువపత్రాలతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధికి చేసిన అప్లికేషన్ స్టేటస్ ను తెలుసుకునే వీలు ఉంటుంది. విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులను చెల్లించొచ్చు.ప్రస్తుతం తీసుకువచ్చిన వ్యవస్థలో ఏమైనా లోటు పాట్లు ఉంటే వెంటనే సరిచేసేలా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఐటీ మంత్రి లోకేశ్ చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి సేవలు తీసుకురాలేదన్న ఆయన? ఎంవోయూ చేసుకున్న 3 నెలల 9 రోజుల్లోనే దీనిని ప్రారంభించామని

# అమరాతి ఔటర్ లో మార్పులు

విజయవాడ, ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక.. అమరావతి పనులపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. గతంలో నిలిచిపోయిన పనులను మళ్లీ స్టార్ట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్రం సహకారంతో పలు ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. వీటి సంగతి అటుంచితే.. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. వీలైనంత త్వరగా దీని నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రయత్నాలు చేస్తోంది.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి తాజాగా మార్గం సుగమమైంది. కేంద్ర రవాణా,



జాతీయ రహదారుల శాఖకు చెందిన అలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఓఆర్‌ఆర్‌కు ఆమోదం తెలిపింది..అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో అప్రూవల్ కమిటీ నాలుగు చోట్ల స్వల్ప మార్పులను సూచించింది. దాని ప్రకారం మార్పులు చేసి.. రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ప్రతిపాదనలు పంపింది. వాటికి కూడా ఆమోదం లభించింది..అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి దాదాపు వారం రోజుల్లో అధికారిక పత్రాలు అందుతాయని.. ఎన్‌హెచ్ఏఐ అధికారులు చెబుతున్నారు..తాజాగా ఆమోదించిన అలైన్‌మెంట్ ప్రకారం.. ఔటర్ రింగ్‌రోడ్డు 189.4 కిలోమీటర్ల మేర ఏర్పాటు కానుందని అధికారులు చెబుతున్నారు.ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 22 మండలాల పరిధిలోని 87 గ్రామాల మీదుగా 6 వరుసల్లో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరగనుంది.ఇటీవల ఓఆర్ఆర్ అలైన్‌మెంట్‌పై ఎన్‌హెచ్ఏఐ అధికారులు డ్రోన్ సర్వే చేశారు. ఈ సర్వేలో రెండు చోట్ల చేపల చెరువులు, ఒకచోట గోడౌన్, మరోచోట ?తర నిర్మాణం ఉన్నట్లు గుర్తించారు.కృష్ణా జిల్లాలో దుగ్గిరాలపాడు- జుజ్జూరు మధ్య, మైలవరం వద్ద, నగ్గూరు వద్ద, గుంటూరు జిల్లాలోని వేజెండ్ల-శలపాడు మధ్య మార్పులు చేయాలని అప్రూవల్ కమిటీ సూచించింది..ఔటర్ రింగ్ రోడ్డు తూర్పు భాగంలో.. కృష్ణా జిల్లా వల్లూరుపాలెం- గుంటూరు జిల్లా మున్నంగి మధ్య 4.8 కిలోమీటర్ల మేర ఒక వంతెన, పల్నాడు జిల్లా బలుసుపాడు కృష్ణా జిల్లా మున్నలూరు మధ్య 3.150 కిలోమీటర్ల మేర మరో వంతెన నిర్మించనున్నారు. ఈ రెండు వంతెనలు కృష్ణా నదిపై ఉండనున్నాయి.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణ వ్యయం రూ.16,310 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఈ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించనుంది. ఈ రోడ్డు నిర్మాణానికి వినియోగించే స్టీల్, సిమెంటుకు రాష్ట్ర జీఎస్టీని మినహాయించనున్నారు. ఇసుక, కంకర, గ్రావెల్‌పై సీనరేజి ఫీజును మినహాయిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

మొత్తం 11 విభాగాలుగా, 3 దశల్లో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. విజయవాడ, గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి, తెనాలి ఓఆర్ఆర్ పరిధిలోకి రానున్నాయి. దీని నిర్మాణంతో.. భూముల ధరలు పెరుగనున్నాయి. అటు కనెక్టివిటీ మరింత పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

# ఇక అంతా ఆయనేనా

ఒంగోలు, ఫిబ్రవరి 1,

వైసీపీలో నెంబరు టూ అనుకునే వారంతా వరసగా వెళ్లిపోతున్నారు. జగన్ పార్టీని వీడి సీనియర్ నేతలు వెళ్లిపోతుండటంతో ఇక నెంబరు 2 స్థానం ఎవరిదన్న దానపై ఆసక్తికరమైన చర్చ మొదలయింది. మొన్నటి వరకూ విజయసాయిరెడ్డి వైసీపీలో నెంబరు టూ గా వ్యవహరించారు. ఆయనను కొద్దికాలం క్రితం జగన్ ఉత్తరాంధ్రకు ఇన్ ఛార్జిగా కూడా నియమించారు. అయితే ఆయన రాజీనామా చేసి వెళ్లిపోవడంతో ఇప్పుడు జగన్ ఎవరి మీద ఎక్కువ ఆధారపడతారన్న దానిపై చర్చ జరుగుతుంది. సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నప్పటికీ ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు ఆయన ప్రభుత్వ సలహాదారుగానే పనిచేశారు.. జగన్ చెప్పిన పనిని చేయడమే సజ్జల రామకృష్ణారెడ్డి చేసేవారు. జగన్ ఆదేశాలను అమలు చేసేంత వరకే సజ్జల పని. అంతకు మించి జగన్ వద్ద ఫ్రీగా మాట్లాడేందుకు కూడా ఆయనకు అవకాశం లేదన్నది అందరికీ తెలిసిందే. 2024 ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డి కొంత ఇబ్బంది పడుతున్నారు. ఆయనపై వరసగా కేసులు కూడా నమోదయ్యాయి. సకల శాఖ మంత్రిగా ఆయన నాడు పేరు పొందడంతో ప్రస్తుత అధికార పార్టీకి లక్ష్యంగా మారడంతో ఆయన కొంత దూరంగా ఉంటూ వస్తున్నారు. రేపు ఎన్నికల సమయం వరకూ సజ్జల రామకృష్ణారెడ్డి యాక్టివ్ అయ్యే అవకాశాలు ఎంత మాత్రం లేవన్నది స్పష్టంగా తెలుస్తోంది. ఇక మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి సయితం వైసీపీని వదిలి జనసేన పార్టీలోకి వెళ్లిపోయారు. జగన్ కు దగ్గర బంధువు కావడంతో ఆయనకు కొంత ఫ్రీ హ్యాండ్ ఉండేది. ప్రకాశం జిల్లాలో ఆయన చెప్పిన వారికే 2014 నుంచి 2024 వరకూ జరిగిన ఎన్నికల్లో అనేక నియోజకవర్గాల్లో జగన్ టిక్కెట్ ఇచ్చారంటారు. ఆయన సిఫార్సుకు అంత వాల్యూ జగన్ ఇచ్చేవారు. అదే సమయంలో జగన్ కు బాబాయి అయిన వైవీ సుబ్బారెడ్డి ప్రకాశం జిల్లాలో చేయి పెట్టడానికి వీలయ్యేది కాదు. ఎందుంకటే బాలినేని, వైవీ సుబ్బారెడ్డికి మధ్య పొసగేది కాదు. అందుకే జగన్ వైవీ సుబ్బారెడ్డికి రెండుసార్లు టీటీడీ ఛైర్మన్ పదవి ఇచ్చి ఆధ్మాత్మిక కార్యక్రమాలకే పరిమతం చేశారంటారు. ఇక ఇప్పుడు విజయసాయిరెడ్డి పార్టీలో లేరు. బాలినిని జనసేనలో ఉన్నారు. ఇక అంతా వైవీ సుబ్బారెడ్డిదే అన్న టాక్ నడుస్తుంది. జగన్ వద్ద స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పేందుకు వైవీ సుబ్బారెడ్డికి మాత్రమే అవకాశం ఉండటంతో ఆయనకు ఇక పార్టీలో ప్రయారిటీ పెరుగుతుందంటున్నార. పైగా జగన్ ఆయనకు రాజ్యసభ పదవి కూడా ఇవ్వడంతో ఢిల్లీలో కూడా లాబీయింగ్ చేయడానికి కీలకంగా మారనున్నారు. అందుకే ఇప్పుడు వైసీపీలో వైవీ హవా నడుస్తుందన్న వాదన బలంగా పార్టీ వర్గాల్లో వినిపిస్తుంది. వైవీ సుబ్బారెడ్డి అన్నింటా జగన్ కు అండగా ఉండటంతో ఆయనకే ప్రయారిటీ లభిస్తుందని భావించి ఎక్కువ మంది నేతలు ఆయన చుట్టూ చేరుతున్నారట.

# ఫిబ్రవరి 5న ఫీజు పోరు

గుంటూరు, ఫిబ్రవరి 1, ( కూటమి ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసిందని.. వైసీపీ ఆరోపించింది. తాము విద్యార్థులకు అండగా నిలుస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఫిబ్రవరి 5న ‘ఫీజు పోరు’ పేరుతో ఉద్యమానికి రెడీ అవుతోంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆ పార్టీ నేతలు విడుదల చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు. జోగి రమేష్, వెల్లంపల్లి శ్రీనివాస్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.ఫీజు పోరు కార్యక్రమంలో భాగంగా.. ఫిబ్రవరి 5న రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో.. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి వైసీపీ నేతలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు కలెక్టర్లకు డిమాండ్ పత్రాలు ఇవ్వనున్నారు. కూటమి ప్రభుత్వం విద్యా దీవెన కింద రూ.2,800 కోట్లు, వసతి దీవెన కింద రూ.1100 కోట్ల స్కాలర్‌షిప్.. రెండూ కలిపి దాదాపు రూ.3900 కోట్లు బకాయి పడిందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా.. కొన్ని చోట్ల కాలేజీల యాజమాన్యాలు విద్యార్ధులను క్లాస్‌లకు రానివ్వడం లేదని.. మరికొన్ని చోట్ల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. పేద విద్యార్థులు చదువులు మానుకుని కూలీ చేసుకోవాల్సిన పరిస్థితిని కల్పించారని విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రతి పేద విద్యార్థి ప్రపంచ స్థాయిలో అవకాశాలకు పోటీ పడాలని ఆనాడు సీఎంగా జగన్ భావిస్తే.. నేడు కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని వైసీపీ లీడర్లు ఫైర్ అవుతున్నారు.వైఎస్సార్ పక్కాగా ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేశారు. నిరుపేద కుటుంబాలకు వారి పిల్లల ఫీజులు భారం కాకూడదనే ఉద్దేశంతో ఈ పథకానికి రూపకల్పన చేశారు. ఆ తర్వాత జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను మరింత పటిష్టంగా అమలు చేశారు. 2019లో చంద్రబాబు రూ.2800 కోట్లు బకాయిలు పెట్టి దిగిపోయారు. సీఎంగా జగన్ ఆ బకాయిలు చెల్లించారు. జగన్ కంటే ఇంకా ఎక్కువగా మేలు చేస్తామంటూ గత ఎన్నికల్లో ప్రజలను నమ్మించిన కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాయి. తీరా గద్దెనెక్కిన తరువాత విద్యార్థుల ఉసురు పోసుకుంటున్నారు’ అని వైసీపీ విమర్శించింది.ప్రతిపక్షంగా వైసీపీ ఈ అన్యాయాన్ని చూస్తూ ఊరుకోదు. కచ్చితంగా ప్రభుత్వ మెడలు వంచి విద్యార్థులకు న్యాయం జరిగేలా పోరు కొనసాగిస్తాం. విద్యాశాఖ మంత్రి లోకేష్ ఇప్పటికైనా విద్యార్థులను ఆదుకునేందుకు ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఫిబ్రవరి 5వ తేదీ లోగా మొత్తం బకాయిలను చెల్లించకపోతే తీవ్ర పరిణామాలను ఈ ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే ఇచ్చిన హామీలను ఎగ్గొట్టేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న దిగజారుడు రాజకీయాలను చూసి ప్రజలు ఈసడించుకుంటున్నారు’ అని వైసీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

# యూపీలో భారీ పేలుడు

లక్నో ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

ఉత్తర్ ప్రదేశ్ లో భారీ పేలుడు సంభవించింది. శనివారం వేకువజామున టీలా మోడ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని భోపురా చౌక్ వద్ద గ్యాస్ సిలిండర్లతో వెళుతున్న ట్రక్కులో అగ్ని ప్రమాదం సంభవించింది. గ్యాస్ సిలిండర్లు వరుసగా పేలడంతో అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనా స్థలంలోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పేలుడు ధాటికి పలు ఇళ్లు ధ్వంసం కాగా, వాహనాలు దగ్ధమయ్యాయి

# తిరుపతి నగరంలో కుళ్ళిన చికెన్ విక్రయం...

## ఫంగస్ తో కుళ్ళిన చికెన్ డీప్ ఫ్రీజ్ లో పెట్టి అమ్మకాలు.. షాప్ను సీజ్ చేసిన అధికారులు...

తిరుపతి ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

తిరుపతి నగరంలోని ఒక చికెన్ దుకాణంలో కుళ్లిన చికెన్ విక్రయించడంతో అధికారులు సీజ్ చేశారు. స్థానిక చికెన్ దుకాణాల్లో కేజీ చికెన్ 220 రూపాయల నుంచి 240 రూపాయల వరకు విక్రయిస్తుండగా ఈ దుకాణంలో మాత్రం కేవలం 150 రూపాయలుకు మాత్రమే విక్రయిస్తుండటంతో మార్కెట్లోని దుకాణ యజమానులు అనుమానం వచ్చి పరిశీలించారు. చనిపోయిన కోళ్లను కట్ చేసి సుమారు పది రోజులకు పైగా డీప్ ఫ్రిజ్లో పెట్టి కుళ్లిన చికెన్ను విక్రయిస్తున్న విషయాన్ని గమనించారు. వెంటనే మున్సిపల్ హెల్త్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు అక్కడికి చేరుకుని పరిశీలించి, కుళ్ళిన, ఫంగర్స్ వచ్చి దుర్వాసన వస్తున్న చికెన్ ప్రత్యక్షం కావడంతో ఆ చికెన్ దుకాణాన్ని సీజ్ చేశారు

# పంటపొలాలపై ఏనుగుల స్వైర విహారం

తిరుపతి

చంద్రగిరి నియోజకవర్గం, యర్రావారిపాలెం మండలం కోటకాడపల్లి పంచాయతీ అయ్యగారిపల్లె కు చెందిన ఉప్పు జయనరసింహులు మరియు కొంతమంది రైతుల కు చెందిన 4 ఎకరాలు వరిపొలం ను తొక్కి నాశనం చేసాయి. రైతుపొలం పంటపెట్టాలంటే మొత్తం భారీగా పెట్టుబడితో కూడుకున్నవిషయం. అలాంటిది ఏనుగులు పంటనాశనం చేయడం తో రైతుల ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

ఏనుగుల సంచారం ఉండటం తో సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని అధికారులు సూచించారు. ఏనుగు లు వున్నచోటుకి ఎట్టిపరిస్థితి లో వెళ్ళకూడదని తెలిపారు. ఏనుగు ల దగ్గర కు వెళ్లి తరిమె ప్రయత్నం చేస్తే ప్రతిఘటించి ప్రాణనష్టం కలిగించే అవకాశం ఉంది జాగ్రత్త గా ఉండాలని ల విజ్ఞప్తి చేసారు.

====================

## ఐర్లాండ్‌లో విషాదం.. ఇద్దరు ఏపీ విద్యార్థులు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

ఐర్లాండ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు తెలుగు విద్యార్థులు మృతిచెందారు. ఈ ఘటనలో మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. చనిపోయిన వారిని ఏలూరు జిల్లా జగ్గయ్యపేటకు చెందిన చిట్టూరి భార్గవ్ (24), పల్నాడు జిల్లా రొంపిచర్ల పడమటి పాలేనికి చెందిన చెరుకూరి సురేష్ (25)లుగా గుర్తించారు.క్రమంలో చిట్టూరి భార్గవ్, చెరుకూరి సురేష్‌లు మరో ఇద్దరితో కలిసి కారులో ట్రిప్‌కు వెళుతుండగా రాతో అనే ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. భారీగా మంచు కురవడంతో కారు చెట్టును ఢీకొట్టడంతో పక్కనే ఉన్న లోయలో పడిపోయారు. ఈ ఘటనలో భార్గవ్, సురేష్‌లు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోగా.. మిగిలిన ఇద్దరికి తీవ్ర గాయాలుకావడంతో ఆస్పత్రికి తరలించారు

భారీగా మంచు కురవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని చెబుతున్నారు.ఐర్లాండ్ నుంచి భార్గవ్ భౌతికకాయాన్ని తెప్పించాలని కోరగా.. నెట్టెం రఘురాం వెంటనే స్పందించి మంత్రి నారా లోకేష్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ మేరకు వెంటనే స్పందించి ఐర్లాండ్‌లో భారత రాయబారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఐర్లాండ్‌లో పూర్తి చేయాల్సిన లాంఛనాలు త్వరగా పూర్తిచేసి భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇద్దరు విద్యార్థుల మరణంతో తల్లిదండ్రులు, బంధువులు తీవ్ర విషాదంలో ఉన్నారు.

## జిల్లాలో ఆపరేషన్ స్మైల్ 40 మంది బాలకార్మికులకు విముక్తి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ –టీఎ విడుతలో జిల్లా వ్యాప్తంగా 40 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు.ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ –టీఎ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 40 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.ఇందులో 33 మంది మగ పిల్లలు,ఏడుగురు బాలికలు ఉన్నారని తెలిపారు.ఈ 40 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 27 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ –టీఎ లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

## బ్యాంక్ రుణాల్లో వర్గీకరణ అవసరం

గుంటూరు

బ్యాంక్ రుణాల్లో వర్గీకరణ అవసరమని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ చెప్పారు. గుంటూరులో మాట్లాడుతూ ... ఉద్యోగాల కోసం ఎస్సి వర్గీకరణ కాకుండా దళితులు, బిసిలు, ఆదివాసీలు వ్యాపారాల్లో రాణించేందుకు బ్యాంకులు సహకరించ డం లేదన్నారు. అగ్ర కులాలకు చెందిన వారికి రుణాలు ఇస్తున్నా రని, చెల్లించక పోయినా మాఫీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. సుప్రీం కోర్టు జడ్జీల పోస్టుల్లో వర్గీకరణ కావాలన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వర్గీకరణ, సామాజిక న్యాయం జరగాలని కోరారు. 33 మంది సుప్రీం కోర్టు జడ్జీలుంటే, ఒకే సామాజిక తరగతి వారు 20 మంది సుప్రీంకోర్టు జడ్జీలుగా ఉన్నారన్నారు. అమరావతి కోర్టులో ఎంత మంది ఎస్సి, ఎస్టి, ఒబిసి జడ్జీలున్నారని ప్రశ్నించారు. సిఆర్డిఎ కాంట్రాక్ట్ పనుల్లో ఎంతమందికి ఎస్సి, ఎస్టి, ఒబిసిలకు ఇచ్చారు? ఇక్కడ వర్గీకరణ కావాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనకు దళిత విభజనే కారణం అన్నారు. దళిత విభజన జోలికిపోతే చంద్రబాబు నష్టపోతారని, లోకేష్ కంటున్న కలలు కలలుగానే మిగులుతాయని పేర్కొన్నారు.

## కేసీఆర్ జన్మదిన వేడుకలు ఓయూలో క్రికెట్ టోర్నమెంట్

హైదరాబాద్ఓయూలో తెలంగాణా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్బంగా నాగారం ప్రశాంత్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ మాజీ ఎమ్మెల్యే గాధరి కిషోర్ ప్రారంభించారు. అబద్ధపు హామీలు గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాలా తప్పించుకొని తిరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదిస్తూ ప్రతి ఒక్కరూ ప్రశ్నించే దిశగా ముందుకు సాగాలన్నారు గాధరి కిషోర్. ఓయూ వేదికగా మాట్లాడాల్సిన మేధావులంతా మూగబోయారన్నారు. ఓయూ అధికారుల వయోపరిమితి 60 నుండి 65 కి పెంచి రాష్ట్ర ప్రభుత్వం నిరోద్యోగుల నోట్లో మట్టికొట్టిందన్నారు. కనీసం విషయ పరిజ్ఞానం లేని వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం ప్రజల పాలిట శాపమైందని తెలిపారు గాధరి కిషోర్. ఈ కార్యక్రమంలో గెల్లు శ్రీనివాస్ యాదవ్ తో సహా పలువురు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ కేడర్ లో నిస్తేజం

నెల్లూరు, ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీ పాలిటిక్స్ లో విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. నాలుగు దఫాలుగా ముఖ్యమంత్రిగా చేసినా ఎన్నడూ లేని సమస్యలను ఆయన ఎదుర్కొంటున్నారు. అదే సొంత పార్టీ క్యాడర్ నుంచే. ఇటీవల తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు కోటికి చేరడంతో సంతోషించే సమయంలోనే మరొక వైపు సోషల్ మీడియాలో సొంత పార్టీ క్యాడర్ పెడుతున్న పోస్టింగ్ లను చూసి టీడీపీ అగ్రనాయకత్వం ఇబ్బందులను ఎదుర్కొంటుంది. 1995 నుంచి ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదు. చంద్రబాబు నాయుడు సహజంగా ఏ నిర్ణయమైనా నేతలతో అంటే పొలిటి బ్యూరో చర్చించి తీసుకుంటారు. ప్రజాస్వామ్య యుతంగానే నిర్ణయాలు ఉంటాయని ఆయన చెబుతారు.. కానీ ఈసారి మాత్రం ఏ నిర్ణయం తీసుకున్నా విపక్ష నేతలు వైసీపీ సోషల్ మీడియా పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ టీడీపీ సోషల్ మీడియా నుంచే ఘాటు కామెంట్స్ వినపడుతున్నాయి. ప్రతి నిర్ణయాన్ని క్యాడర్ పోస్టుమార్టం చేసేస్తుంది. నామినేటెడ్ పోస్టుల భర్తీ నుంచి వైసీపీ నేతలపై యాక్షన్ లేకపోవడం వరకూ అన్నింటా టీడీపీ కార్యకర్తలు పార్టీ అగ్రనాయకత్వానికి దిశానిర్దేశం చేస్తుంది. ఇంత వరకూ కొడాలి నాని, వల్లభనేని వంశీని ఎందుకు అరెస్ట్ చేయలేదంటూ రోజుకు ఒకసారైనా క్యాడర్ సోషల్ మీడియాలో నిలదీస్తుంది. తమను ఐదేళ్ల కాలంలో ఆ పార్టీ నేతలు అంత ఇబ్బందులు పెట్టినా ఇప్పుడు చూసీ చూడనట్లు వదిలేయడమేంటని నిలదీస్తున్నారు. దీనికి నేతలు సమాధానం చెప్పలేక చేతులెత్తేస్తున్నారు.. ఇక నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రుల విషయాలను కూడా టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులు వదిలిపెట్టడం లేదు. ఎవరిమీదనైనా సరే నెగిటివ్ కామెంట్స్ పెట్టేస్తున్నారు. టీడీపీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే చాలు వెంటనే టీడీపీ సోషల్ మీడియాలో దానికి సంబంధించిన పోస్టింగ్ లు కనపడుతుండటంతో పార్టీ అధినాయకత్వాన్నికలవరానికి గురి చేస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని పరిస్థితి ఇప్పుడు ఉందని పార్టీ సీనియర్ నేతలే అభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గాల్లో జనసేన నేతల జోక్యాన్ని కూడా వారు ప్రశ్నిస్తున్నారు. అలాగే బీజేపీ నేతలను కూడా టీడీపీ సోషల్ మీడియా వదిలిపెట్టడం లేదు. దీంతో కొన్నిసార్లు ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని అంటున్నారు.. మరొక వైపు క్యాడర్ నుంచి బలమైన ఫీడ్ బ్యాక్ వచ్చే అవకాశముందని భావిస్తున్నప్పటికీ తమ సొంత సోషల్ మీడియా ప్రత్యర్థి పాత్ర పోషించడం కొంత ఇబ్బందికరంగా మారింది. చంద్రబాబునాయుడు, లోకేష్ వంటి నేతల నిర్ణయాలను కూడా కడిగిపారేస్తున్నారు. ఉచిత ఇసుక విధానంతో పాటు మద్యం దుకాణాల కేటాయింపు ఇలా ఒక్కటేమిటి అన్ని అంశాలపై సొంత పార్టీనే క్యాడర్ కార్నర్ చేస్తుండటంతో అటు పోస్టింగ్ లను పెట్టేవారిపై చర్యలు తీసుకోలేక, ఇటు వారిని ఆపలేక టీడీపీ నాయకత్వం రాజకీయంగా ఇబ్బందుల పాలవుతుంది. దీంతో క్యాడర్ ను కంట్రోల్ చేయడంపైనే ప్రస్తుతం ఫోకస్ పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని టీడీపీ నేతలే అభిప్రాయపడుతున్నారు. మరి లోకేష్ అయినా క్యాడర్ ను కంట్రోల్ లో పెట్టాలని నేతలు కోరుతున్నారు.

# మౌనంగానే వ్యూహాలు రచిస్తున్న జగన్

కడప, ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)



పీ మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ఎక్కడున్నారు. చాలా మంది రాష్ట్ర ప్రజలకు, కొందరు వైసీపీ ఫ్యాన్స్ కి సైతం జగన్ నిన్నటి వరకూ లండన్ పర్యటనలోనే ఉన్నారని తెలియదు. ఎన్నికల తరువాత జగన్ చాలా అంటే చాలా సైలెంట్ కావడమే అందుకు కారణం. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ అనుకున్నారో... లేదో వై నాట్ 175 అన్న ఆయనకు కేవలం 11 సీట్ల తీర్పు నుంచి ఇంకా కోలుకోన్నారో లేదో. ఏదో అడపా దడపా ప్రెస్ మీట్లు పెట్టడం తప్ప ఆయన ఈ 7 నెలల కూటమి పాలనపై పెద్దగా స్పందించిందేమీ లేదు. జగన్ అసమర్థతనో, ఆయన వైఫల్యాలు అంటూ ప్రశ్నించడం కాదు. ప్రజాసామ్యంలో ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించడం, హామీల అమలుపై పోరాటం చేసేందుకు ఓ బలమైన ప్రతిపక్షం కావాల్సిన అవసరం ఉందని దానర్థం. ఈ ఆరేడు నెలల కాలంలో వైసీపీ అధినేత జగన్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. అత్యంత ఆప్తులు అనుకున్న వాళ్లంతా ఒక్కొక్కరుగా పార్టీకి దూరం అయిపోతున్నారు. కొందరు పదవీ కాంక్షతో టీడీపీ, జనసేనల్లో చేరితే.. మరికొందరు కూటమి ప్రభుత్వంలో చేరి సైలెంట్ అయిపోయారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాటల దాడి చేసిన గుడివాడ కొడాలి నాని శీతాకాల సుప్తావస్థలో ఉన్నారా అనిపిస్తుంది. మరోవైపు మాజీ మంత్రి పేర్ని నాని పీడీఎస్ బియ్యం స్కామ్ లో లాక్ అయిపోయారు. మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, ఆర్కే రోజా మాట్లాడితే భారీ ట్రోలింగ్ ను ఎదుర్కోవాల్సి వస్తోంది. అన్నింటికంటే పెద్ద షాక్ ఈ వారం తగిలింది. పార్టీలో నెంబర్ 2 గా ఉన్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పార్టీనే కాదు రాజకీయాలనే వదిలేశారు. పార్టీలో ఉన్న ఒక్క సీనియర్, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మాత్రం తన అనుభవంతో మండలిలో ఏదో విధంగా వైసీపీ బండిని లాక్కొస్తున్నారు. ప్రతిపక్షం హోదా ఇవ్వలేదు కాబట్టి అసెంబ్లీలో వైసీపీ ప్రాతినిథ్యం ఏమాత్రం కనిపించడం లేదు.పరిస్థితి ఇలా ఉంటే... సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చేస్తాం అన్నవన్నీ చేసేస్తాం అని చెప్పే పరిస్థితులు లేవు. రీసెంట్ ఎగ్జాంపుల్స్ రెండు పరిశీలిస్తే.. దావోస్ సదస్సు లో పెట్టుబడులే లేకుండా ఉత్తి చేతులతో సీఎం చంద్రబాబు , ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తిరిగొచ్చినా ఇదేంటని ప్రశ్నించే నాథుడే లేదు వైసీపీలో. జగన్ లండన్ లో ఫ్యామిలితో టైమ్ స్పెండ్ చేస్తుంటే... మాట్లాడటానికి నోరెత్తిన గుడివాడ అమర్నాథ్ ని దావోస్‌లో –5 డిగ్రీలంటూ కూటమి నాయకులు ఆడేసుకున్నారు. ఇక నగరి ఆర్కే రోజా సంగతి సరేసరి. ఆవిడ చిత్రంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు వెళ్లలేదు దావోస్ కి అని క్వశ్చన్ చేశారు. రూరల్ డెవలప్మెంట్, అటవీ శాఖ మంత్రి దావోస్ కి వెళ్లి పెట్టుబడులు తీసుకురావాలంట. ఇట్స్ ఓకే. రెండో ఉదాహరణ చంద్రబాబు మూడునాలుగు రోజుల క్రితం సైలెంట్ గా ఓ ప్రెస్ మీట్ పెట్టారు. నీతి ఆయోగ్ ఫిస్కల్ హెల్త్ రిపోర్ట్ ఇచ్చింది. అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆర్థికంగా చితికిపోయిన రాష్ట్రాల హెల్త్ ఎంత బాగుంది ర్యాకింగ్ చేస్తే 18 రాష్ట్రాలు ఉంటే అందులో ఏపీ ఏకంగా 17వస్థానంలో ఉంది. మన కంటే మంచి పొజిషన్ లో బీహార్ కూడా ఉంది. మన పరిస్థితే దారుణం గతే ఐదేళ్ల కాలంలో వైసీపీ చేసిన విధ్వంసానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు చంద్రబాబు. పనిలో పనిగా మేం ఇస్తామన్న ప్రభుత్వ పథకాలు అమలు చేయటానికి వీలు లేనంత స్థాయిలో ఈ అప్పుల భారం మీద పడింది కాబట్టి పథకాల అమలు సాధ్యపడటం లేదు అన్నారు. చంద్రబాబు ఆ డైలాగ్ వేసింది సూపర్ సిక్స్ అమలు చేయటం మా వల్ల కాదు అనా...ప్రస్తుతానికి కాదు అనా...క్వశ్చన్ చేసే నాథుడే లేదు వైసీపీలో. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఫర్ఫెక్ట్‌గా రన్ అవ్వాలంటే బలమైన ప్రతిపక్షాలు ఉండాలి. మాకు అసెంబ్లీలో అపోజిషన్ రోల్ ఇవ్వండో అని 11 సీట్లతోనే హోదా పేచీ పెట్టిన జగన్...అసెంబ్లీకి వెళ్లటం మానుకున్నారే కానీ...తనకు బలమైన మరో దారి ఉందని ఎందుకు మర్చిపోయారో తెలియటం లేదు. ఇన్ ఫాక్ట్ అర్థం కావటం లేదు. జగన్ గ్రాఫ్ చూస్తే రాష్ట్ర విభజన పూర్తై ఇక్కడ పాలన ప్రారంభించే టైమ్ కి ఆయన పార్టీ కి అంతకు ముందు ఉన్న చరిత్ర కేవలం ఇద్దరు. వాళ్లమ్మ పులివెందుల ఎమ్మెల్యే, ఆయన కడప ఎంపీ అంతే. అక్కడ నుంచి మొదలైన వైసీపీ ప్రస్థానం.. 2014లో కీలక ప్రతిపక్ష పాత్ర పోషించి 2019 వచ్చేసరికి 151 సీట్లు గెల్చుకుని చరిత్ర సృష్టించే స్థాయికి ఎదిగింది. ఎవరు అవునన్నా కాదాన్నా అదంతా జగన్ చరిష్మానే.టీడీపీలో లాగా వైసీపీకి లీడర్లు ఉండరు. ఉండే వాళ్లంతా జగన్ ఫోటో పట్టుకుని గెలిచిన వాళ్లే. సీమలో పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి... ఉత్తరాంధ్రలో బొత్స సత్యనారాయణ లాంటి వాళ్లు తప్ప ఇంకెవ్వరూ జగన్ కు చెప్పకుండా మాట కూడా మాట్లాడలేని పరిస్థితి. ఆ స్థాయిలో వైసీపీపై జగన్ పట్టుంటుంది. మరి అంత పట్టున్న నాయకుడు ఇప్పుడు ఈ స్థాయిలో సైలెంట్ అయిపోవటానికి కారణాలేంటో తెలియక సగటు వైసీపీ కార్యకర్త ఆవేదన అంతా ఇంతా కాదు. సరే జరిగిందేదో జరిగింది. ఈ ఫిబ్రవరి జగన్ 2.0 ను చూస్తారని.. ఆయన జిల్లాల పర్యటన చేసి మరోసారి పాదయాత్ర టైమ్ ఊపుతో జనాలతో మమేకమవుతారని వైసీపీ ప్రచారం చేసుకుంటోంది.మరి లీడర్లు దూరం అయినా జగన్ మళ్లీ పవర్ ఫుల్ కమ్ బ్యాక్ ఇస్తారా. ప్రజల్లోకి వెళ్లి చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రజల గొంతుక గా మారి అడుగుతారా. పులివెందుల పులి అని అభిమానులు పిలుచుకునే పిలుపునకు న్యాయం చేస్తూ తనదైన శైలిలో దూసుకెళ్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఢీకొడతారా...పులివెందుల పులి పంజా విసిరే టైమ్ ఫిబ్రవరి నుంచి మొదలు కానుందా...ఏపీ రాజకీయం ఎంత రంజుగా మారనుందో తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడక తప్పదు.

# మందు ముట్టుకుంటే షాక్

నిజామాబాద్, ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

మద్యం ప్రియులకు కిక్కు దించే సమాచారం వస్తోంది. మద్యం ధరల పెంపునకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ధరల పెంపుపై ఎక్సైజ్ శాఖకు త్రిసభ్య కమిటీ ఇప్పటికే నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. ఈ కమిటీ ఇచ్చిన రిపోర్టుపై ఎక్సైజ్ శాఖ అధ్యయనం చేసి.. ధరలను పెంచాలనే నిర్ణయానికొచ్చినట్టు తెలుస్తోంది. మద్యం ప్రియులకు కిక్కు దించే సమాచారం వస్తోంది. మద్యం ధరల పెంపునకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ధరల పెంపుపై ఎక్సైజ్ శాఖకు త్రిసభ్య కమిటీ ఇప్పటికే నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. ఈ కమిటీ ఇచ్చిన రిపోర్టుపై ఎక్సైజ్ శాఖ అధ్యయనం చేసి.. ధరలను పెంచాలనే నిర్ణయానికొచ్చినట్టు తెలుస్తోంతెలంగాణ సచివాలయంలో ఇటీవల ఎక్సైజ్ అధికారులు సమావేశమై ధరల పెంపు అంశంపై చర్చించారు. దీంతో ఫిబ్రవరి 1 నుంచి మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది.తెలంగాణ సచివాలయంలో ఇటీవల ఎక్సైజ్ అధికారులు సమావేశమై ధరల పెంపు అంశంపై చర్చించారు. దీంతో ఫిబ్రవరి 1 నుంచి మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. ప్రీమియం బ్రాండ్స్, బీర్లపై 15 శాతం వరకు మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. నిరుపేదలు ఎక్కువగా కొనుగోలు చేసే చీప్ లిక్కర్ రేట్లను తక్కువ శాతం పెంచాలని ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది. ప్రీమియం బ్రాండ్స్, బీర్లపై 15 శాతం వరకు మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. నిరుపేదలు ఎక్కువగా కొనుగోలు చేసే చీప్ లిక్కర్ రేట్లను తక్కువ శాతం పెంచాలని ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది.పంచాయతీ ఎన్నికల కంటే ముందే మద్యం ధరలను ప్రభుత్వం పెంచే అవకాశం ఉంది. నాలుగేళ్లుగా రాష్ట్రంలో మద్యం ధరలు పెంచకుండా పాత రేట్లతోనే వ్యాపారాలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మద్యం తయారీ, సరఫరా చేస్తున్న కంపెనీలు.. లిక్కర్ రేట్లపై చాలా అసంతృప్తిగా ఉన్నట్టు చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో బీర్ల రేట్లు పెంచాలని కంపెనీలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల ఓ కంపెనీ బీర్ల సరఫరా ఆపేస్తున్నామని లేఖ రాసింది. దీంతో మద్యం ధరల పెంపు అంశంపై కదలిక వచ్చింది కంపెనీలు లేఖలు రాయడంపై రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. దీంతో అవి దిగిరాక తప్పలేదు. ఇటు మద్యం ధరల పెంపు అంశంపై త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని.. ఆ కమిటీ సూచనల మేరకు ధరల పెంపుపై ఓ నిర్ణయం తీసుకుంటామని సీఎం ప్రకటించారు.

## జనవరి 2025 ఉత్పత్తిని ప్రకటించిన. ఆర్ఎఫ్ సిఎల్ సీజీమ్ ఉదయ్ రాజహంస.

గోదావరిఖని ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారంలో జనవరి – 2025 ఉత్పత్తులను యాజమాన్యం ప్రకటించింది. దేశంలో ఎరువుల కొరతను తీర్చేందుకు కేంద్ర ,రాష్ట్ర భాగస్వామ్యంతో రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారాన్ని ప్రారంభించారు.. 2021 మార్చ్ 22న కర్మాగారంలో పూర్తిస్థాయిలో ఉత్పత్తులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ప్లాంట్లో ఉత్పత్తి అయిన నీమ్ కోటెడ్ యూరియా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర,తమిళనాడు, ఛత్తీస్‌గఢ్,మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నాము.

జనవరి 2025 లో కర్మాగారం 110604.33 మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేసాము. ఇందులో తెలంగాణకు 54555.30 మెట్రిక్ టన్నులు, ఆంధ్ర ప్రదేశ్ కు 30377.25 మెట్రిక్ టన్నులు, కర్ణాటక కు 8734.68 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్ర కు 2623.59 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్‌గఢ్ కు 5643.72 మెట్రిక్ టన్నులు, తమిళనాడు కు 8669.79 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసాము.

ఈ సందర్భంగా, సంస్థ పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని మరియు 110604.33 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించటంలో కీలకపాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు ఆర్ ఎఫ్ సి ఎల్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి అభినందనలు తెలిపారు. అలాగే సంస్థకు మద్దతుగా ఉన్న రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి, కేంద్ర ఎరువులు, రసాయానాలు మంత్రిత్వ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తగ్గనున్న ఎలక్ట్రిక్ వాహనాల ధరలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

ఎలక్ట్రిక్ వాహనాల ధరలు తగ్గనున్నటు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. శనివారం పార్లమెంట్ లో ఆమె వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. నిర్మాలా సీతారామన్ మాట్లాడుతూ లిథియం బ్యాటరీలపై ట్యాక్స్ తగ్గిస్తున్నట్లు బడ్జెట్లో ప్రకటించారు. దీంతో ఈవీ ధరలు తగ్గనున్నాయి. విద్యుత్ సంస్కరణలకు కీలకంగా రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం కావాలని తెలిపారు. వర్ధమాన ద్వితీయ శ్రేణి నగరాల్లో జీసీసీల ఏర్పాటుకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామని మంత్రి వెల్లడించారు.

## కారు బీభత్సం? బాలుడు మృతి

మేడ్చల్ ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

మేడ్చల్ జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి కారు బీభత్సం సృష్టించింది. రోడ్డు పక్కన ఉన్న గుడిసెలోకి కారు దూసుకెళ్లింది. ఘటనలో కారు నాలుగు సంవత్సరాల బాలుడు మృతి చెందాడు. మద్యం మత్తులో ఒక మైనర్ కారు నడిపినట్లు సమాచారం. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...

## రోడ్డు ప్రమాదంలో డాక్టర్ మృతి

రంగారెడ్డి ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

గండిపేట్ మండల్ నార్సింగీ పోలీస్ స్టేషన్ పరిధి లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం రాత్రి కారు ఓవర్ స్పీడింగ్ తోనడపడంతో ఓ వైద్యుడు మృతి చెందగా మరో వైద్యురాలికి తీవ్ర గాయాలు అయ్యాయి, ఆమె పరిస్థితి విషమంగా వుంది. ఖానాపూర్ వద్ద ఢి వైడర్ ను ఢీ కొట్టిన కారు. కారు లో ప్రయాణిస్తున్న జస్వంత్ అనే వైద్యుడు అక్కడికకక్కడే మృతి చెందాడు. వైద్యురాలు భూమికకు తీవ్ర గాయాలయ్యాయి. జన్వాడ లోని ఓ ఫంక్షన్ కు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. ఇద్దరు కామినేని ఆసుపత్రిలో హౌస్ సర్జన్స్ గా పని చేస్తున్నారు.

# ఆప్ కు ఊహించని షాక్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ షాక్ తగిలింది. వరుసగా పార్టీని వీడుతున్నారు ఆప్ ఎమ్మెల్యేలు. శుక్రవారం (జనవరి 31) ఒక్కరోజే ఆప్ పార్టీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఈ ఎమ్మెల్యేలందరి టిక్కెట్లను రద్దు చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్‌కు ఐదు రోజుల ముందు త్రిలోక్‌పురి ఎమ్మెల్యే రోహిత్ కుమార్, మెహ్రౌలీ ఎమ్మెల్యే నరేష్ యాదవ్, కస్తూర్బానగర్ ఎమ్మెల్యే మదన్ లాల్, పాలెం ఎమ్మెల్యే భావన గౌర్, జనక్‌పురి ఎమ్మెల్యే రాజేష్ రిషి ఆప్‌కి గుడ్ బై చెప్పారు. ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్న వారందరికీ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు రద్దు చేసింది. కాగా, వీరితో పాటు బిజ్వాసన్ నుండి బిఎస్ జూన్, ఆదర్శ్ నగర్ నుండి పవన్ శర్మ కూడా రాజీనామా చేశారు. రాజీనామా చేసిన ఎమ్మెల్యేలుః భావనా గౌర్ ? పాలం నరేష్ యాదవ్ ? మెహ్రౌలీ రాజేష్ రిషి ? జనక్‌పురి మదన్ లాల్ ? కస్తూర్బా నగర్ రోహిత్ మెహ్రౌలియా ? త్రిలోక్‌పురి ః గా జూన్ ? బిజ్వాసన్ పవన్ శర్మ ? ఆదర్శ్ నగర్కుమార్ తన రాజీనామా లేఖలో అరవింద్ కేజ్రీవాల్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. "మీ మాటలు నమ్మి, నా సంఘం ఏకపక్షంగా మీకు మద్దతు ఇచ్చింది. దాని ఆధారంగా ఢిల్లీలో మూడుసార్లు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ఏర్పడింది. ఇంత జరిగినా కాంట్రాక్టు వ్యవస్థకు స్వస్తి పలకలేదు. 20 ఏళ్లుగా పచ్చి ఉద్యోగాలు చేస్తున్న వారికి పర్మినెంట్ ఉద్యోగాలు ఇవ్వలేదు. నా సొసైటీని రాజకీయ ఆశయాలను నెరవేర్చుకోవడానికి ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకున్నారు." అంటూ కేజ్రీవాల్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా రాజీనామా లేఖను వెల్లడించారు. మదన్‌లాల్ అసెంబ్లీ స్పీకర్ రామ్‌నివాస్ గోయల్‌కు రాసిన లేఖలో, "నేను ఢిల్లీ అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నాను. నేను ఆమ్ ఆద్మీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను.. మీపైనా, పార్టీపైనా నాకు నమ్మకం పోయింది" అని కేజ్రీవాల్ లేఖలో భావన గౌర్ రాశారు. జనక్‌పురి ఎమ్మెల్యే రాజేష్ రిషి కూడా ఆప్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ తన రాజీనామా లేఖలో ఇలా రాశారు, "అన్నా హజారే ఉద్యమం నుండి పుట్టి, ఢిల్లీని అవినీతి రహితంగా మార్చడానికి అరవింద్ కేజ్రీవాల్ స్థాపించిన ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పుడు అవినీతితో నిండిన పార్టీగా మారింది. అందుకు నేను చాలా బాధపడుతున్నాను. బరువెక్కిన హృదయంతో పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పార్టీలోని అన్ని పదవులకు రాజీనామా చేస్తున్నాను." అంటూ రాసుకొచ్చారు. నరేష్ యాదవ్ తన రాజీనామా లేఖలో "నేను నిజాయితీ రాజకీయాల కోసమే ఆమ్ ఆద్మీ పార్టీలో చేరాను, కానీ నేడు నిజాయితీ ఎక్కడా కనిపించడం లేదు" అని రాశారు." మెహ్రౌలీలో 100 శాతం నిజాయితీతో పనిచేశాను. ఆప్ అవినీతి ఊబిలో కూరుకుపోయిందని ఢిల్లీ ప్రజలకు తెలుసు." అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# నేరాల నియంత్రణకు సిసి కెమెరాల ఏర్పాటు

## - కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్

పెద్దపల్లి ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

నేరాల నియంత్రణకు సిసి కెమెరాల ఏర్పాటు ఆవశ్యకమని పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని

ఫారెన్ స్ట్రీట్ లో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా కాలనీలోని పలువురు ఇండ్లలలో తనిఖీలు నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని 50 బైక్ లు, 6 ఆటోలు, 4 కార్లు మొత్తం 60 వాహనాలు సిజ్ చేసినట్లు పేర్కొన్నారు. కాలనీ వాసులతో సీఐ మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , కాలనీలో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువ త్రాలను కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. యువత గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మారకుండా కఠిన చర్యలు తీసికోవడం జరుగుతుంది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, స్పెషల్ పార్టీ సిబ్బందితో పాల్గొన్నారు.

# కేసులతో విలవిలలాడుతున్న లీడర్స్

కాకినాడ, ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఇప్పుడు మాట్లాడేందుకు ఎవరు బయటకు వస్తున్నారు అని చూస్తే.. కళ్ల ముందు ఒక్క అంబటి రాంబాబు మాత్రమే కనిపిస్తున్నారు. అప్పుడప్పుడూ రోజా వస్తున్నారు. మహిళల్ని అరెస్టు చేయవద్దని చంద్రబాబు స్పష్టం చేశారన్న విషయం బయటకు వచ్చిన తర్వాత ఆమె ఎక్కువగా మీడియా ముందుకు వస్తున్నారు. అయితే మిగతా అగ్రనేతలు ఎవరూ ప్రభుత్వంపై పోరాటానికి ముందుకు రావడం లేదు. చివరికి విజయసాయిరెడ్డి వంటి నేతలు రాజకీయ సన్యాసం ప్రకటించేస్తున్నారు. దీనంతటికి కారణం హైకమాండ్ అండగా ఉంటామన్న భరోసా ఇవ్వకపోవడమేనని ఆ పార్టీ నేతల్లో చర్చ జరుగుతోంది. పేర్ని నాని గతంలో తరచుగా మీడియా ముందుకు వచ్చేవారు. ఇప్పుడు ఆయన కూడా కనిపించడం లేదు. ఆయనపై బియ్యం మాయం కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసుల్లో కిందా మీదా పడి ఆయన కుటుంబం అరెస్టు కాకుండా రక్షించుకునేందుకు ఎవరికీ కనిపించకుండా తిరిగారు. ఎలాగోలా అరెస్టు నుంచి రక్షణ పొందినా ఆయన మీడియా ముందుకు రావడం లేదు. నియోజకవర్గంలో పెద్దగా తిరగడం లేదు. ఒక్క పెద్దిరెడ్డి కాదు శ్రీకాకుళంలో ధర్మాన దగ్గర నుంచి కడపలో శ్రీకాంత్ రెడ్డి వరకూ అందరూ వీలైనంత వరకూ మౌనం పాటిస్తున్నారు. దీంతో వైసీపీ పూర్తి స్తబ్దతగా మారిపోయిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. దీనంతటికి కారణం అధికారం పోవడం వల్ల వచ్చి పడిన ఒత్తిళ్లే. అధికారంలో ఉన్నప్పుడు చేసిన కొన్ని కార్యకలాపాల వల్ల ఇప్పుడు వారు ఒత్తిడి ఎదుర్కొంటున్నారు.

పార్టీ ముఖ్యనేతలు కేసుల పాలైనా పార్టీ నుంచి సహకారం అందకపోవడం చాలా మంది సీనియర్ నేతల్ని కూడా అసంతృప్తికి గురి చేస్తోందని చెబుతున్నారు. మాజీ ఎంపీ నందిగం సురేష్ .. అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు. ఆయన ఐదు నెలల పాటు జైల్లో ఉన్నారు. మొదట్లో ఆయనకు మద్దతుగా వైసీపీ నుంచి కాస్త సహకారం లభించినప్పటికీ తర్వాత వారు కూడా పట్టించుకోలేదు. చివరికి నందిగం సురేష్ భార్య పోరాడి .. ఎలాగోలా బెయిల్ తెచ్చుకున్నారని చెబుతున్నారు. బెయిల్ పై నందిగం సురేష్ బయటకు వచ్చే సమయంలో గుంటూరు జిల్లాకు చెందిన ఒక్క వైసీపీ నేత కూడా ఆయనకు స్వాగతం చెప్పేందుకు రాలేదు. దీంతో ఆయన హతాశుడయ్యారు. రాజకీయ పరమైన కేసు అని ప్రజల్లోకి వెళ్లాలంటే పార్టీ సపోర్టు ఉండాలని లీడర్లు కోరుకుంటారు. కానీ పార్టీ సపోర్టు లేకపోవడంతో వారు వీలైనంత వరకూ సైలెంట్ గా ఉండాలని అనుకుంటున్నారు. లీడర్లతో పాటు క్యాడర్ కూడా సమస్యల్లో ఉంది. పార్టీ అధికారం పోయిన వెంటనే చాలా మంది సోషల్ మీడియా కార్యకర్తలు అకౌంట్లను డీయాక్టివేట్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లారు. అయితే కొంత మంది మాత్రం పార్టీ అండగా ఉంటుందని నిలబడి పోరాడాలనుకున్నారు. వారిపై కేసులు నమోదు కావడంతో చాలా రోజుల పాటు జైల్లో ఉండాల్సి వచ్చింది. ప్రత్యేకంగా లాయర్ల బృందాన్ని పెట్టినట్లుగా ప్రకటించినప్పటికీ ఆ సహకారం ఎవరికీ అందలేదు. దీంతో వైసీపీ కోసం సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేవారి సంఖ్య కూడా తగ్గిపోయింది. హైకమాండ్ పార్టీ నేతలు, కార్యకర్తలకు అండగా ఉండకపోవడం వల్లే ఈ సమస్యలు వచ్చాయని ఆ పార్టీ వారు అనుకుంటున్నారు.

# ఫిబ్రవరి 24 నుంచి బడ్జెట్ సెషన్

విజయవాడ, ఫిబ్రవరి 1,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలకు సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 1 కేంద్రం తన వార్షిక బడ్జెట్ ప్రవేశ పెడుతుంది. ఇందులో రాష్ట్రానికి వచ్చే నిధులు అంచనా వేసుకొని రాష్ట్ర బడ్జెట్‌కు సిద్ధం చేయబోతోంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. ఈ మేరకు ఆయా శాఖలకు ఆదేశాలు కూడా వెళ్లినట్టు సమాచారం. కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చి పది నెలలు కావొస్తోంది. ఇంత వరకు పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టలేదు. అసలు ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తోనే ఆర్థిక కార్యకలాపాలు నడిచాయి. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు వీలు పడలేదు. ఎన్నికల నోటిఫికేషన్ ఉన్నందున ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టింది. తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టలేకపోయింది. అంతకు ముందు ఉన్న వైసీపీ సర్కారు ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్థం చేసిందని ఆరోపిస్తూ పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టేలా పరిస్థితులు లేవని చెప్పుకొచ్చింది. ఓటాన్ అకౌంట్‌తోనే నెట్టుకొచ్చిన సర్కారు మరోసారి నవంబర్‌లో అదే ఫాలో అయింది. అప్పుడు కూడా పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టలేకపోయింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన పది నెలల తర్వాత తొలిసారిగా ఈ ఫిబ్రవరిలో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి సిద్ధమవుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్‌తోపాటు మిగతా అభివృద్ధి పథకాలు నిధులు సర్దుబాటు చేయడం ప్రభుత్వానికి కత్తిమీద సాములాంటి ప్రక్రియే. అయినా కేంద్రం సాయం అందిస్తున్న నమ్మకంతో బడ్జెట్ కసరత్తు చేస్తోంది. పథకాల అమలుతోపాటు అమరావతి, పోలవరం, కొత్తగా తెరపైకి తీసుకొచ్చిన బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని కూడా బడ్జెట్‌లో చేర్చాలి. వీటన్నింటికీ ఎలా నిధులు కేటాయిస్తారనే ఆసక్తి ప్రజల్లో ఉంది. ఫిబ్రవరి 24 నుంచి జరగబోయే బడ్జెట్ సమావేశాలు దాదాపు నెల రోజుల పాటు నిర్వహించాలని చూస్తోంది. సమగ్రంగా అన్ని అంశాలు చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఎప్పుడూ పది ఐదు రోజులకు మించి జరగని సమావేశాలు చాలా కాలం తర్వాత ఇన్ని రోజులు జరగనున్నాయి. బడ్జెట్‌పై చర్చతోపాటు కీలకమైన



కొన్ని పథకాల అమలుపై కూడా చర్చించనున్నారు. ఈ సమావేశాల్లోనే మరికొన్ని కీలక బిల్లులు కూడా ఆమోదించనున్నారు. ప్రమాణ స్వీకారానికి తప్ప ఇప్పటి వరకు అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తూ వస్తున్న వైసీపీ ఈసారైనా వస్తుందా అనేది అనుమానంగానే ఉంది. గత ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీ కేవలం 11 సీట్లకే పరిమితం అయింది. జగన్ మోహన్ రెడ్డికి కనీసం ప్రతిపక్ష హోదా కూడా రాలేదు. దీంతో అతి పెద్ద ప్రతిపక్షమైనందున ఆ ప్రతిపక్ష హోదా ఇవ్వాలని ఆయన పట్టుబడుతున్నారు. అప్పటి వరకు సభకు వచ్చేది లేదని తేల్చి చెప్పారు. వచ్చినా మాట్లాడేందుకు ప్రజా సమస్యలు చర్చించేందుకు తగిన సమయం ఇవ్వబోరని అందుకే సభకు రావడం లేదని చెబుతున్నారు. దీనిపై టీడీపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా తాము ఎలా ఇస్తామంటూ ప్రశ్నిస్తున్నారు. సభా సమావేశాలు ఎగ్గొట్టేందుకే వైసీపీ కారణాలు వెతుక్కుంటోందని ఆరోపిస్తున్నారు. సభకు వచ్చిన తర్వాత ఎంత మాట్లాడనిచ్చారా లేదా అనేది తెలుస్తుందని రాకుండా నిందలు వేయడం ఏంటని నిలదీస్తోంది.

# భక్తులతో అయోధ్య కిటకిట

అయోధ్య , ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతోన్న మహాకుంభమేళా జనజాతరను తలపిస్తోంది. ఇప్పటి వరకూ దాదాపు 28 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించగా... ఒక్క మౌని అమావాస్య రోజే సుమారు 8 కోట్ల మంది వచ్చినట్టు ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. కుంభమేళాకు వచ్చినవారు అక్కడ పుణ్య స్నానాల అనంతరం అయోధ్యకు బారులు తీరుతున్నారు. దీంతో అయోధ్య వీధులు భక్తులతో కిటికిటలాడుతున్నాయి. జై శ్రీరామ స్మరణలతో అయోధ్య నగరం మారుమోగుతోంది. ఈ నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ సర్కారు అప్రమత్తమైంది. రద్దీ నియంత్రణకు కేంద్ర బలగాలను రంగంలోకి దింపింది. కేవలం నాలుగు రోజుల్లోనే బాల రాముడిని దర్శనాలకు 65 లక్షల మంది అయోధ్య నగరంలోకి ప్రవేశించినట్లు ప్రభుత్వం వెల్లడించిందిఉదయం 4 గంటల నుంచి సరయూ నదిలో స్నానాలు ఆచరించి.. హనుమాన్ గర్హి ఆలయాన్ని దర్శించుకున్న తర్వాత బాలక్ రామ్ దర్శనాలకు వెళ్తున్నారు. రామ్‌పథ్, భక్తిపథ్‌లు జనసంద్రంలా మారిపోతున్నాయి. అర్ధరాత్రి వరకూ భారీ క్యూలైన్ సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో దర్శన సమయాలను అధికారులు పెంచారు. రోజులో 18 గంటల పాటు దర్శనాలకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. ప్రతిరోజు రామాలయం, హనుమాన్ గర్హిని దర్శించే సుమారు 3 లక్షల మంది భక్తులకు వసతి కల్పిస్తుంది. భక్తుల రద్దీ నేపథ్యంలో స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్న సీఎం యోగి ఆదిత్యనాథ్... వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని అధికారులకు సూచనలు చేస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో మెడికల్ క్యాంపులను ఏర్పాటుచేశారు. అధికారులు, పోలీసులతో



పాటు రామమందిర ట్రస్ట్ వాలంటీర్లు నిరంతరాయంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నారు. అటు, కుంభమేళాకు కేవలం మౌని అమావాస్య రోజే దాదాపు 8-10 కోట్ల మంది వచ్చినట్లు అంచనా. అక్కడ నుంచి భక్తులు అయోధ్యకు వెళ్లడంతో గోండా, అంబేద్కర్ నగర్, సుల్తాన్‌పుర్, లక్నో రోడ్ల వద్ద రద్దీని నియంత్రిస్తున్నామని పోలీసులు వెల్లడించారు. రైల్వే స్టేషన్ల వద్ద కూడా యాత్రికులకు సహాయ కేంద్రాలను పెంచినట్టు అధికారులు తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకతో పాటు గోవా, మహారాష్ట్ర, గుజరాత్ నుంచి రామమందిర దర్శనానికి భారీ సంఖ్యలో భక్తులు వస్తున్నట్లు అయోధ్య డివిజనల్ కమిషనర్ గౌరవ్ దయాళ్ తెలిపారు. రోజుకు దాదాపు 3 లక్షల మంది దర్శించుకుంటున్నారని.. రద్దీ నేపథ్యంలో దర్శన సమయాన్ని 18 గంటలకు పెంచామన్నారు. కాగా, కుంభమేళాలో వరుస ఘటనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. మౌని అమావాస్య రోజున తొక్కిసలాట చోటుచేసుకుని 30 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. గురువారం ఓ క్యాంపులో గుడారాలకు మంటలు అంటుకున్నాయి

# డాలర్ కాదంటే...

# వంద శాతం ట్యాక్స్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1, అమెరికా ఫస్ట్ అంటూ దూకుడు కంటిన్యూ చేస్తున్నారు యూఎస్ ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్. అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపిన ట్రంప్.. ఇప్పుడు ఉరిమి.. ఉరిమి బ్రిక్ దేశాలపై గురిపెట్టారు. రావొచ్చు.. పోవచ్చు.. వ్యాపారం చేసుకోవచ్చు. కానీ మారకం మాత్రం డాలర్లలో ఉండాలి. మీ దేశం.. మీ కరెన్సీ.. అమెరికాలో ఎగుమతులు, దిగుమతులకు సంబంధించి లావాదేవీలు మాత్రం పక్కాగా డాలర్లలోనే జరగాలని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. కాదు.. కూడదంటే వంద శాతం సుంకం తప్పదంటూ బ్రిక్స్ దేశాలకు వార్నింగ్ బెల్ ఇచ్చారు. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, సౌతాఫ్రికా.. బ్రిక్స్ కూటమి ఏర్పడి 16 ఏళ్లు. ఆ తరువాత ఇండినేషియా, ఇరాన్, ఇథోపియా, అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలు బ్రిక్స్‌లో చేరాయి. 2023లో జరిగిన బ్రిక్స్ సమావేశంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డాలర్ డామినేషన్‌కు కళ్లెం వేసేలా ఓ కీలక ప్రతిపాదన చేశారు. అప్పటి సూచనపై ఇప్పుడు ట్రిగ్గర్ ఎక్కు పెట్టారు అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్. అమెరికాతో వాణిజ్య బంధాన్ని కొనసాగించాలంటే, ట్రేడింగ్ డాలర్లలోనే జరగాలని మెలిక పెట్టనే పెట్టేశారు ట్రంప్. అమెరికన్ డాలర్‌ను పక్కన పెట్టాలని చూసే దేశాలు ఆర్థికంగా అల్లకల్లోలం కాకతప్పదని డైరెక్ట్‌గా హెచ్చరిస్తున్నారు. ఇక, ఇప్పటికే ఇమిగ్రేషన్ విషయంలో ట్రంప్ కొత్త విధానాలు హడలెత్తిస్తున్నాయి. గోరుచుట్టపై రోకలిపోటులా ట్రంప్ ఇప్పుడు వాల్డ్ ట్రేడ్‌లో అమెరికన్ డాలర్ ఆధిపత్యం ఉండాలని పట్టుబడుతున్నారు. ముందు ముందు భారత్‌తో మనోడి వ్యవహారం ఎలా వుంటుందనే ఆందోళన మొదలైంది..!మళ్లీ వచ్చాడా.. ఇక సచ్చామే.. అని కొందరు భయపడినట్టుగానే కఠిన నిర్ణయాలతో తన మార్క్ చాటుకుంటున్నారు డొనాల్డ్ ట్రంప్. వస్తూ వస్తూనే సంచలన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లను పాస్ చేసేశారు. ఇప్పుడు ఏకంగా బ్రిక్స్ దేశాలకు వార్నింగ్ ఇచ్చారు. ఇక బ్రిక్స్ నుంచి ఎలాంటి రియాక్షన్ వుంటుందో చూడాలి..!

# ప్రేవేట్ డిగ్రీ , పీజీ కాలేజీల మేనేజ్మెంట్ అసోసియేషన్ అందోళన

ఇందిరాపార్క్ ధర్నాచౌక్

ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్కు ధర్నా చౌక్ దగ్గర తెలంగాణ ప్రేవేట్ డిగ్రీ , పీజీ కాలేజీల మేనేజ్మెంట్ అసోసియేషన్ అందోళనకు దిగింది. మూడేళ్ళుగా బకాయిలు రాకపోవడంతో స్టాఫ్ కు జీతాలు , కాలేజీ బిల్డింగ్ లకు రెంట్ చెల్లించలేకపోతున్నామని నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విషయంపై పలుమార్లు ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని , డిసెంబర్ 20 లోగా పూర్తి బకాయిలు చెల్లిస్తామని హామీని ఇచ్చారు. కానీ ఇప్పటివరకు బకాయిలు చెల్లించకపోవడంతో , పలువురు యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని , తమ బకాయిలను విడుదల చేసి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. తరువాత రం ధర్నా చౌక్ నుండి సెక్రటేరియట్ వరకు తలపెట్టిన మహర్యాలీ కు అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు.

# విద్యతోనే సమాజ వికాసం మంత్రి సీతక్క

హైదరాబాద్ ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్షిప్ల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కులను అందజేసారు. అన్ని ఆటంకాలను అధిగమించి మధ్యలో రాణించాలని విద్యార్థులకు హితబోధ చేసారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ అన్ని కష్టాలను తట్టుకొని ముందడుగు వేస్తేనే విజయం. ఆర్థిక ఇబ్బందులతో ఎవరి చదువు ఆగకూడదు. అందుకే మలబార్ ట్రస్ట్ పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందజేస్తుంది. మలబార్ ఫౌండేషన్కు అభినందనలు. చదువుతోపాటు విద్యార్థులకు సంస్కారం గౌరవ మర్యాదలు అవసరం. ఉన్నత స్థానాలకు చేరుకున్న తోటి వారిని గౌరవించడం మర్చిపోవద్దు . నేను ఎన్నో కష్టనష్టాలు ఓర్చుకొని ఈ స్టేజికి చేరుకున్నా. చిన్నతనంలోని బడికి దూరమైనా.. ఇప్పుడు చదువుకు దూరంగా లేను. మంత్రిగా ఉండి కూడా ఎల్ఎల్ఎం పూర్తి చేశాను. ఆకలి లేని సమాజం కోసం నా వంతు కృషి చేస్తున్నాను. కరోనా సమయంలో ప్రజల ఆకలి తీర్చేందుకు గో హంగర్ గో అనే కార్యక్రమాన్ని నిర్వహించాను. సమాజాన్ని మార్చడంలో చదువు ఓ పదునైన ఆయుధం. విద్యతోనే సమాజం వికసిస్తుందని అన్నారు.

# ఏడు నెల్లలో రెండు లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయి

విశాఖపట్నంరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఏడు నెలలో 2 లక్షల కోట్లు పెట్టుబడులు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని రాష్ట్ర కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్,విశాఖ జిల్లా తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. గత ఐదు ఏళ్లలో వైసీపీ ఎం సాధించిందని ప్రశ్నించారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వైసీపీ దోచు కువడానికి ఉపయోగించిందని, జగ న్ పాలన నచ్చక 2024 ఎన్నికల్లో ప్రజలు వైసీపీని పాతాళానికి తొక్కే సారని, వైసీపీ పాలన వలన ఏపీ అభివృద్ధి 15 సంవత్సరాలు వెనక్కి వెళ్ళి పోయిందని,గత వైసీపీ పెట్టిన 22 వేలు కోట్లు బకాయిలను కూట మి ప్రభుత్వం చెల్లించిందని అన్నా రు. వైసీపీ రాష్ట్రాన్ని అప్పుల ఊబి లోకి నెట్టేసిందని,లిక్కర్ , ఇసుక లో జగన్ అండ్ కో పెద్ద మొత్తంలో దోచుకున్నారని, జగన్మోహన్ రెడ్డి ఇంట్లో పబ్జి అడుకొని రాష్ట్రాన్ని పరిపాలించారని ఎద్దేవా చేశారు.

# నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు.

జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నేషనల్ డి వార్మింగ్ డే జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 10న తీసుకొని వారికి తిరిగి 17 వ తేదీన అల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 69,652 మంది పిల్లలు గుర్తించడం జరిగిందని జిల్లాలోని అన్నిప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యాధికారి నుండి మొదలు కొని ఆశా సిబ్బంది వరకు డి వార్మింగ్ డే లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. చిన్నారులకు వైద్య సిబ్బంది పర్యవేక్షణ లో మాత్రమే మాత్రలు ఇవ్వాలని పేర్కొన్నారు.

పంచాయతీ అధికారులు గ్రామాలలో టామ్ టామ్ వేయించి అల్బెండజోల్ మాత్రల వాడకం గురించి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని సూచించారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన పిల్లలకు, వివిధ కారణాల వల్ల ఇంటి వద్ద ఉన్న పిల్లలను గుర్తించి మాత్రలు అందించాలని తెలిపారు. 1 నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు ట్యాబ్లెట్లును పిండి చేసి అందించాలని, 3 నుండి 19 సంవత్సరాల పిల్లలకు నేరుగా ట్యాబ్లెట్లు అందించాలని తెలిపారు. కడుపులో నులిపురుగుల ఉండటం వల్ల తిన్న ఆహారం వంటబట్టక పిల్లలు రక్త్ హీనతను గురవుతారని మాత్రలు వేసుకోవడం వల్ల నులిపురుగుల చనిపోతాయని, ఆహారం మంచిగా జీర్ణం అయి పిల్లల ఎదుగుదల బావుంటుందని తెలిపారు. అనంతరం మాతా శిశు వైద్య ఆరోగ్య సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలపై గర్భిణీలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గర్భిణీ సగటున రోజుకు తీసుకోవేయాల్సిన ఆహార నియమాలు తెలుపాలని అన్నారు. పిండం వృద్ధికి తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు గర్భిణీలకు తెలియచేయాలని స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్ల ద్వారా గర్భిణుల, శిశువుల ఆరోగ్యం అలాగే బాలింతలు ఆరోగ్యంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి ఆరోగ్యవంతమైన శిశు జననానికి అవగాహన కల్పించాలని సూచించారు. ఎప్పటి కపుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ మాతా, శిశు మరణాలు జరగకుండా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం అధికారి డా ప్రమోద్ వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావాళిని ఖచ్చితంగా అమలు చేయాలి. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

ఎన్నికల నియమావళినిపకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ ప్రకటించినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయుటకు నోడల్ అధికారులను నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. కేంద్ర



ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.

జిల్లాలో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బంధీగా అమలు చేయా లని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమ నిబంధనలు, చట్టాలపై నోడల్ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకులకు సంబంధించిన ఫొటోలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలని, బస్టాండ్ వంటి ప్రాంతాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, స్టిక్కర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై ఉన్న రాతలను చెరిపి వేయాలని, దేశ, రాష్ట్ర, స్థానిక రాజకీయ నాయకులకు సంబంధించిన విగ్రహాలను కవర్ చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు నివేదికలు అందచేయాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగితే ఎన్నికల సంగం మార్గదర్శకాల. మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# పెండింగ్ కేసులను పూర్తి చేయండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

బద్వేలువైయస్సార్ కడప జిల్లా. జిల్లాలోని పెండింగ్ లో ఉ న్నకేసులను త్వరితగతిన పూర్తి చేయాలని లా ఆఫీసర్స్,రెవెన్యూ అధికారుల ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు.జిల్లా స్థానిక కలెక్టరేట్లోని బోర్డ్ రూమ్ హాల్లో పెండింగ్ కేసులపై లా ఆఫీసర్స్ తో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు.

# కేరళ లిక్కర్ స్కాంలో కవిత పేరు

హైదరాబాద్, ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

మొన్నటిదాకా దేశ రాజకీయాలలో ఢిల్లీ లిక్కర్ స్కాం సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చాలా రోజులపాటు జైలు శిక్ష అనుభవించారు. ఇటీవల కాలంలోనే ఆమె జైలు నుంచి బెయిల్ మీద విడుదలయ్యారుజైలు నుంచి విడుదలైన తర్వాత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన రాజకీయ వ్యవహారాలను వేగవంతం చేశారు. బీసీ రిజర్వేషన్లపై ఉద్యమిస్తున్నారు.. తెలంగాణ జాగృతి నేతలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అంతేకాదు రాష్ట్ర ప్రభుత్వ వ్యవహార శైలిపై విమర్శలు చేస్తున్నారు. ఇవి ఇలా ఉండగానే కవిత పై కేరళ విపక్ష నేత సతీషన్ సంచలన ఆరోపణలు చేశారు. గురువారం ఆయన మలపురం జిల్లాలోని ఎడవన్న ప్రాంతంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కీలక వివరాలను వెల్లడించారు. “2003లో ఈ కుంభకోణం జరిగింది. అప్పట్లో పాలక్కాడ్ జిల్లాలోని ఎలపల్లి పంచాయతీలో ఓయాసిస్ కమర్షియల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరు మీద భూములు కొన్నారు. ఆ తర్వాత ఆ కంపెనీకి అనుకూలంగా మద్యం విధానంలో సవరణలు చేశారు. అంతేకాదు మద్యం తయారు చేయడానికి ఆ కంపెనీకి అనుమతులు ఇచ్చారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ దూకుడుగా వ్యవహరించారు. ఎక్సైజ్ మంత్రి రాజేష్ ను సంప్రదించకుండానే శాఖ పక్షంగా అనుమతులు ఇచ్చారు. ఈ తతంగాన్ని మొత్తం భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముందుండి నడిపించారు. ఆమె అప్పట్లో కేరళ వచ్చారు. ప్రభుత్వ పెద్దలను కలిసి.. చర్చలు జరిపారు.. నేను చేస్తున్న ఆరోపణలకు క్యాబినెట్ నోట్ ఆధారం. నేను మీడియాకు క్యాబినెట్ నోట్ విడుదల చేస్తే.. అది నకిలీదని మంత్రి ఖండించలేదు. ఓయాసిస్ కోసం మద్యం విధానాన్ని పూర్తిగా సవరించారు. దుకాణాల కేటాయింపులోనూ ఇదే విధానాన్ని అనుసరించారు. ఒయాసిస్ కంపెనీకి అనుమతులు వచ్చిన విషయం పాలక్కాడ్ జిల్లాలోని డిస్టిల్లరీలకు కూడా తెలియదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. 2023లో మద్య విధానం అమల్లోకి



రావడంతోనే ఒయాసిస్ కంపెనీ కి యూనిట్ నిర్వహణకు అనుమతులు వచ్చేశాయి. అయితే ఈ వ్యవహారంలో కవిత పాత్ర గురించి మరింత లోతుగా పరిశోధించాల్సి ఉంది. ఆమె కేరళలో ఎక్కడ ఉన్నారు? ఎక్కడ బస చేశారు? ఏం మార్గంలో ఆమె వచ్చారు? ఆమె కలిసిన ప్రభుత్వ పెద్దలు ఎవరు? ఈ వ్యవహారంలో ఆమెకు అండగా ఉన్నవారు ఎవరు?” అనే విషయాలపై మరింత లోతుగా పరిశీలించాల్సి ఉందని సతీషన్ ఆరోపించారుఒయాసిస్ కంపెనీ పంజాబ్, మధ్యప్రదేశ్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నది. పంజాబ్ రాష్ట్రంలో భూగర్భ జలాలను తీవ్రంగా కలుషితం చేస్తోందనే ఆరోపణలు ఓయాసిస్ కంపెనీపై ఉన్నాయి. ఈ కంపెనీ పై సతీషన్ అనేక రకాలుగా ఆరోపణలు చేసినప్పటికీ ఇంతవరకు ఒయాసిస్ యాజమాన్యం స్పందించలేదు..” నేను పార్లమెంటు సభ్యుడిగా కొనసాగినప్పుడు పాలక్కాడ్ ప్రాంతంలో నీటి కొరత తీవ్రంగా ఉంది. అందువల్ల అనేక ప్రాజెక్టులను తిరస్కరించాల్సి వచ్చింది. ఒయాసిన్ కంపెనీ 8 కోట్ల లీటర్ల నీటిని వినియోగిస్తుంది.. అలాంటి కంపెనీకి ఎలా అనుమతులు ఇచ్చారని” సతీషన్ ఆరోపించారు. మరోవైపు ఈ ఆరోపణలపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఇవి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నీచ రాజకీయాలకు ఉదాహరణ అని మండిపడ్డారు. ఇటువంటి చిల్లర ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టపరంగానే ముందుకెళ్తామని ఆమె పేర్కొన్నారు.

# పంచాయితీ ఎన్నికలపై కమలం ఫోకస్

హైదరాబాద్,ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

తెలంగాణలో త్వరలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న వేళ.. కమలం పార్టీ కీలక చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను ఎంపిక చేసే పనిలో పడింది. ఈ క్రమంలోనే ఇప్పటికే వార్డు, గ్రామ, మండల, డివిజన్ అధ్యక్షుల నియమాకాన్ని పూర్తి చేసింది. అనంతరం జిల్లా అధ్యక్షుల నియామకంపై దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలోనే సోమవారం కొత్త జిల్లా అధ్యక్షులను కమలం పార్టీ హైకమాండ్ ప్రకటించనుంది. ఈ మేరకు బీజేపీ తెలంగాణ ఇంఛార్జ్ సునీల్ బన్సల్, ఎన్నికల పరిశీలకులు అరవింద మీనన్, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డిలు కేంద్ర నాయకత్వంతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు బీజేపీ హైకమాండ్ ఓకే చెప్పడంతో జిల్లా అధ్యక్షుల ఎంపికకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది.ఈ నేపథ్యంలోనే జిల్లా అధ్యక్షులుగా పోటీ పడేవారు.. చి నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించింది. అయితే రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 11 జిల్లాల అధ్యక్షుల ప్రకటనను హైకమాండ్ పెండింగ్లో పెట్టినట్లు తెలుస్తుంది. మిగిలిన 22 జిల్లాలకు ఆశావాహుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఆ తర్వాత నామినేషన్లను పరిశీలించి.. కొత్త జిల్లా అధ్యక్షులను సోమవారం బీజేపీ హై కమాండ్ ప్రకటించనుంది.మరోవైపు.. 2 నెలల క్రితం నుంచే రాష్ట్రంలో పార్టీలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేపీ జోరుగా నిర్వహించింది. ఆ తర్వాత కొన్నిరోజులకు బీజేపీ యాక్టివ్ మెంబర్ షిప్ డ్రైవ్‌ను కూడా చేపట్టింది. ఆ తర్వాత సంక్రాంతి పండగ వరకు గ్రామంలో వార్డు స్థాయి నుంచి మొదలుకొని దేశంలోనే జాతీయ అధ్యక్షుడి వరకు అన్ని ఎన్నికలు పూర్తి చేయాలని కమలం పార్టీ భావించినప్పటికీ కొన్ని కారణాల వల్ల ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాలేదు. అయితే.. ఒక్కో రాష్ట్రంలో స్థానిక పరిస్థితులకు తగ్గట్టు.. యువత, మహిళలకు పెద్దపీట వేస్తున్న కమలం పార్టీ.. యాక్టివ్‌గా ఉన్న కార్యకర్తలను వార్డు స్థాయి నుంచి మొదలుకుని.. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు అప్పగించేందుకు రంగం సిద్ధం చేస్తోంది.మరోవైపు.. బీజేపీలో మొదటి నుంచి అధ్యక్షుడి ఎన్నికల ప్రక్రియ ఒక పద్ధతి ప్రకారం జరుగుతుంది. ఈ క్రమంలోనే



మొదట బూత్ అధ్యక్షుడి నుంచి మొదలుకొని వార్డు, గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అధ్యక్షుల నియామకం ఉంటుంది. ప్రస్తుతం దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఈ రాష్ట్ర స్థాయి ఎన్నికలు కొనసాగుతున్నాయి. ఇక త్వరలోనే రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక కూడా ఉంటుందని పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనసాగుతున్నారు. కిషన్ రెడ్డి తర్వాత రాష్ట్ర బీజేపీ పగ్గాలు ఎవరికి అప్పగించాలి అనేది హైకమాండ్ తర్జన భర్జన పడుతోంది. మరోవైపు.. ప్రస్తుతం అధ్యక్ష రేసులో కీలక నేతలు ఆశతో ఉ న్నారు.అయితే బీజేపీ హైకమాండ్.. బీసీ నేతలకు అధ్యక్ష పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మరోసారి బండి సంజయ్‌కే పార్టీ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని పార్టీ కార్యకర్తలు, నేతల్లో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే పార్టీ అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారో.. దాని ప్రభావం రాష్ట్రంలో పార్టీపై పడనున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే హైకమాండ్ ఆచితూచి వ్యవహరిస్తోంది. అయితే అన్ని రాష్ట్రాల అధ్యక్షుల ఎన్నిక పూర్తి అయిన తర్వాతే జాతీయ అధ్యక్షుడి నియామకం జరగనుంది. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా.. ఇప్పుడు కేంద్రమంత్రిగా ఉన్నారు. ఆయన పదవీ కాలం ఇప్పటికే ఎప్పుడో పూర్తి అయినా.. పలు కారణాల వల్ల పొడిగిస్తూ వస్తున్నారు

# 90 గజాల స్థలం రూ.35 వేలు కొత్త రకం మోసానికి దారులు

హైదరాబాద్,ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

హైదరాబాద్‌లో భూముల ధరలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. చదరపు గజం లక్షపైనే ఉంటుంది. మెయిన్ సిటీలో అయితే గజం 3-4 లక్షలకు పైగా ఉంటే.. నగర శివారు ప్రాంతాల్లోనూ గజం 50 వరకు ఉంటుంది. అలాంటింది హైదరాబాద్ నగరంలో తక్కువ ధరకే ప్లాట్లు. అది కూడా 90 గజాల స్థలం రూ.35 వేలు మాత్రమే. ఈ మాటలకు ఆకర్షితులైన చాలా వేల మంది ప్లాట్లు కొనుగోలు చేశారు. తక్కువ ధరకే ప్లాట్లు వస్తుండటంతో ఎగబడి కొన్నారు. తీరా అసలు విషయం తెలిసి ఖంగుతున్నారు.హైదరాబాద్- విజయవాడ హైవే మార్గంలోని ఆటోనగర్ హయత్ నగర్ మధ్య హరిణ వనస్థలి పార్కు ఉంది. కొన్ని వందల ఎకరాల్లో ఆ పార్కు విస్తరించి ఉంది. సమీప ప్రాంతంలో గజం రూ. 50 వేల నుంచి లక్ష వరకు పలుకుతోంది. ఆ పార్కుపై కన్నేసిన కొందరు కేటుగాళ్లు కబ్జా చేశారు. దాదాపు 582 ఎకరాల పార్కు స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసి అమాయకులకు విక్రయించారు. హరిణ వనస్థలి పార్కున్న భూమి మె?త్తం ప్రైవేటు పట్టాభూమి అంటూ తప్పుడు పత్రాలు సృష్టించారు. 1336 ఫసలీ రికార్డుల ప్రకారం హైదరాబాద్ నగరానికి చెందిన హనీఫాబీ అనే మహిళను ఆ భూములకు కస్టోడియన్‌గా నమ్మించారు. ఈ భూముల్లో కొన్నింటిని ఫారెస్ట్ డిపార్ట్‌మెంటుకు లీజుకు ఇచ్చినట్లు చెప్పారు. అయితే ఫారెస్ట్ అధికారులు ఆ భూములు వెనక్కి ఇవ్వకుండా వారే కబ్జా చేశారంటూ నమ్మించారు. ఈపత్రాలను చాలా మంది అమాయకులకు చూపించి విక్రయించారు.హరిణ వనస్థలి పార్కులోనూ, పార్కు వెలుపల స్థలమంతా తమదేనంటూ మోసాలకు పాల్పడుతున్నారు. 90 గజాల స్థలం రూ.35 వేలకు విక్రయిస్తుండటంతో.. తక్కువ ధరకే ఖరీదైన ప్రాంతంలో స్థలం వస్తుందంటూ వేలమంది ప్లాట్లు కొనుగోలు చేశారు. ఈ రెండు, మూడేళ్ల కాలంలోనే సుమారు 50 వేల ప్లాట్లు విక్రయించినట్లు తెలిసింది. ఈ మేరకు రంగంలోకి దిగిన అధికారులు నిందితులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అడ్వొకేట్ జిలానీ, యూసఫ్‌ఖాన్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు. కాగా, ప్లా?ట్లు కొనుగోలు చేసిన ప్రజలు లబోదిబోమంటున్నారు. తక్కువ ధరకే వస్తున్నాయని కదా అని రెండు, మూడు ప్లా?ట్లు కొన్నామని.. ఇప్పుడు తమ పరిస్థితి ఏంటని వాపోతున్నారు. అయితే మరీ ఇంత అమాయకత్వం, అత్యాశ పనికిరాదని.. లక్షలు విలువ చేసే స్థలాన్ని రూ.35 వేలకు విక్రయిస్తే ఎలా కొనుగోలు చేశారని ప్రశ్నిస్తున్నారు.

# సేవాలాల్ మహరాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

## ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం రాంబల్ నాయక్ డిమాండ్

## గోర్ బోలి భాషను అసెంబ్లీలో తీర్మానించాలి:షాద్ నగర్ పట్టణంలో ఎల్ హెచ్ పీఎస్ దీక్ష

సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్.హెచ్.పి.ఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా నిర్వహించిన ఒకరోజు దీక్షలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పి మిట్టు నాయక్, మోహన్ నాయక్ లక్ష్మణ్ నాయక్ హనీయా నాయక్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంబల్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో 12 కొట్ల జనాభా గల బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభలో దీనికి తీర్మానం ప్రవేశపెట్టి తద్వారా ఢిల్లీలో కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. బంజారా జాతి వారు 29 రాష్ట్రాలలో లంబాడ భాషలోమాట్లాడగా వారిని ఏకం చేసి బంజారాల సమాజాభివృద్ధికి కృషిచేసిన సేవాలాల్ మహారాజ్ సేవలు మరువలేనివన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా దేశంలోని అన్ని తండాల్లో భవాని మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాల వద్ద సాంప్రదాయాలతో పెద్ద ఎత్తున మహా బోగ్ బండార్ పూజలను నిర్వహించుకుంటారని, అట్టి రోజును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ఆచరిస్తూ గోర్ బోలి భాషను మాట్లాడుతున్న 12 కోట్ల మంది గిరిజనులకు న్యాయం జరిగేలా ఈ భాషను అధికారికంగా చూడాలని అన్నారు. కేవలం గోవాలో 30 లక్షల మంది మాట్లాడే కొంకిణి భాషను అధికారికంగా ప్రకటించారని మరి 12 కోట్ల జనాభా గల గిరిజన భాషను కూడా రాజ్యాంగంలో చేర్చాలని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేసిందని గుర్తు చేశారు. జనపదామష్ప్రకారం రాష్ట్రంలో 3147 తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా చేశారని గుర్తు చేశారు. ఆరు శాతం ఉన్న గిరిజన రిజర్వేషన్ ను కెసిఆర్ 10% చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ కూడా తమకు మిగిలిన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ఇందులో ముఖ్యంగా గోర్ బోలి భాషను అధికారికంగా గుర్తించేందుకు సహకరించాలని డిమాండ్ చేశారు. వెంటనే అసెంబ్లీలో తీర్మాన ప్రవేశపెట్టి దానిని కేంద్రానికి పంపాలన్నారు. అదేవిధంగా మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి 500 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేయాలని కోరారు. గిరిజన సలహా మండలిని వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ పంపును సందర్శించిన డీఐజీ వెల్ఫేర్

సిద్దిపేట ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

డిఐజి డాక్టర్. గజరావు భూపాల్ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ తో కలిసి పొన్నాల గ్రామ శివారు పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ పంపును, పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ను పోలీస్ కమిషనర్ కార్యాలయాన్ని కార్యాలయంలో ఉన్న స్పెషల్ బ్రాంచ్, సిసిఆర్బి, కమాండ్ కంట్రోల్ రూమ్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా డిఐజి వెల్ఫేర్ మాట్లాడుతూ పోలీస్ కన్వెన్షన్ సెంటర్, ఎదురుగా విశాలమైన పార్కింగ్ తో అద్భుతంగా నిర్మించడం జరిగిందని, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయం

పచ్చదనం పరిశుభ్రతతో చాలా బాగుందని అభినందించారు. పోలీస్ కన్వెన్షన్ సెంటర్ మెయింటెనెన్స్ బాగుందని అధికారులను అభినందించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ త్వరలో పోలీస్ పెట్రోల్ పంపు ప్రజలకు అందుబాటులోనికి తీసుకొని వస్తామని ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, విష్ణు ప్రసాద్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, సీసీ నితిన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్జీవో కాలనీలో 65 సెంట్లలో ఆక్రమణలు తొలగింపు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

బద్వేలు ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ కట్టడాలను తొలగించిన రెవెన్యూ , మునిసిపల్ అధికారులు. బద్వేల్ పట్టణం లో అంతర్భాగమైన గోపవరం మండలం మడకలవారిపల్లి పొలం 953,955 సర్వే నెంబర్లలో 100 అడుగుల రోడ్డు ఆక్రమించి నిర్మించిన కట్టడాలను రెవెన్యూ మున్సిపల్ పోలీస్ అధికారులు దగ్గరుండి తొలగించారు దాదాపు 65 సెంట్లు అక్రమంగా కట్టిన కట్టడాలు తొలగించారు వీటికి ఎలాంటి అనుమతులు ఇంటి పట్టాలు లేవని గోపవరం తాసిల్దార్ త్రిభువన్ రెడ్డి తెలిపారు రికార్డులు పరిశీలించగా వాటిలో ఇంటి పట్టాలు ఇచ్చినట్లు నమోదు కాలేదని తాసిల్దార్ తెలిపారు పట్టణంలో ఎక్కడైనా అక్రమ కట్టడాలు ఉంటే వాటిని తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు

# నేడు ప్రపంచ చిత్తడినేలల దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

చిత్తడినేలలు అనే పదం విన్నవారే తక్కువ . ఇక ఆ చిత్తడినేలల ప్రాముఖ్య గురించి తెలిసిన వారు బహు తక్కువ . దాను ఫలితమే అతి వేగంగా అంతరించిపోతున్న చిత్తడినేలలు , భౌగోళికపరంగా , జీవ వైవిధ్య పరంగా చిత్తడినేలలు ఎంతో కీలకమైనవి . సముదర తీరప్రాంతాలలోనైనా , నదుల ప్రాంతాలలోనైనా సంవత్సరం లో అధిక కాలము నీరు నిలిచివుండి




, తోతు తక్కువగా ఉండే ప్రదేశాలను చిత్తడి నేలలు గా పిలుస్తారు . మంచినీటి , ఉప్పునీటి సరస్సులు , మడ అడవులలు కలిగిన సాగర సంగమ ప్రాంతాలు , బురద కయ్యలు , ఉప్పునీటి కయ్యలు , ప్రవాహాలు కలిగిన ప్రాంతాలు వంటివన్నీ చిత్తడి నేలల కిందకే వస్తాయి .

జలవనరులు మానవాళి మనుగడకు ఎంతో కీలకం . అందుకే మానవ సంస్కృతి నదీ తీరాలలోనే విలసిల్లినది . సింధు , గంగానది , కృష్ణానదీ , గోదావరీ నదీతీరాలలోనే విలసిల్లినది . నేడు మహానగరములు గా భాసిల్లుతున్న కలకత్తా , ముంబయి , చెన్నై , టొకియో, న్యూయార్క్ వంటివన్నీ జలవనరుల ఆధారముగా ఎదిగినవే , అన్ని దిక్కులనుండి అక్కడికి ప్రజలను ఆకర్షించడానికి మూలము ఆ నగరాల ఆర్ధికసంపద అయితే , ఆ ఆర్ధిక సంపదను అందించినది ఆ ప్రాంతాలలో ఉన్న చిత్తడి నేలలే . ఒక ప్రాంత ఆర్ధికవ్యవస్థలో చిత్తడి నేలలు కీలక పాత్ర వహిస్తాయి. సముద్రతీరం లో ఉన్న చిత్తడినేలలు ఆ ప్రదేశానికి స్థిరత్వాన్నిస్తాయి . అలల తాకిడికి ఆ ప్రాంతం దెబ్బతినకుండా రక్షిస్తాయి . నదులప్రాంతం లో అయితే చిత్తడినేలలు వరదముంపుల నుండి రక్షిస్తాయి . చిత్తడినేలలు అనేక వందల రకాల మొక్కలు , జంతువులకు మెరుగైన ఆశ్రయాన్నిస్తాయి .

చేపలు , రొయ్యలు వంటి అనేక నీటిజాతులకు గుడ్లు పెట్టేందుకు , పిల్లలు ఎదిగేందుకు సౌకర్యము కల్పిస్తాయి . ఆయా ప్రాంతాలలో ఉండే నీటి నాణ్యతను పెంచడంలోనూ చిత్తదినేలలు పాత్ర వహిస్తాయి. ఆ ప్రదేశాలలోకి వదలబడిన కాలుష్యకారకాలను గ్రహిస్తాయి. ఇన్ని లాభాల్ని అందించే చిత్తడి నేలల విలువను డబ్బు రూపం లో లెక్కకడితే కొన్ని లక్షలకోట్ల రూపాయల్లో ఉంటుంది . నీటికి , భూమికి అనుసంధాన ప్రాంతంగా ఉండే ఈ చిత్తడినేలల ప్రాముఖ్యతను అర్ధము చేసుకోలేకపోయిన ప్రజలు తమ ఆవాసాల విస్తరణలో చిత్తడి నేలలను మింగేయసాగారు . ముంబయి నగరం ఈ స్థాయికి విస్తరించిందంటే దానివెనక మాయమయిన చిత్తడి నేలలనేకము ఉన్నాయి . చిత్తడి నేలలు ఆక్రమించి , మట్టితో కప్పి తమ భవన నిర్మాణానికి వాడుకోవడం మొదలు పెట్టేరు . ఒకప్పుడు చిత్తడి నేల ఆడవులుగా ఉన్న ముంబయి ప్రాంతం లో నేడు కాంక్రీటు భవనాలు నిలిచాయి . ఇది కేవలము మనదేశానికి సంబంధిన సమస్యకాదు . ప్రపంచవ్యాప్తం గా పారిశ్రామిక అభివృద్ధితో తరిగిపోతున్న చిత్తినేలలను గుర్తించి అంతర్జాతీయ వేదిక ఒక ప్రత్యేక సదస్సును ఏర్పాటు చేసింది .

1971 ఫిబ్రవరి 02 న చిత్తడి నేలల మీద ప్రపంచ దృష్టి మళ్ళించే సదస్సు ఇరాన్ దేశములో రామ్‌సార్ పట్టణములో జరిగింది . కాస్పియన్ సముద్రతీరం మీదున్న అ రామ్‌సార్ జరిపిన చర్చల ఫలితం గా ప్రపంచం లోని దేశాలన్నీ తమ తమ దేశాల్లోని కీలక చిత్తడి నేలలను గుర్తించి వాటి పరిరక్షణ కు అవసరమైన చర్యలు చేపట్టాలని తీర్మాణము చేసారు . ప్రత్యేక చట్టాలతో వాటిని రక్షించాల్సిన భాద్యత ప్రభుత్వాలపైన పెట్టింది . అయినా చిత్తడి నేలల మీద దృష్టి 1997 వరకు కేంద్రీకరించబడలేదు .తొలిసారిగా ప్రపంచ చిత్తడినేలల దినోత్సవాన్ని 1997 లో ఫిబ్రవరి 02 న జరిపారు . నాటి నుండి ప్రతియేటా ఈ దినోత్సవం జరుగుతోంది . ఒక్కొక్క సంవత్సరము ఒక కొత్త అంశం మీద దృష్టి పెడుతూ ఈ దినోత్సవాన్ని జరుపుతున్నారు .

# తెలుగు సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకున్నా నటుడు డైరెక్టర్ కళాతపస్వి కె.విశ్వనాథ్ -నేడు ఆయన వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

కళాతపస్వి కె.విశ్వనాథ్ దర్శకుడుగానే కాకుండా నటుడుగా కూడా తెలుగు సినీ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేకమైన పేజీలను ఏర్పరచుకున్నారు.. విశ్వనాథ్ గారి పూర్తి పేరు కాశీనాధుని విశ్వనాథ్.. ఈయన గుంటూరు జిల్లా రేపల్లెలో 1930 ఫిబ్రవరి 19న జన్మించారు. ఇక ఈయన విద్యాభ్యాసం మొత్తం అక్కడే హిందూ కాలేజీలో చదివారట. మొదట వారాహి స్టూడియోలో సౌండ్ ఆర్టిస్టుగా తన కెరీర్ ను మొదలుపెట్టిన ఈయన టాలెంట్ను నాగేశ్వరరావు గారు గుర్తించి ఆత్మగౌరవం అనే సినిమాతో డైరెక్టర్ గా అవకాశాన్ని కల్పించారు. ఆ తర్వాత ఈయన కెరియర్లో మలుపు తిప్పిన చిత్రం సిరిసిరిమువ్వ దీంతో ఈయన ప్రతిభ బయటికి వచ్చిందని చెప్పవచ్చు ఇలా ఎన్నో అద్భుతమైన చిత్రాలను తెలుగు తెరకు అందించారు విశ్వనాథ్ గారు.తెలుగు చిత్ర పరిశ్రమకు ఇంతటి గుర్తింపు తెచ్చిన విశ్వనాథ్ 50కుపైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు. భారతీయ సంస్కృతికి చిహ్నమైన శాస్త్రీయ కళలను కథలుగా ఎన్నో అద్భుతమైన చిత్రాలను తెరకెక్కించారు ఈయన. జాతీయ పురస్కారం గెలుచుకొని తెలుగు సినీ పరిశ్రమలోనే ఒక చరిత్రను సృష్టించారు. ఈయన కెరియర్లు స్వాతిముత్యం స్వయంకృషి శుభలేఖ తదితర చిత్రాలు అందర్నీ ఆలోచింపజేసేలా కనిపిస్తూ ఉంటాయి. 2016లో ఈయన దాదాసాహెబ్ ఫాల్కే



పురస్కారం అందుకున్నారు.. 1992లో రఘుపతి వెంకయ్య పురస్కారంతోపాటు పద్మశ్రీ అవార్డును కూడా అందుకోవడం జరిగింది. ఈయన 92 సంవత్సరాల వయస్సు లో పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతు ఫిబ్రవరి 2, 2023 గురువారం రోజున హైదరాబాదులోని ఒక ప్రముఖ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ రాత్రి ఈయన మరణించారు.

# కరీంనగర్ టూ హైదరాబాద్ రైల్వే లైన్ క్లియర్



కరీంనగర్, ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

తెలంగాణలో కనెక్టివిటీని పెంచడానికి సౌత్ సెంట్రల్ రైల్వే కీలక ప్రాజెక్టులను చేపడుతోంది. దీంట్లో భాగంగానే మానేరు నదిపై బ్రిడ్జను నిర్మించనున్నారు. విజయవాడ వద్ద కృష్ణా నదిపై నిర్మించినట్టు.. దీన్ని ప్లాన్ చేస్తున్నారు. ఇది పూర్తయితే కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు రావడం చాలా ఈజీ.కరీంనగర్‌ను సిద్దిపేట మీదుగా హైదరాబాద్‌తో నేరుగా అనుసంధానించనున్నారు. అందుకోసం మనోహరాబాద్? కొత్తపల్లి రైల్వే ప్రాజెక్టును ప్లాన్ చేశారు. దీనికి సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. వీటిల్లో భాగంగా.. సిరిసిల్ల సమీపంలో మానేరు నదిపై 2.4 కిలో మీటర్ల పొడవుతో భారీ రైలు వంతెన నిర్మించనున్నారు. దీనికి రూ.332 కోట్లు ఖర్చు కానుందని తెలుస్తోంది.ఈ వంతెన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం గోదావరి నదిపై పెద్దపెద్ద వంతెనలు ఉన్నాయి. ఇప్పుడు మానేరుపై నిర్మించే ఈ వంతెన వాటి సరసన చేరనుంది. విజయవాడలో కృష్ణా నదిపై నిర్మించిన రైలు వంతెన తరహాలో.. ఇనుప గర్డర్లతో దీన్ని నిర్మించబోతున్నారు. రైళ్లు వేగంగా వెళ్లినప్పుడు ఏర్పడే కంపన ప్రభావం పిల్లర్లపై చూపకుండా ఇనుప గర్డర్లు అడ్డుకుంటాయి. దీంతో అధికారులు ఈ డిజైన్‌కే మొగ్గు చూపారని తెలుస్తోందిమనోహరాబాద్? కొత్తపల్లి ప్రాజెక్టులో భాగంగా.. సిద్దిపేట వరకు రైలు సేవలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం సిద్దిపేట? సిరిసిల్ల మధ్య పనులు జరుగుతున్నాయి. రైలు సిరిసిల్లకు చేరుకోవాలంటే మానేరు నదిని దాటాలి. సిరిసిల్ల శివారులోనే రైల్వే స్టేషన్‌ను నిర్మిస్తున్నారు. అక్కడికి చేరుకునే మార్గానికి కేవలం 10 కిలోమీటర్ల దూరంలోనే మిడ్ మానేరు ఉంది. అక్కడ బ్యాక్ వాటర్ ప్రభావం ఎక్కువ.అన్ని పరిస్థితులను పరిశీలించిన అధికారులు.. గతంలో గరిష్ట నీటిమట్టాన్ని పరిగణనలోకి తీసుకుని.. అంతకంటే ఎక్కువ చేరినా రైలు మార్గానికి ఇబ్బంది కాని రీతిలో వంతెనకు డిజైన్ చేశారు. నదీ తీరంలో ఉన్న గోపాలరావు పల్లి వద్ద వంతెన నిర్మాణం ప్రారంభమై.. సిరిసిల్ల వైపు అనుపురం గ్రామ పరిధిలో ల్యాండ్ అవుతుంది. ప్రయాణికుల రైళ్లు గంటకు 120 కిలోమీటర్ల వేగంతో వెళ్లినా ఇబ్బంది కాకుండా ఈ వంతెనను నిర్మించనున్నారు.ఈ వంతెన పనులను వెంటనే ప్రారంభించేలా సౌత్ సెంట్రల్ రైల్వే టెండర్లు పిలిచింది. గతంలో ఈ సెక్షన్ మధ్యలో భూ పరిహారం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో డిపాజిట్ చేయలేదు. దీంతో జాప్యం జరిగింది. ఇటీవల ఆ మొత్తం చెల్లించటంతో పనులు జరుగుతున్నాయి. సిరిసిల్ల వైపు లైన్ నిర్మాణం పూర్తయ్యేనాటికి.. వంతెన సిద్ధమయ్యేలా అధికారులు ప్లాన్ చేస్తున్నారు.

# వచ్చే నెలలో వరంగల్ ఆస్పత్రి ప్రారంభం.. వడివడిగ పనులు

వరంగల్, ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

తెలంగాణ రాష్ట్రానికి వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని రకాలుగా కృషి చేస్తోంది. ఈ మేరకు.. అన్ని రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. రవాణా సౌకర్యాలపై ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. రైల్వేలైన్లు, రోడ్డు మార్గాల నిర్మాణంపై కసరత్తు చేస్తోంది. మరోవైపు.. మామునూరు ఎయిర్‌పోర్టు పనుల్లో వేగం పెంచింది. ఇక.. వరంగల్‌లో వైద్యరంగాన్ని కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ క్రమంలోనే.. వరంగల్‌ను హెల్త్ సిటీగా మార్చాలన్న ఉద్దేశంతో.. నగరంలోని సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనుల్లో వేగం పెంచింది.గత ప్రభుత్వ హయంలో 2021 జూన్ 21న మొదలుపెట్టిన 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం శరవేగంగా సాగుతోంది. భవన నిర్మాణం ఇప్పటికే పూర్తవగా.. ప్రస్తుతం లోపల అత్యవసర సేవలు, 12 అంతస్తుల్లోని పకడలకు ఆక్సిజన్, ఫైర్, సెంట్రల్ ఏసీలైన్, విద్యుత్తు, నీటిపైప్‌లు, క్యాన్సర్ విభాగానికి రేడియేషన్ థెరపీ కోసం ప్రత్యేక బంకర్ల నిర్మాణం, ఆపరేషన్ థియేటర్ల నిర్మాణం అందులోని అన్ని అనగా ఆక్సిజన్, ఫైర్, ఏసీ, విద్యుత్తు, నీరు సరఫరాకు సంబంధించిన అనుసంధాన పనులు జరుగుతున్నాయి. అయితే.. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణ పనులపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు నోడల్ అధికారి, ఎంజీఎం ఇంఛార్జి సూపరింటెండెంట్ డా. కిషోర్‌కుమార్ తెలిపారు.అయితే.. ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని 59 ఎకరాల్లో 24 అంతస్తుల్లో నిర్మిస్తుండగా.. 12 అంతస్తుల్లో 34 వైద్యవిభాగాల ఓపీ, ఐపీ సేవల కోసం వినియోగించుకునేందుకు అనుగుణంగా నిర్మిస్తున్నారు. కాగా.. ఈ ఆస్పత్రిలో ఏకంగా.. 2208 పడకలు, 500 మంది డాక్టర్లు, 1000 మంది స్టాఫ్ నర్సులు, మరో 1000 మంది పారా మెడికల్ వైద్య సిబ్బంది సేవలందించేలా సదుపాయాలు కల్పిస్తున్నారు.ఇక.. మిగిలిన అంతస్తుల్లో డాక్టర్ల సమావేశ మందిరం, పీజీ విద్యార్థుల తరగతి గదులు, గ్రంథాలయం, ల్యాబ్‌లు, ఇలా అన్నిరకాల సదుపాయాలు కల్పించనున్నారు. ఈ మేరకు.. అన్ని పనులు శరవేగంగా సాగుతున్నాయి.కాగా.. భవన నిర్మాణం, సర్వీసుల కోసం రూ.884 కోట్లు ఖర్చు చేస్తుండగా.. రూ.107 కోట్లతో వైద్యపరికరాలు కొనుగోలు చేస్తున్నారు. ఇక.. మిగతా పనులకు రూ.125 కోట్లు ఖర్చు పెట్టనున్నారు. మొత్తంగా.. రూ.1,116 కోట్లతో ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తున్నారు. కాగా.. ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అందుబాటులోకి వస్తే.. వరంగల్ జిల్లా ప్రజలకు వైద్యానికి ఎలాంటి లోటు లేకుండా ఉంటుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# రోడెక్కుతున్న పల్లీల రైతులు

మహబూబ్ నగర్, ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, వికారాబాద్ ఇలా తెలంగాణవ్యాప్తంగా వేరుశనగ రైతులు రోడ్డెక్కుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండిచిన పంటకు గిట్టుబాటుధర కల్పించాలంటూ ఆగ్రహంతో రగిలిపోతున్నారు. కేవలం రెండు రోజుల్లోనే క్వింటా ధర ఏకంగా మూడువేలు తగ్గిపోవడంతో నష్టాలు తప్పవంటూ ఆందోళన చెందుతున్నారు. తెలంగాణాలో వేరుశనగ పంటపై ఆధారపడ్డ రైతులు ఎక్కువగానే ఉన్నారు. అయితే ఇప్పుడు ఈ రైతులకు పెట్టిన పెట్టుబడి తిరిగి వెనక్కు రావడం అటుంచితే నిండా అప్పుల్లో మునిగిపోయే దుస్దితి ఏర్పడింది.తాజాగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో క్వింటా వేరుశనగ ధర ఏడువేల రూపాయల నుంచి ఏకంగా రెండు రోజుల్లో నాలుగువేలకు పడిపోయింది. ఇదేమని ప్రశ్నించేందుకు వెళ్లిన రైతులకు అధికారుల నుంచి బెదిరింపులు ఎదురవ్వడంతో రెచ్చిపోయారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ ను చొక్కా చిరిగేలా కొట్టారు. వికారాబాద్ జిల్లాలో సైతం వందలాదిగా రోడ్డెక్కిన పల్లీ రైతులు, గిట్టుబాటు ధర కల్పించాలంటూ ఆందోళనలు చేశారు. రైతులు ఇంతలా రోడ్డెక్కడానికి ప్రధాన కారణం లాభాలు పక్కన పెట్టి కనీసం గిట్టుబాటు ధరకూడా రాకపోవడమే.గతంలో 500 రూపాయలు ఉండే ఎరువుల బస్తా ఇప్పుడు 1800 రూపాయలు పలుకుతోంది. విత్తానాల ఖర్చు పెరిగిపోయింది. పురుగు మందుల ధరలు సరేసరి. కూలీల ఖర్చులు సైతం భారంగా మారాయి. ఇలా పెరిగిన ధరలను భరించి, ఆరుగాలం శ్రమించి, వేరుశనగ సాగు చేస్తే ఏకంగా రెండు రోజుల్లో క్వింటాకు మూడువేల రూపాయలు అమాంతం పతనమవ్వడంతో రైతులు తట్టుకోలేకపోతున్నారు. తెల్లవారుజామున మూడు గంటలకు జోరున మంచుకురుస్తున్నా పల్లీలు కోసేందుకు వెళ్లి, రోజంతా పొలంలో శ్రమించి, మార్కెట్‌కు తీసుకొస్తున్నామనారు. ఇక్కడకు వచ్చిన తర్వాత మార్కెట్ కమిటీ, మిల్లర్లు కుమ్మక్కై ధరలు తగ్గిస్తున్నారని తెలంగాణలో వేరుశనగ రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే అధిక వడ్డీలతో బయట అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టాం, ఇప్పుడు కనీసం పెట్టిన పెట్టుబడి కూడా వెనక్కు రాకపోతే ఎలా బతకాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తెలంగాణా వేరుశనగ రైతన్న.అయితే దీనిపై మార్కెట్ కమిటీ మరోలా స్పందిస్తోంది. వాతావరణ పరిస్థితులు కారణంగా ఈ



ఏడాది వేరుశనగ పంటలో ఆశించిన స్థాయిలో నాణ్యత లేదు. పంట నాణ్యత లేకపోవడం వల్లనే ధరలు అమాంతం పడిపోయాయి. ఇదే విషయం రైతులకు వివరించే ప్రయత్నం చేస్తున్నామంటున్నారు. మా పంటకు నాణ్యత లేకపోతే రెండు రోజుల క్రితం క్వింటా ఏడువేల రూపాయలకుపైగా ఎందుకు ధర పలికింది. ఇప్పుడు కేవలం రెండు రోజుల్లోనే ఎందుకు ఇంతలా పతనమైంది. ఇందంతా మార్కెట్ కమిటీ అధికారులు చేస్తున్న కుట్ర, కావాలనే రైతులను మంచుతున్నారంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా తెలంగాణ వ్యాప్తంగా వేరుశనగ రైతల పరిస్థితి దయనీయంగా మారింది. పంటలకు కనీసం గిట్టుబాటుధర కల్పిస్తామంటూ ప్రకటనలు చేసే ప్రభుత్వాలు, పల్లీ రైతలను ఆదుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఇలాగే వదిలిస్తే గతంలో పత్తి రైతుల ఆత్మహత్యల తరహాలో పల్లీ రైతుల ఆత్మహత్యలు తప్పవంటూ హెచ్చరిస్తున్నారు రైతులు. తెలంగాణ ప్రభుత్వం జోక్యం చేసుకుని వెంటనే రైతులకు న్యాయం చేయాలనే డి?మాండ్ చేస్తున్నారు.

# కుటుంబ సర్వే, ఎస్సీ వర్గీకరణపై లిస్ట్ రెడీ

హైదరాబాద్, ఫిబ్రవరి 1, (న్యూస్ పల్స్)

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో పాటు ఎస్సీ వర్గీకరణ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈ అంశాలకు సంబంధించిన నివేదికలు రాబోతున్నాయని చెప్పారు. ఈ రెండు అంశాలపై శాసనసభలో చర్చిస్తామని ప్రకటన చేశారు.రాష్ట్రంలో విజయవంతంగా పూర్తి చేసిన కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024) తో పాటు ఎస్సీ వర్గీకరణ అంశంపై శాసనసభలో చర్చకు పెట్టనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం మొగిలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ రెండు అంశాలపై కీలక ప్రకటన చేశారు.ఫిబ్రవరి 2 వ తేదీన కుల గణన నివేదిక రాబోతోందని రేవంత్ రెడ్డి చెప్పారు. అలాగే ఎస్సీ వర్గీకరణపై నియమించిన ఏకసభ్య జ్యుడీషియల్ కమిషన్ కూడా నివేదిక ఇవ్వబోతోందని పేర్కొన్నారు. ఈ రెండు అంశాలపై శాసనసభలో చర్చిస్తామని స్పష్టం చేశారు.బ్రిటిషర్ల కాలంలో జరిగిన కులగణన ఆ తర్వాత జరగలేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఎంత మంది ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు మారినా వెనుకబడిన తరగతుల వారి లెక్కలు తేల్చలేదని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో తమ ప్రభుత్వం ఇంటింటికి వెళ్లి బీసీల లెక్కలు తేల్చిందని పేర్కొన్నారు.తెలంగాణ వ్యాప్తంగా గతేడాది నవంబర్ లో సమగ్ర కుటుంబ సర్వేను చేపట్టిన సంగతి తెలిసిందే. నవంబర్ 8వ తేదీ వరకు కుటుంబాలను గుర్తించి గృహాలకు స్టిక్కర్లు అంటించారు. అనంతరం ఇంటింటి సర్వే చేపట్టారు. ఓ వైపు సర్వే కొనసాగుతుండగానే మరో వైపు సేకరించిన సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో డేటాను ఎంట్రీ పూర్తి చేస్తూ వచ్చారు.ఇక డేటా ఎంట్రీలో



ఎలాంటి తప్పులు దొర్లకుండా తగ్గిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేస్తూ వచ్చింది. ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వొద్దని సూచించింది. క్షేత్రస్థాయిలో ఎంపీడీవోలు, తహసీల్దార్లతో పాటు ఇతర అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశారు. సర్వే వివరాలు బయటకు వెళ్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టింది.జిల్లాల నుంచి వచ్చిన వివరాలను క్రోడీకరించి? ముసాయిదాను సిద్ధం చేసే పనిలో ప్రభుత్వం ఉంది. ఇది కూడా పూర్తి కావొచ్చినట్లు అధికారులు తాజాగా తెలిపారు. ఫిబ్రవరి 2వ తేదీలోగా కేబినెట్ సబ్ కమిటీ కి ఈ ముసాయిదా అందనుంది. ఆ తర్వాత ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా తాజాగా ప్రకటన చేశారు.మరోవైపు ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్ వేదికగా భారీ కార్యక్రమాన్ని చేపట్టేందుకు కూడా తేదీని ఖరారు చేశారు. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతున్నారు

# రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం !







కడప, ఫిబ్రవరి 1(భారత శక్తి ) : అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీతో పాటు పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు శనివారం గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి కడప విమానాశ్రయానికి మధ్యాహ్నం 12.22 గంటలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.కడప విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్,ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్.

వరదరాజుల రెడ్డి, ఇంఛార్జి కడప ఆర్డీఓ సాయిశ్రీ, కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు, టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నేతలు గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, ఎన్. రాఘవరెడ్డి, ఆసం రఘురామి రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆప్యాయంగా అందరిని పేరుపేరున పలకరించి అన్నమయ్య లోని సంబేపల్లి కి మధ్యాహ్నం 12.30 గంటలకు హెలికాప్టర్ లో బయలుదేరి వెళ్లారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి: రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి.





భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 01: రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ, ఈ నెల 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించనున్న జిల్లాలలో పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియలో భాగంగా ఈనెల మూడవ తేదీ నుంచి నోటిఫికేషన్ అమలులోకి వస్తుందని తెలిపారు. 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 3 వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసే వరకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని. ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలాన్నారు. అధికారులు అంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్టీవో రత్నకళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ముందే చెప్పిన 'కలాం నిఘా"



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో షేక్ అహ్మద్ , ఫిబ్రవరి 01: ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పోటీ చేయనున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ అధికారికంగా ప్రకటించారు. బిజెపి అభ్యర్థిగా అంజిరెడ్డి పేరు ప్రకటించగా కాంగ్రెస్ నుంచి నరేందర్ రెడ్డి పోటీ ఎదుర్కోనున్నారు. అయితే టిఆర్ఎస్ నుంచి సర్దార్ రవీందర్ సింగ్ పేరు వినిపి స్తోంది. కానీ అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. అయితే కాంగ్రెస్ అభ్యర్థిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పేరు ఉంటుందని,ముందే ప్రకటించింది.కాంగ్రెస్ అభ్యర్థిగా కొన్నాళ్ల నుంచి ఎవరు ఉంటారని అని పార్టీ నాయకులు తీవ్రంగా చర్చించుకున్నారు. అయితే గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీగా పనిచేసిన జీవన్ రెడ్డి మరోసారి పోటీ చేస్తారని అన్నారు. కానీ జీవన్ రెడ్డి బరిలో లేరని పార్టీకి చెందిన కొందరు ముఖ్య నాయకులు ప్రకటించారు. దీంతో ప్రసన్న కుమార్ వంటి వారి పేర్లు కూడా వినిపించాయి. మరికొందరు కాంగ్రెస్ తరపున పోటీ చేయడానికి దరఖాస్తు చేసుకున్నారు. కానీ అన్నిటిని పరిశీలించిన తర్వాత చివరగా నరేందర్ రెడ్డి పేరును అధికారికంగా ప్రకటించారు. అల్ఫోర్స్ విద్యా సంస్థలను నెలకొల్పి ఉత్తర తెలంగాణలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉంటే గెలిచే అవకాశం ఉందని పార్టీ అధిష్టానం భావించింది. మరోవైపు నరేందర్ రెడ్డి ఎప్పటినుంచో కాంగ్రెస్కు అండదండగా ఉంటూ వస్తు న్నారు. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులను కలిసిన నరేందర్ రెడ్డికి ఎంపీ టికెట్ ఇస్తారని అనుకున్నారు. కానీ ఆ తర్వాత వెల్లి చాలా రాజేందర్ కు టికెట్ ఇచ్చారు. అయితే ఇప్పుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో ఆయన బరిలో ఉంటే కచ్చితంగా విజయం సాధిస్తారని నమ్ముతున్నా రు. ఇప్పటికే విద్యారంగం లో ఎన్నో విజయాలు సాధించిన ఆయన ఇప్పుడు కూడా పట్టభద్రుల మద్దతును పొందుతారని చర్చించుకుంటున్నారు. అయితే బిజెపి తరఫున పోటీ చేసే అంజిరెడ్డి నుంచి ఎలాంటి పోటీ ఉంటుందో నని,అంటున్నారు. మరోవైపు బీఆర్ఎస్ నుంచి కూడా బలమైన అభ్యర్థిని ప్రకటిస్తే తీవ్రంగా పోటీ ఉండే అవకాశం ఉంటుందని చర్చించు కుంటున్నారు. వీరితోపాటు కొందరు స్వతంత్రులు విద్యావంతులు కూడా బరిలో నిలుచున్నారు. ఈ నేపథ్యంలో నరేందర్ రెడ్డి ఎలాంటి విజయం సాధిస్తారో చూడాలి..మరి!

# హిందూపురంలో క్యాంపు రాజకీయాలు

అనంతపురం,రాష్ట్రంలో హిందూపురం నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం. టిడిపి ఆవిర్భావం తర్వాత ఆ పార్టీకి అంతా ఏకపక్షమే. అందుకే మరోసారి తన మార్కును చూపించాలని ఎమ్మెల్యే బాలకృష్ణ భావిస్తున్నారు,ఏపీలో ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా జరగనున్నాయి. క్యాంపు రాజకీయాలకు తెర లేవనుంది. మున్సిపాలిటీలతో పాటు నగరపాలక సంస్థలకు సంబంధించి చైర్మన్లు, వైస్ చైర్మన్ ల ఎంపిక జరగనున్న సంగతి తెలిసిందే. వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్న పాలకవర్గాల నియామకానికి ఎలక్షన్ కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో చాలా మున్సిపాలిటీలకు సంబంధించి క్యాంపు రాజకీయాలు ప్రారంభమయ్యాయి. తాజాగా హిందూపురం నియోజకవర్గంలో అదే పరిస్థితి నెలకొంది. హిందూపురం మున్సిపాలిటీకి గత కొంతకాలంగా చైర్పర్సన్ లేరు. అధికారులే మున్సిపాలిటీని నడుపుతూ వచ్చారు. అయితే ఇక్కడ చైర్పర్సన్ ఎన్నికకు ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ఇక్కడ వైసీపీకి మెజారిటీ ఉంది. ఈ ఎన్నికలకు ముందు..

# అపరిశుభ్ర హోటళ్లకు జరిమానాలు విధించిన బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజారెడ్డి



భారతశక్తి ప్రతినిధి, వరంగల్, ఫిబ్రవరి 01:హనుమకొండ జిల్లాలో అపరిశుభ్ర హోటల్స్ నిర్వహిస్తున్న నిర్వాహకులకు అరవై వేల రూపాయల పెనాల్టీని వరంగల్ బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్. రాజారెడ్డి విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమకొండ కే.యూ.సి రెండవ గేటు సమీపంలో గల కనకయ్య హోటల్,రెడ్డి హోటల్స్ నిర్వాహకులు సరియైన హైజీన్ పద్ధతులు పాటించడం లేదని ఫిర్యాదులు అందాయని,ఈ నేపథ్యంలో శనివారం ఆకస్మికంగా అట్టి హోటల్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని, వంట గది మూత్రశాలల నిర్వహణ సరిగా లేదని వర్కర్ లకు పి.పి.ఈ కిట్లు లేవని,ఫైర్ సేఫ్టీ లేదని,హోటల్ ఆవరణ అపరిశుభ్రతతో ఉందని,డ్రైన్ ఔట్ లెట్ సరిగా లేదని జాలీ అమర్చలేదని,హోటల్ వ్యర్థాలు నేరుగా డ్రైన్ లోకి వదలడం తదితర కారణాలను గుర్తించడం జరిగిందని, నిబంధనల ఉల్లంఘనల దృష్ట్యా కమిషనర్ ఆదేశాల మేరకు కనకయ్య హోటల్ కు యాభై వేలు,రెడ్డి హోటల్ కు పది వేలు పెనాల్టీ విధించడం జరిగిందన్నారు.నగర పరిధి లోని హోటల్ నిర్వాహకులు ఆరోగ్యకర వాతావరణంలో హోటల్స్ నిర్వహించాలని లేనిచో నిబంధనల మేరకు జరిమానాలు విధింపుతో పాటు సీజ్ చేసే అధికారం బల్దియాకు ఉందని సి.ఎం. హెచ్.ఓ డాక్టర్ రాజారెడ్డి హెచ్చరించారు.ఈ తనిఖీల కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ నరేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు గోల్కొండ శ్రీను,అనిల్,సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాంబవవారసులం గ్రూపు ఆర్థిక చేయూత

**-ప్రమాదవశాత్తు చనిపోయిన కొలికపోగు సోమయ్య కుటుంబానికి 75 వేలు ఆర్థిక సహాయం**

**-ఎందరికో సహాయం చేస్తూ మానవత్వం చాటుకుంటున్న "జాంబవవాసులం" గ్రూప్**



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ),ఫిబ్రవరి 1 : ఆపదలో ఉన్నవారికి మేమున్నామంటూ సాయం చేస్తూ ఎందరికో బాసటగా నిలుస్తున్న జాంబవవారసులం గ్రూపు. ప్రమాదవశాత్తు మరణించిన సోమయ్య కుటుంబానికి శనివారం జాంబవ వారసులం గ్రూపు సభ్యులు తమ గ్రూపు సభ్యులు ద్వారా సేకరించిన 75 వేల రూపాయలను అందజేశారు. వివరాల్లోకెళితే... ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన కొలికపోగు సోమయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించటం జరిగింది. అతనికి భార్య, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. సోమయ్య జాంబవవారసులం గ్రూపులో సభ్యుడుగా ఉండటంతో ఆ గ్రూపులోని సభ్యులు అందరూ కలిసి తలా కొంత జమచేయగా వచ్చిన 75,000 రూపాయలను కల్లూరు లోని యూనియన్ బ్యాంక్ లో సోమయ్య కూతురు కొలికపోగు శ్రీతపస్వి పేరు మీద ఫిక్సడ్ డిపాజిట్ చేయటం జరిగింది. అట్టి బాండ్ పేపర్ ను శనివారం ఖమ్మంలోని సంఘ కార్యాలయంలో తహశీల్దార్ కోట రవికుమార్ చేతులమీదుగా సోమయ్య కుటుంబసభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమయ్య కుటుంబ సభ్యులతో పాటు బొజ్జ గంగన్న, పేరెల్లి శ్రీను, కిన్నెర వెంకటేశ్వర్లు, తోటపల్లి జీవన్, కంచర్ల కర్నాకర్, కనకం సైదులు, మరికంటి కన్నారావు, కేదాస్ కృష్ణ, పెనుగూరి కోటేశ్వరరావు, ఆరెంపుల అంబేద్కర్, నెమలి కిషోర్, గురిజాల నరేష్, దాసరి చంద్రశేఖర్, తోళ్ల శ్రీను, పరిమల రాము, కోట జగదీష్, కాంపాటి ప్రభుదాస్, బాలమర్తి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదు సమగ్రంగా ఉండాలి: జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య

**డిజిటల్ క్రాఫ్ట్ బుకింగ్ విధానాన్ని పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు**



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 01:పంట నమోదు సమగ్రంగా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య అన్నారు. రఘునాథపాలెం మండలం వి వెంకటాయపాలెం క్లస్టర్ గణేశ్వరం గ్రామంలో శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య డిజిటల్ క్రాఫ్ట్ బుకింగ్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామస్థాయిలో, క్లస్టర్ స్థాయిలో పంటల నమోదు సమగ్రంగా ఉండాలని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రైతులు పండించిన పంటలు విక్రయాలకు ఈ పంట నమోదు కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ప్రత్యేక యాప్ ద్వారా డిజిటల్ క్రాప్ నమోదు ఎలా నమోదు చేస్తుందన్నది పరిశీలించారు. అనంతరం రైతులు సాగు చేసిన పెసర, మొక్కజొన్న పంటలను ఆయన ఏఈఓ శిరిణ్మయితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. మొక్కజొన్న పై కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో టెక్నికల్ పవన్, ప్రత్యూష, ఏఈవో శిరిణ్మయి, రైతులు పాల్గొన్నారు.



భారత శక్తి క్యాలెండర్ను ఆవిష్కరించిన అనంతపురం జిల్లా ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు శ్రీ పయ్యావుల ప్రవీణ్, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు శ్రీ కటారు రామచంద్రారెడ్డి, జిల్లా ఈసీ సభ్యులు బిల్లే హక్కులప్ప ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

సిరిసిల్ల కలెక్టరేట్, ఫిబ్రవరి 1: జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించా రు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సోమవారం సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఆయా శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జనరల్, వొకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2వ తేది నుంచి 22వ తేదీ వరకు నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇంటర్ పరీక్షలు మార్చి 5 నుంచి 25 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఫస్టియర్ విద్యార్థులు 5065 సెకండ్ ఇయర్ విద్యార్థులు 4245 మొత్తం 9310 మంది పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో మొత్తం 16 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సెంటర్లలో మాస్ కాపీయింగ్, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారికి ధైర్యం చెప్పాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను సరిగా సీల్‌చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు.

# హమారా సహారా యూత్ ఆధ్వర్యంలో రక్తదానం చేయండి, నిండు కాదని కాపాడండి: అయూబ్ అహ్మద్

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 01: నిర్మల్ జిల్లా బైంసా పట్టణములోని దత్తాసాయి హాస్పిటల్ లో డెలివరీ కొరకు రక్తం తక్కువ ఉందని డాక్టర్ వర్షా కుటుంబ సభ్యులతో అనడంతో కుటుంబ సభ్యులు హమారా సహారా యూత్ ప్రెసిడెంట్ అయూబ్ అహ్మద్ కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. వెంటనే రెగ్యులర్ డోనర్ అబ్రెజ్ అహ్మద్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారికి కాల్ చేస్తే వెంటనే అబ్రెజ్ అహ్మద్ జీవందాన్ బ్లడ్ బ్యాంక్ కెళ్లి తన అమూల్యమైన రక్తం ఇచ్చి ఒక నిండు ప్రాణాన్ని కాపాడారు. కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అయ్యూబ్ మహమ్మద్ మాట్లాడుతూ యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమారా సహారా యూత్ సభ్యులు ఆయుబ్ అహ్మద్,మీర్ వాజీద్ అలీ,తాంజేద్ కాషిఫ్, వడేకర్



లక్ష్మణ్,సయ్యద్ అమ్జద్ ఉన్నారు.

# భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు అవగాహన



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 01: నిర్మల్ సోఫినగర్ కేజీబీవిలో విద్యార్థులకు బాల్య వివాహాలు, గుడ్ టచ్- బ్యాడ్ టచ్, బాలల హక్కులు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 45 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బాలశక్తీ కార్యక్రమాన్ని భాగస్వామ్యం చేస్తూ, విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు, బాల్య వివాహ నిర్మూలన చట్టం-2006, వివిధ హెల్ప్ లైన్ నెంబర్లు 100, 1098 ,181, 1930, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులంతా అన్ని అంశాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ మురళి, జిసిడిఓ సలోమి కరుణ ,కేజీబీవీ ఎస్ఓ సుజాత, మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ జ్యోతి, మౌనిక లు, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తుడా లేఔట్లలో అన్ని సౌకర్యాలు కల్పించండి: తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య



తిరుపతి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 01, భారత శక్తి: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యలో ఏర్పాటు లేఔట్లలో ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తుడా ఆధ్వర్యంలో సూరప్పకశం, నగరి వద్ద ఏర్పాటు చేసిన లేఔట్లను, నగరి, రేణిగుంటలలోని పార్కులను శుక్రవారం ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలిసి ఉపాధ్యక్షులు పరిశీలించారు.

ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడా లేఅవుట్లలో ప్రజలకు అవసరమైన రోడ్లు, విద్యుత్, నీటి సౌకర్యం పక్కాగా ఉండేలా చూడాలని అన్నారు. అలాగే లేఅవుట్లలో ఉన్న మొక్కలు తొలగించి బాగా ఉండేలా చూడాలని అన్నారు.

నగరి లోని లేఔట్ చుట్టూ ప్రహరీ గోడ, రోడ్డు పక్కన లేఔట్ తెలిసేలా ఆర్చిని ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్కుల్లో ఎండిన మొక్కలు తొలగించి, నూతనంగా మొక్కలు నాటాలని అన్నారు. పార్కులను సుందరీకరణ చేసి, మొక్కలు ఎండి పోకుండా నీరు పెట్టాలని అధికారులను ఆదేశించారు. రేణిగుంట లోని పార్కు సుందరీకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, సిపిఓ దేవికుమారి, డి.ఈ.భాష, ఉద్యానవన శాఖ అధికారి మాలతి, సర్వేయర్ దేవానంద్, తదితరులు ఉన్నారు.

# ప్రజలను నిరాశపరిచిన బడ్జెట్: సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి

## -కేంద్ర మంత్రిగా బండి సంజయ్ విఫలం

కరీంనగర్, జనవరి 1(భారత శక్తి):కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ప్రజానీకాన్ని నిరాశపరచిందని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.అంకెల గారడితో రంకెలు చూపించి ఆశల పల్లకిలో ఊరేగించి బడ్జెట్ పెంచి చూపించినప్పటికీ లక్షల కోట్ల వడ్డీ చెల్లింపులకు చూపడం దిగజారిన దేశ ఆర్థిక పరిస్థితికి నిదర్శనమని విమర్శించారు. ఆదాయ పన్నులు 12 లక్షల వరకు మినహాయింపు అనడం మధ్యతరగతి ప్రజలను వేతన జీవులను మభ్యపెట్టడానికేనని, 4 లక్షలు ఆదాయం దాటితే ఐదు శాతం వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. కష్టజీవులకు ఈ బడ్జెట్ తో ఒరిగిందేమీ లేదని పెట్రోల్, డీజిల్ ధరలపై జీఎస్టి విధించకుండా కేంద్ర ప్రభుత్వం దోచుకుంటుందని,వ్యవసాయం,విద్యా,వైద్యం కి అధిక నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, పారిశ్రామికవేత్తలకు, సంపన్నులకు కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్రం ఉందని, ఈ బడ్జెట్ దేశ ప్రజలను తీవ్రంగా నిరాశ పరిచిందన్నారు. కరీంనగర్ జిల్లా అభివృద్ధికి ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిధులు కేటాయించుకోలేకపోవడంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పూర్తిగా విఫలం చెందాడని, కోట్ల రూపాయలు నిధులు ఆశించిన జిల్లా ప్రజలకు బడ్జెట్




ఆశాభంగం కలిగిందని వెంకటస్వామి తెలిపారు.

# జిల్లాకు మొండి చేయి చూపిన కేంద్ర బడ్జెట్ : సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 01: కేంద్ర బడ్జెట్లో కామారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం మరోసారి మొండి చేయి చూపింది. శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన రూ:50,65,345 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లో జిల్లాకు చిల్లిగవ్వ కూడా కేటాయించకపోవడం చూస్తుంటే జిల్లా అభివృద్ధి పట్ల బిజెపి పార్టీకి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందని అన్నారు.బీహార్ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధిక నిధులు ఆ రాష్ట్రానికే కేటాయించారన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించి బిజెపి పార్టీకి ఒక ఎమ్మెల్యే ని గెలిపించి ఇచ్చిన కామారెడ్డిని మాత్రం విస్మరించారని ఇది కామారెడ్డి ప్రజలను అవమానించడమేనని ఆయన అన్నారు. అలాగే మధ్యతరగతి జీవులకు ఉపశమనం కలిగించే ఇన్కమ్ టాక్స్ లిమిట్స్ ని 15




లక్షలకు పెంచాల్సి ఉండేదని కామారెడ్డి ప్రజలకు అత్యవసరమైన రెండు రైల్వే గేట్ల వద్ద నిర్మాణానికి నిధులు అత్యవసరమని గుర్తించాల్సి ఉందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కామారెడ్డి జిల్లా బిజెపి పార్టీ నాయకత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

# పేదలకు నిరాశ మిగిల్చిన బడ్జెట్ : బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజ

కరీంనగర్, జనవరి 1(భారత శక్తి):కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ శనివారం ప్రవేశపెట్టిన పేదలకు మొండి చూపి నిరాశ మిగిల్చిందని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ ఆరోపించారు.ఎంపి ప్రతిపాదించిన కరీంనగర్-హసన్ పర్తి రైల్వే లైన్ ప్రస్తావనే లేదని, కాకినాడ పోర్టు అక్కడి నుండి చైనాకు గ్రానైట్ రవాణా ద్వారా ఆదాయం వచ్చే కరీంనగర్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ కూడ గాలికి వదిలేశారు.తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి విద్యా వైద్య ఇన్స్టిట్యూట్స్ కానీ సైనిక్ స్కూల్స్ గురించి కానీ ఎక్కడ ఈ బడ్జెట్ లో చెప్పలేదు. పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నవోదయ విద్యాలయాలు కేటాయింపు జరుగలేదు.మంత్రిగా బండి సంజయ్ కరీంనగర్ కు నిధులు తీసుకు రావడంలో విఫలం చెందాడు. బిఆర్ఎస్ పార్టీ ఎంపిలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎంపి లు ఉన్నప్పుడు తెలంగాణ రావలసిన నిధుల కోసం పోరాటం చేసిన చరిత్ర తెలంగాణ ప్రజలకు తెలుసని,కేంద్ర ప్రభుత్వాన్ని బెదిరించే రాష్ట్రాలకు మాత్రమే అధిక నిధులు ఇస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి బడే బాయ్ అని కలివిడిగా ఉన్న కూడ మన తెలంగాణ రాష్ట్రాన్ని పట్టించుకోవడం లేదని, గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో కూడ విఫలం చెందిందని ఆరోపించారు.

# సుందరమయంగా కలెక్టరేట్ ఆవరణ

## -గ్రీనరీ పెంపు, గార్డెనింగ్ తో సరికొత్త రూపును సంతరించుకున్న కలెక్టరేట్

## -జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో కలెక్టరేట్ లో పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 01:ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పచ్చదనం పెంపుకు చర్యలు తీసుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా గార్డెనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక శ్రద్ధతో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటులో భాగంగా పూలు, అలంకరణ, వివిధ రకాల మొక్కలను నాటడం జరిగింది. కలెక్టరేట్ లోని ఫౌంటెన్ చుట్టూ, ఆవరణ చుట్టూరా అలంకరణ మొక్కలను నాటడంతో పాటు పూల మొక్కలను కుండీలలో కార్యాలయం ముందు భాగంలో ఉంచడం జరిగింది. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద ఏర్పాటు చేసిన గార్డెనింగ్ లో, పూల కుండీలలో కలెక్టరేట్ కు వచ్చే సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచేలా పోయిన్సెట్టియా రెడ్, మినీ ఇగ్సొర, టోపియరీ - ఫికస్ బ్లాక్, అరెకా పామ్, సైకస్, పెన్సిల్ పెయిన్, హేలికోనియా ఆరంజ్, కోలియస్ రెడ్, బ్లాకు ఏరాంతమం, దేనేలియ వేరిగేటేడ్, ట్యూబ్ రోజ్ -డబల్ ఫ్లవర్, ట్యూబ్ రోజ్ సింగిల్ ఫ్లవర్, లెమన్ గ్రాస్, క్రీపర్, ఆగ్లోనియ, చైనా బాక్స్, క్రైసాంతిమం, హైబ్రిడ్ రోజ్, రాయల్ పామ్, గోల్డెన్ దురంత, రాదర్ మాచెర వంటి రకాల దాదాపు 12 వేలకు పైగా మొక్కలను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్ భవనం మధ్యలో అందమైన ఆకృతిలో పచ్చిక పూల మొక్కలను ఫౌంటేన్ చుట్టూ అద్భుతంగా నాటడం జరిగింది. ఈ గార్డెన్ తో జిల్లా కలెక్టరేట్ సరికొత్త రూపును సంతరించుకుంది. సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద గార్డెనింగ్ తో పాటు కలెక్టర్ ఛాంబర్ ప్రక్కన, ప్రవేశం దగ్గర, కార్యాలయాల వద్ద కుండీలలో మొక్కలను అధికారులు ఏర్పాటు చేశారు.

# ఆపరేషన్ స్మైల్ ద్వారా 161 చిన్నారులకు విముక్తి:వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)ఫిబ్రవరి01:ఆపరేషన్ స్మైల్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న 161 చిన్నరులకు విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. గత నెల జనవరి మొదటి తారీఖు నుండి నెలాకరు వరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్, కార్మిక శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో బాల కార్మికులు, బడి మానేసిన 161 మంది బాలబాలికలను గుర్తించి వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించడం జరిగింది.ఇందులో 137 మంది బాలలు, 24మంది బాలికలు వున్నారు. బాలల సంరక్షణ గృహానికి తరలించిన వారిలో తెలంగాణకు చెందిన 92, ఇతర రాష్ట్రాలకు 69మంది చిన్నారులు ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. ఈ తనిఖీల్లో చిన్నారులచే పనులు చేయించుకుంటున్నా ఏడుగురు షాపు యజమానులపై కేసులు ఏడు కేసులు నమోదు కాబడ్డాయి. అలాగే ఈ తనిఖీల్లో ఉత్తరప్రదేశ్ చెందిన బాలికను దర్పణ్ యాప్ ద్వారా గుర్తించి బాలికను తల్లిదండ్రులకు అప్పగించదమైనదని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ తనిఖీలు కొనసాగుతాయని. ఎవరైనా చిన్నారులతో వెట్టి చాకిరీ చేయించుకునే యాజమానుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై బాలల న్యాయ చట్టం అనుసరించి చిన్నారులను పనిలో పెట్టుకున్న యాజమాన్యంకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, 50వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

# రైతుల ఖాతాల్లో 'భరోసా' నిధులు

కరీంనగర్ ఫిబ్రవరి 1నాలుగు పథకాల అమలుకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని 15 మండలాల్లోని 15 గ్రామాల్లో లాంఛనంగా ఎంపిక చేసిన రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేసింది. ఆయా గ్రామాల్లోని 14,226 మంది రైతులకు చెందిన 26,600 ఎకరాల సాగు భూమికిగాను 15.96 కోట్ల రూపాయలను భరోసా సాయంగా వారి ఖాతాల్లో జమ చేసింది. సోమవారం రైతుల ఖాతాల్లోకి ఈ నిధులు వచ్చాయి.

జిల్లాలో సాగులో లేని భూమి 5,357 ఎకరాలు

జిల్లావ్యాప్తంగా పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేసిన మేరకు వాటిలో 3,63,817 ఎకరాల భూమి ఉంది. ఇటీవల నిర్వహించిన గ్రామసభల్లో 5,357 ఎకరాల భూమి సాగులో లేకుండా ఇతర అవసరాలకు వినియోగిస్తున్న భూమిగా గుర్తించారు. ఈ భూమిని మినహాయించి మిగతా భూమికి రైతు భరోసా సాయం అందించాల్సి ఉన్నది. 2023-24 యాసంగి సీజన్లో 1,90,826 మంది రైతులకు 177.61 కోట్ల రూపాయలు పెట్టుబడి సాయంగా అందించారు. ఆ సీజన్లో ఎకరాకు ఐదు వేల చొప్పున రైతుబంధు పథకం అమలు చేశారు. ఐదు వేల రూపాయల చొప్పున జిల్లా రైతులకు అందిన మొత్తాన్ని పరిగణలోకి తీసుకుంటే 3,55,230 ఎకరాలకు పెట్టుబడి సాయం అందింది. గ్రామసభల్లో నిర్వహించిన సర్వేలో ఎన్ని ఎకరాల సాగు భూమి వ్యవసాయేతర అవసరాలకు వినియోగిస్తున్నారో అధికారికంగా ప్రకటించలేదు.

స్పష్టత ఇవ్వని ప్రభుత్వం

ఎంత మంది రైతులకు ఎకరాకు ఆరు వేల చొప్పున ఎన్ని ఎకరాలకు రైతుభరోసా సాయం అందిస్తారో ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. పథకం జనవరి 26న ప్రారంభించిన నేపథ్యంలో జిల్లాలోని మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని ఆ గ్రామాల్లో 14,226 మంది రైతులకు మాత్రమే సాయం అందించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 207 రెవెన్యూ గ్రామాల రైతులకు ఇంకా ఈ సహాయాన్ని అందించాల్సి ఉన్నది. గతంలో ఎకరంతో మొదలుపెట్టి రోజుకు ఒక ఎకరాన్ని పెంచుతూ వారంరోజులపాటు ఆయా విస్తీర్ణంలో సాగు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో రైతుబంధు పెట్టుబడి సాయాన్ని జమచేస్తూ వచ్చారు. ఇప్పుడు ఏ రకంగా ఎన్నిరోజుల్లో నిధులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయో వ్యవసాయశాఖ అధికారులుగానీ జిల్లా ఉన్నతాధికారులుగాని ప్రకటించలేదు.

రైతుబంధు పథకం 2018 వానాకాలం సీజన్లో ప్రారంభం కాగా 2023-24 యాసంగి వరకు 12 విడతలుగా జిల్లా రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించారు. ఈ 12 విడుతల్లో జిల్లా రైతులు 1,913 కోట్ల రూపాయల లబ్ధి పొందారు. ఈ సీజన్ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకంగా పేరును మార్చి ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందించడానికి నిర్ణయించి ంది.

# బడ్జెట్ పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలి: కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి



కరీంనగర్, జనవరి 1(భారత శక్తి):కేంద్ర బడ్జెట్ పేద, మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారుల, యువ పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన బడ్జెట్ అని, మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరమని, ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మకమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. గత 75 ఏళ్లలో మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూలమైన బడ్జెట్ ఎన్నడూ రాలేదనిసంస్కరణల బడ్జెట్ అన్నారు. 2027నాటికి అమెరికా, చైనా తరువాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగానే ఈ బడ్జెట్ ను రూపొందించడం గొప్ప పరిణామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిదన్నారు.కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముందని, ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతోపాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇదని గుర్తుచేశారు. వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారని చెప్పారు. ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్ లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామనీ చెప్పారు. విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్ ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయమన్నారు. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్ లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్ లో నిధులు కేటాయింపులు చేయడం సంతోషంగా ఉందన్నారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ (2025-26) దేశ గతిని మర్చబోతుందని, దేశమంటే మట్టి కాదోయ్... దేశమంటే మనుషులోయ్ అన్నట్లుగా... ఈ దేశంలోని 90 శాతం పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలను, అభివృద్ధిని కాంక్షిస్తూ రూపొందించిన బడ్జెట్ చరిత్రలో నిలిచిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదని మంత్రి సంజయ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# సమ్మిళిత ప్రగతియుత బడ్జెట్ : మాజీ మేయర్ సునీల్ రావు



కరీంనగర్, జనవరి 1(భారత శక్తి):సబ్బండ వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ప్రగతిని, సంక్షేమ ఫలాలను అందించే ఉద్దేశ్యంతో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ శనివారం పార్లమెంట్ లో బడ్జెట్ ను ప్రవేశపెట్టారని మాజీ నగర మేయర్ యాదగిరి సునీల్ రావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో వేతన శ్రమజీవులకు ఊరట కలిగించే విధంగా పలు నిర్ణయాలు తీసుకోవడం మంచి పరిణామలన్నారు. ఆదాయ పన్ను విషయంలో 12 లక్షల రూపాయల వరకు ఎలాంటి ఇన్ కం టాక్స్ చెల్లించకుండా బడ్జెట్ పొందుపరచడం ఉద్యోగులకు ఆర్థికంగా మేలు చేస్తుందన్నారు.సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు 1.5 లక్షల కోట్లు కేటాయించడం వల్ల పారిశ్రామిక వికాసం కనిపించనుందని చెప్పారు. రుణాల పరిమితిని రూపాయలు ఐదు కోట్ల నుంచి పది కోట్లకి పెంచడం వల్ల చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి మేలు జరగనుందని, రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని రూపాయలు మూడు లక్షల నుంచి ఐదు లక్షల పెంచడం తో అన్నదాతలకు ఆర్థికంగా తోడ్పాటు అందుతుందని తెలిపారు. పండ్లు కూరగాయలు సాగు చేసే వారికి కొత్త పథకాలను ప్రవేశపెట్టడం శుభ పరిణామనీ చెప్పారు. కొత్తగా వైద్య కళాశాలలో సీట్లు పెంచే నిర్ణయంతో పేద కుటుంబాల్లోని పిల్లలు వైద్యులుగా మారెందుకు అవకాశం ఉంటుందని,విద్యార్థుల విజ్ఞానాన్ని అందించేందుకు అటల్ టింకల్ యోజన ద్వారా మరిన్ని ల్యాబులు పెంచడం వల్ల కరీంనగర్ జిల్లాకు కూడా మేలు జరగనుందని సంతోషం వ్యక్తం చేశారు. అటల్ టింకిల్ ల్యాబులను పెంచాలని ఇటీవలే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కరీంనగర్ ఎంపీ, హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కలిసి విన్నవించడం వల్లనే పెద్ద సంఖ్యలో విద్యార్థులకు మేలు జరుగుతుందని గుర్తుచేశారు. బడ్జెట్లో ఇందుకు సంబంధించిన నిధులు ఎక్కువ మొత్తం కేటాయించడం హర్షనీయన్నారు.పట్టణంలోని పేద మహిళలకు రూపాయలు 30 వేల వరకు యూపిఐ లింక్ క్రెడిట్ కార్డులను ఇవ్వాలనే నిర్ణయం చాలా గొప్పదని, కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ఉందని ప్రభుత్వానికి నగర ప్రజల పక్షాన సునీల్ రావు హర్షం ప్రకటించారు.

# గాలి నాణ్యతా ప్రమాణాలను పెంపొందించాలి: జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



కడప,ఫిబ్రవరి 1,(భారత శక్తి ): కడప నగరంలో గాలి నాణ్యతా ప్రమాణాలను పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో "నేషనల్ క్లీన్ ఎయిర్" కార్యక్రమం పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో గాలి నాణ్యత ప్రమాణాలను పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని, అందుకు సంబంధించి కేంద్రీయ కాలుష్య నియంత్రణ మండలి సూచించిన ఆదేశాలను పాటిస్తూ కార్యాచరణ చేపట్టాలన్నారు. నగరంలో రోడ్లకు ఇరుప్రక్కల విస్తృతంగా మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. గాలిలో ధూళి కణాలు లేకుండా ప్రజలు స్వచ్ఛమైన ప్రాణ వాయువును స్వేచ్ఛగా పీల్చుకునేలా చూడాలన్నారు. నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్, సూచిక బోర్డులను ఏర్పాటు చేసి వాహనాల రద్దీని అరికడుతూ శబ్ద, వాయు కాలుష్యాన్ని నియంత్రించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, జిల్లా కాలుష్య నియంత్రణ ప్రాంతీయ అధికారి సుధ కురబ,ఏ ఈ అనిల్ కుమార్ రెడ్డి, జీఎం డిఐసి చంద్ బాషా, జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వర రావు, డీఎస్ఓ,మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చెన్నకేశవ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



వైయస్సార్ జిల్లా, ఫిబ్రవరి 1(భారత శక్తి ): జిల్లాలోని పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని లా ఆఫీసర్స్,రెవెన్యూ అధికారుల ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని బోర్డ్ రూమ్ హాల్లో పెండింగ్ కేసులపై లా ఆఫీసర్స్ తో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు,లా ఆఫీసర్స్,ఆర్డీవోలు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లాలో వివిధ శాఖల్లో పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.తాహసిల్దార్ల స్థాయిలో పెండింగ్లో ఉన్న కేసుల వెంటనే సమీక్ష చేయాలని ఆర్డీవోలను ఆదేశించారు. కేసులకు సంబంధించి పూర్తి ప్రణాళికలు సిద్ధం చేసుకుని అందుకు అనుగుణంగా లా ఆఫీసర్స్ తో సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు.ప్రతినెల చివరి శుక్రవారం అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో కడప ప్రభుత్వ ప్లీడర్ శివశంకర్ రెడ్డి, ప్రొద్దుటూరు అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ పవన్ కుమార్ రెడ్డి, బద్వేల్ అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ సూర్యనారాయణ రెడ్డి, మైదుకూరు అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్ నరసింహ శర్మ, బద్వేల్ ఆర్టీవో చంద్రమోహన్, పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, జమ్మలమడుగు ఆర్డిఓ సాయిశ్రీ, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ముర్ముపై సోనియా, రాహుల్ వాఖ్యలు సరికాదు

## బిజెపి ఎస్టి మోర్చా ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన



కరీంనగర్, జనవరి 1(భారత శక్తి):రాష్ట్రపతి ముర్ము పై కాంగ్రెస్ అధినేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సోనియా గాంధీలు చేసిన వ్యాఖ్యలపై కరీంనగర్ జిల్లా బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు కట్ట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ చౌక్ లో బ్లాక్ రిబ్బన్ లు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి ఎస్టి మోర్చా నేతలు, ఇతర నాయకులు కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి రాహుల్ గాంధీ , సోనియా గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్, ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, జిల్లా అధ్యక్షులు కట్టా రాజ్ కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్, సోనియా గాంధీ స్పందించిన తీరు సరికాదన్నారు. రాష్ట్రపతి ప్రసంగం 'వెరీ బోరింగ్. నో కామెంట్' అని రాహుల్ అంటే సోనియా గాంధీ 'పూర్ లేడీ. చదివీ చదివీ చివరకు అలసిపోయారని, అంత చదవాల్సింది కాదని విడ్డూరంగా , హేళనగా వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

దేశంలోనే అత్యున్నతమైన రాజ్యాంగ పదవి రాష్ట్రపతి హెూదాలో ముర్ము ఉన్నప్పటికీ అగౌరపరిచేలా , కించపరిచేలా రాహుల్ గాంధీ సోనియాగాంధీ వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. ఆదివాసీలను అవమానించడం కాంగ్రెస్‌కు అలవాటేనన్నారు.

ఇప్పటికైనా రాహుల్ , సోనియా లు బుద్ధి మార్చుకొని తక్షణమే రాష్ట్రపతికి క్షమాపణ చెప్పాలని, లేకపోతే ఈ విషయాన్ని ఇంతటితో విడిచిపెట్టమని హెచ్చరించారు..

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాంపల్లి శ్రీనివాస్, కొడిత్యాల సురేష్, మామిడి చైతన్య, రమేష్, సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రీ దేవి, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు సుబ్బులు బిజిలి సారయ్య, అనిల్ , జిల్లా కార్యదర్శి మొగిలి శ్రీనివాస్ , నాయకులు రవి నాయక్ , లోకిని శ్రీనివాస్ కట్ట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలను ఆదుకునేదే ఈ బడ్జెట్




కరీంనగర్, జనవరి 1(భారత శక్తి):కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమము, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితిని పెంచే విధంగా నిధులు కేటాయించడం అభినదనియమని బిజెపి సీనియర్ నాయకులు పోల్సాని సుగుణాకర్ రావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిసాన్ క్రీడిట్ కార్డులు 5 లక్షల వరకు పెంపు, 7.7 కోట్ల కొత్త కిసాన్ క్రెడిట్ కార్డులు, పప్పు దినుసుల కొనుగోలు, జాతీయ పత్తి కమిషన్ ఏర్పాటు, పండ్లు కూరగాయలకు నూతన పథకం, అదికోత్పత్తి వంగడాల పరిశోధనకు ప్రాధాన్యత రైతులకు లాభం చేకూర్చనున్నాయాన్నారు.

అలాగే సోలార్ విద్యుత్, తదితర రంగాలకు ప్రాధాన్యతనిస్తూ మరో ప్రధాన రంగమైన %మీఎవీజు% కీ అనేక ప్రోత్సాహకాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఉద్యోగస్తులు, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఆదాయ పన్ను 12 లక్షల వరకు పెంచడం పెద్ద ఊరట. మౌలిక రంగాలైన రైల్వే, రోడ్లు, విమానాశ్రయాల విస్తరణకు ప్రాధాన్యత. స్టార్ట్ అప్ కంపెనీలకు రాయితీలు, భీమా రంగంలో ఎఫ్డిఐ పరిధి పెంపు లాంటి అనేక కొత్త పథకాల ద్వారా దేశం అభివృద్ధి వైపు ప్రయాణించనుందన్నారు. బడ్జెట్ మధ్యతరగతికి లాభం చేకూర్చేవిగా ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# మాజీ మేయర్ ను సన్మానించిన అంబేడ్కర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు



కరీంనగర్, జనవరి 1(భారత శక్తి):గత ముప్పై సంవత్సరాలుగా వాకింగ్ చేస్తున్న వ్యక్తిగా, వాకర్ల సమస్యలు తెలిసిన వదిగా నగర వ్యాప్తంగా చాలా మైదానాల్లో వాకర్ల కోసం చక్కటి వాకింగ్ ట్రాకులు ఏర్పాటు చేశానని మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావును అన్నారు.

కరీంనగర్ నగరంలో శనివారం అంబేద్కర్ స్టేడియంలో వాకర్ అసోషియన్ ఆధ్వర్యంలో సునీల్ రావును మేయర్ గా పదవీ కాలం పూర్తయిన సందర్భంగా ఆయనును ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ. నగర ప్రజలు, పాలకవర్గం సహకారంతో కరీంనగర్ నగరాన్ని గత 5 సంవత్సరాల మా పదవి కాలంలో చాలా గొప్పగా అభివృద్ధి చేశామని తెలిపారు. కరీంనగర్ నగర అభివృద్దే లక్యంగా పని చేయడం జరగిందని తెలిపారు.

అంబేద్కర్ స్టేడియంతో పాటు జ్యోతిబా పూలే గ్రౌండ్, మల్టి పర్పస్ పార్క్, రాజీవ్ పార్క్, ఎస్ఆర్ ఆర్ కాలేజ్, ఉమెన్స్ కాలేజ్ ఇలా ఎక్కడ 15 గంటల స్థలం ఉంటే అక్కడ ప్రజల ఆరోగ్యం కోసం వాకింగ్ ట్రాకులు ఏర్పాటు చేసి రాత్రి కూడ తిరిగేలా చక్కటి లైటింగ్ కూడ ఏర్పాటు చేశానని అన్నారు.

వాకింగ్ చేసిన చోటే వ్యాయామం చేస్కునేలా ప్రతి చోట నగరపాలక సంస్థ నుండి 35 నుండి 40 ఓపెన్ జిమ్ములు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే అభివృద్ధి పనులు చేపట్టి నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కిషన్ రావు, సుధాకర్ రావు, చాడ రవీంధర్ రెడ్డి, గడ్డమీది రమేష్ గౌడ్, రమణ రెడ్డి, దాసరి అశోక్, బండవారి సుమన్, వెలుపుల వెంకటేష్, సిరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం : సూడా చైర్మన్ కోమటిరెడ్డి ఆరోపణ

కరీంనగర్, జనవరి 1(భారత శక్తి):కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, ప్రభుత్వం పంపించిన నివేదికలను కేంద్రం పెడచెవిన పెట్టిందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు.. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో తెలంగాణ నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీలు, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ బడ్జెట్లో ప్రత్యేక నిధులు ఏమీ లేవని మండిపడ్డారు.. నిర్మల సీతారామన్ తెలుగు బిడ్డ అయి ఉండి అందులోనూ దేశం అంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులు అని తెలుగు పద్యం చదివితే తాము ఆనందపడ్డామే, కానీ క్షణాల్లోనే ఆనందాన్ని ఆవిరి చేశారని నరేందర్ రెడ్డి ఆరోపించారు.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు మాత్రమే బడ్జెట్లో అధిక నిధులు కేటాయించడం బిజెపికి ఆనవాయితీగా మారిందని పేర్కొన్నారు.. కేంద్ర ప్రభుత్వ తీరుపైన కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఇప్పటికైనా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు రాష్ట్రానికి రావలసిన నిధులపై దృష్టి పెట్టాలని కోరారు.






# కంకషన్ సబ్‌స్టిట్యూట్ వివాదం.. ఇప్పటివరకు ఏం జరిగిందంటే?

కంకషన్ సబ్‌స్టిట్యూట్ ( ఈ పదం ఇప్పుడు హాట్ టాపిక్‌గా నిలిచింది. ఈ స్థానంలో వచ్చిన ప్లేయర్ పెద్దగా ప్రభావం చూపించకపోతే అసలు చర్చే ఉండేది కాదు. కానీ, భారత్ – ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగిన పోరులో యువ పేసర్ హర్షిత్ రాణా అదరగొట్టేయడం.. టీమ్ఇండియా గెలవడంలో కీలకపాత్ర పోషించడం ప్రత్యర్థి జట్టు మాజీలకు కంటగింపుగా మారింది. సరైన విధానం పాటించలేదని ఆక్షేపించడం మొదలుపెట్టారు. అసలు ఎందుకు ఇలా అయింది? ఐసీసీ రూల్స్ ఏం చెబుతున్నాయి? గతంలో ఇలా 'కంకషన్'గా వచ్చిన ప్లేయర్లు అద్భుతాలు సృష్టించిన సందర్భాలు ఏమైనా ఉన్నాయా? వాటిపై ఓ లుక్కేద్దాం.

ఇంగ్లండ్‌తో నాలుగో టీ20 మ్యాచ్‌లోభారత్ విజయం కోసం పోరాడింది. ఓ దశలో ఓటమి తప్పదేమోనని అభిమానుల్లో ఆందోళన నెలకొంది. అప్పుడు బంతిని అందుకొన్న యువ పేసర్ హర్షిత్ రాణా తన తొలి ఓవర్‌లోనే డేంజరస్ ఆటగాడు లియామ్ లివింగ్‌స్టోన్‌ను ఔట్ చేశాడు. ఆ తర్వాత మరో రెండు వికెట్లు పడగొట్టాడు. భారత్ గెలుపు సంబరాలు చేసుకుంది. అంతకుముందే ఇంగ్లిష్ జట్టు సారథి జోస్ బట్లర్ ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో హర్షిత్ అద్భుతంగా ఒడిసిపట్టాడు. అప్పుడే బట్లర్‌కు డౌట్ వచ్చి హర్షిత్ ఎందుకు వచ్చాడు? అని తమ కోచ్‌ను అడిగాడు. అతడు శివమ్ దూబె స్థానంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చాడని సమాధానం వచ్చింది. అతడు బౌలింగ్‌లోనూ సత్తా చాటడంతో ఒక్కసారిగా హర్షిత్ 'కంకషన్' రిప్లేస్‌మెంట్ తీవ్ర చర్చకు దారితీసింది. ఐసీసీ నిబంధనల ప్రకారం కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా తీసుకొనేందుకు ప్రతి జట్టుకూ అవకాశం ఉంది. దానినే టీమ్ఇండియా ఉపయోగించుకుంది.

అసలేంటి కంకషన్ సబ్‌స్టిట్యూట్..?

గతంలోనూ, ఇప్పుడూ క్రికెట్‌లో సబ్‌స్టిట్యూట్ విధానం ఉంది. ఎవరైనా ఆటగాడు గాయపడితే అతడి ప్లేస్‌లో ఫీల్డింగ్ చేసేందుకు మాత్రమే ఛాన్స్ ఉండేది. ఆస్ట్రేలియా క్రికెటర్ ఫిలిప్ హ్యూస్ మరణం లాంటి ఉదంతాలు పునరావృతం కావద్దనే ఉద్దేశంతో ఐసీసీ కంకషన్ రూల్‌ను తీసుకొచ్చింది. బ్యాటర్ హెల్మెట్, తల, మెడ భాగంలో బంతి తాకినప్పుడు తప్పనిసరిగా ఫిజియోలు వచ్చి పరిశీలించాలి. కంకషన్ గాయానికి గురైన ప్లేయర్ ఆడలేని పరిస్థితి ఉంటే సబ్‌స్టిట్యూట్‌గా మరొకరిని తుది జట్టులోకి తీసుకునే వెసులుబాటు కల్పించింది. అప్పటికే సదరు కంకషన్‌కు గురైన ప్లేయర్ బ్యాటింగ్ లేదా బౌలింగ్ చేసి ఉన్నా సరే కొత్తగా వచ్చే ఆటగాడు మొదటినుంచి మళ్లీ మొదలుపెట్టే వెసులుబాటు దక్కింది. కానీ, కంకషన్‌కు గురైన సమయంలో సదరు బౌలర్‌పై నిషేధం ఉంటే మాత్రం కొత్తగా వచ్చేవారు బౌలింగ్ చేయడానికి అనర్హులు. ఈ రూల్‌ను పలు జట్లు ఇప్పటికే వినియోగించుకున్న దాఖలాలను మనం చూశాం.

భారత్ కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌ను వాడుకోవడం ఇదేమీ కొత్త కాదు. కానీ, హర్షిత్ మాత్రం ఇలా అరంగేట్రం చేయడమే విశేషం. 2020లో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20లో రవీంద్ర జడేజా స్థానంలో చాహల్‌ను కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌గా భారత్ బరిలోకి దించింది. ఆ మ్యాచ్‌లో చాహల్ 3 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అప్పుడు కూడా జడేజా స్పిన్ ఆల్‌రౌండర్ కాగా.. చాహల్ స్పెషలిస్ట్ స్పిన్నర్. జడ్డూకు బదులు చాహల్ వచ్చి మ్యాచ్‌ను గెలిపించాడు.

ఇక ఆస్ట్రేలియా ఆటగాడు మార్నస్ లబుషేన్ మాత్రం ఇలా కంకషన్ సబ్‌గా వచ్చి జట్టులో కీలక సభ్యుడిగా మారిపోయాడు. 2019 యాషెస్ సిరీస్‌లో రెండో టెస్టులో ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో స్టీవ్ స్మిత్ తలకు బంతి తాకడంతో బ్యాటింగ్ చేయలేకపోయాడు. ఆ పరిస్థితుల్లో వచ్చిన లబుషేన్ 59 పరుగులు చేసి జట్టును ఓటమి నుంచి తప్పించాడు. అప్పటికి లబుషేన్ పూర్తిస్థాయి బ్యాటర్ కాకపోవడం గమనార్హం. ఇప్పుడు మిడిలార్డర్‌లో అత్యంత కీలకంగా మారిపోయాడు.

ఐసీసీ వన్డే ప్రపంచకప్‌లో తొలిసారి పాకిస్థాన్ ఈ కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌ను వినియోగించుకుంది. భారత్ వేదికగా జరిగిన 2023 వన్డే వరల్డ్ కప్‌లో పాక్ ఆల్‌రౌండర్ షాదాబ్ ఖాన్‌ను రనౌట్ చేసే క్రమంలో తలకు గాయమైంది. అతడికి బదులు ఉసామా మిర్‌ను కంకషన్‌గా తీసుకుంది. తన తొలి ఓవర్‌లోనే దక్షిణాఫ్రికా బ్యాటర్ వాన్‌డర్‌ను ఎల్బీ చేశాడు. షాదాబ్, మిర్ ఇద్దరూ లెగ్ బ్రేక్ స్పిన్నర్లే కావడం గమనార్హం.

భారత్ తరఫున తొలి అరంగేట్రం..

అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఏడుగురు ఆటగాళ్లు కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌తో అరంగేట్రం చేశారు. వీరిలో హర్షిత్ భారత్ తరఫున తొలి ప్లేయర్‌గా నిలిచాడు. ఇంగ్లండ్‌తో నాలుగో టీ20లో (%×అఙఖు జం జుఅస్త్రశ్రీఖుఅఎ%) భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. శివమ్ దూబె హాఫ్ సెంచరీ సాధించాడు. కానీ, ఇన్నింగ్స్ 20వ ఓవర్‌లో ఓవర్టన్ వేసిన బంతి దూబె హెల్మెట్‌ను తాకింది. దీంతో అతడి స్థానంలో రాణాకు కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా అవకాశం దక్కింది. ఐసీసీ రూల్ ప్రకారం కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌పై మ్యాచ్ రిఫరీదే తుది నిర్ణయం. ఈ నిర్ణయంపై అప్పీల్ చేసే హక్కు ప్రత్యర్థి జట్టుకు ఉండదు.

# దూబెకు తలనొప్పి లక్షణాలు.. అందుకే కంకషన్ సబ్‌స్టిట్యూట్: మోర్నీ మోర్కెల్

ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్ ో భారత్ జట్టు విజయం సాధించింది. శివమ్ దూబె స్థానంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన హర్షిత్ రాణా బౌలింగ్ చేశాడు. మూడు వికెట్లు




తీసి జట్టు గెలుపులో కీలకపాత్ర పోషించాడు. దీంతో చివరివరకూ బ్యాటింగ్ చేసిన దూబెకు సడెన్‌గా ఎందుకు కంకషన్ అవసరమయ్యాడు? హర్షిత్‌ను ఎందుకు తీసుకున్నారు? అనే ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. వాటికి భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ సమాధానం ఇచ్చాడు. అలాగే షమీకి చివరి టీ20 మ్యాచ్‌లో ఆడించే అవకాశం ఉందని వెల్లడించాడు.

"నాకు తెలిసి శివమ్ దూబె బ్యాటింగ్ సమయంలో హెల్మెట్‌కు బంతి తాకింది. ఇన్నింగ్స్ బ్రేక్ సమయంలో కాస్త తలనొప్పి లక్షణాలు మొదలైనట్లు తెలిపాడు. దీంతో అతడికి బదులు మరొకరి పేరును మ్యాచ్ రిఫరీకి తెలియజేశాం. సరైన సబ్‌స్టిట్యూట్ పేరును ఇచ్చాం. ఆ తర్వాత రిఫరీ నిర్ణయం తీసుకున్నారు. ఆ సమయంలో హర్షిత్ ) డిన్నర్ చేస్తున్నాడు. అతడు చాలా వేగంగా సిద్ధమై ఫీల్డింగ్‌కు వెళ్లాడు. అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఎవరినైనా ఆడించే అధికారం మాకు లేదు. మేం కేవలం పేరు ఇవ్వడం వరకే. ఆ తర్వాత మ్యాచ్ రిఫరీ నిర్ణయం తీసుకుంటారు. అది మా చేతుల్లో ఉండదు. రిఫరీ నుంచి అనుమతి రావడంతోనే ఆ ఛాన్స్‌ను సద్వినియోగం చేసుకున్నాం'' అని మోర్కెల్ తెలిపాడు.

షమీకి అవకాశం ఇస్తాం..

"మూడో టీ20 మ్యాచ్‌లో షమీ ( బౌలింగ్ చాలా బాగుంది. వార్మప్‌లోనూ చాలా చక్కగా బంతులేశాడు. దాదాపు 14 నెలల తర్వాత భారత జట్టులోకి వచ్చాడు. తప్పకుండా తదుపరి మ్యాచ్‌లో ఆడే అవకాశం ఉంది. అయితే, మున్ముందు ఏం జరుగుతుందో చూడాలి. కానీ, జట్టులో అతడు ఉండటం చాలా ఉత్సాహంగా ఉంటుంది. కేవలం తన పనేంటో చూసుకోవడమే కాకుండా.. కుర్రాళ్లకు మార్గదర్శిగా నిలుస్తాడు. తన అనుభవాన్ని యువ ఆటగాళ్లతో పంచుకొంటాడు'' అని మోర్నీ వ్యాఖ్యానించాడు.

# ఇందులో హర్షిత్ తప్పేముంది?: భారత యువ పేసర్‌కు కెవిన్ పీటర్సన్ మద్దతు

ఇప్పుడంతా భారత యువ పేసర్ హర్షిత్ రాణా ( అరంగేట్రంపై చర్చ సాగుతోంది. సాధారణంగా తొలి మ్యాచ్ అంటే ఎవరికైనా ప్రత్యేకంగా గుర్తుండిపోతుంది. ప్రదర్శన పరంగా హర్షిత్ విషయంలో ఇబ్బందే లేదు. కానీ, అతడు తుది జట్టులోకి వచ్చిన తీరే ఇప్పుడు విమర్శలకు దారితీసింది. ఇంగ్లండ్‌తో (%×చీణ జం జుచీ+%) నాలుగో టీ20 మ్యాచ్‌లో హర్షిత్ కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చాడు. శివమ్ దూబె బ్యాటింగ్ చేస్తూ కంకషన్‌కు గురయ్యాడు. మ్యాచ్ రిఫరీ నిర్ణయం మేరకు దూబెకు బదులు హర్షిత్ బౌలింగ్‌కు వచ్చాడు. భారత్ తరఫున ఇలా అరంగేట్రం చేసిన తొలి క్రికెటర్‌గా నిలిచాడు. ఇంగ్లండ్‌పై మూడు వికెట్లు తీసి భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. దీంతో అతడితోపాటు టీమ్ఇండియాపై పలువురు మాజీ క్రికెటర్లు విమర్శలు గుప్పించారు. కంకషన్ సబ్‌స్టిట్యూట్ విషయంలో సరైన విధానం పాటించలేదంటూ కామెంట్లు చేశారు. అయితే, ఈ విషయంలో హర్షిత్ తప్పేమీ లేదని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ మద్దతుగా నిలిచాడు.



"కంకషన్ సబ్‌గా రావడంలో హర్షిత్ తప్పేమీ లేదు. అతడి బౌలింగ్ తీరు కూడా బాగుంది. పిచ్ పరిస్థితులను సద్వినియోగం చేసుకున్నాడు. స్టంప్స్‌కు దూరంగా బంతులేసి ఫలితం రాబట్టాడు. బౌలర్‌గా అదరగొట్టాడు. తుది జట్టులోకి సబ్‌స్టిట్యూట్‌గా రావడంలో అతడి పొరపాటు ఏమైనా ఉందా? మేనేజ్‌మెంట్ ఆదేశాల మేరకు ఆడాడు. తన బౌలింగ్‌తో జట్టును గెలిపించాడు" అని వెల్లడించాడు.

బట్లర్‌కు నచ్చలేదు...

"హర్షిత్ రాణా బౌలింగ్‌కు వచ్చిన వెంటనే వికెట్ తీయడంతో ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ (%జీశీం దీబ్‌శ్రీవతీ%)కు ఈ విషయం నచ్చి ఉండదు. కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన బౌలర్ వికెట్ తీస్తే ఎవరికైనా అలాగే ఉంటుంది. బట్లర్ క్యాచ్‌ను కూడా హర్షిత్ పట్టాడు. కెప్టెన్ ఔటైన తర్వాత డగౌట్‌లో కోచ్‌తో ఇదే విషయంపై చర్చించి ఉన్నట్లున్నాడు. దూబెకు సరైన కంకషన్ హర్షిత్ అని ఎవరైనా చెబుతారా? అంటే ఎవరూ చెప్పకపోవచ్చు" అని పీటర్సన్ వ్యాఖ్యానించాడు.

# స్టేడియాల ఆధునికీకరణ అంశం.. ఇక్కడా భారత్‌పై పీసీబీ చీఫ్ అక్కసు


పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మోసిన్ నక్వీకి టీమ్ఇండియాపై అవాకులు, చవాకులు పేలడం ఓ పనైపోయింది. సందర్భం ఏదైనా సరే.. దానికి భారత్‌తో ముడిపెట్టడం గమనార్హం. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం స్టేడియాలు ఎప్పటికి సిద్ధమవుతాయి? అనే ప్రశ్నకు సమాధానం ఇస్తూ భారత్‌పై ఆక్రోశం బయటపెట్టాడు. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. మైదానాలు ఇంకా సిద్ధం కాలేదని.. ఐసీసీ విధించిన గడువులోగా పనులు పూర్తికావడం కష్టమేనన్న వాదనా ఉంది. వాటన్నింటినీ కొట్టిపడేస్తూ.. ఫిబ్రవరి 7 నాటికల్లా గడాఫీ స్టేడియం సిద్ధమవుతుందని నక్వీ స్పష్టంచేశారు.



"బయట నుంచి కామెంట్లు చేసే వ్యక్తులు తమ పరిధులను అతిక్రమిస్తున్నారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు. స్టేడియాలు ఇంకా సిద్ధం కాలేదని.. పాక్ నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ తరలిపోతుందని బోర్డర్‌కు అవతలి నుంచి కూడా వ్యాఖ్యలు వినిపించాయి. అయితే, పీసీబీ అధ్యక్షుడిగా భరోసా ఇస్తున్నా. ఛాంపియన్స్ ట్రోఫీనే కాకుండా ట్రై సిరీస్‌ను కూడా ఘనంగా నిర్వహిస్తాం. మేం చేసే ఏర్పాట్ల గురించి ఎన్ని విమర్శలు వచ్చినా వెనకడుగు వేయం. రాత్రింబవళ్లు పీసీబీ అధికారులు కష్టపడుతున్నారు. అన్ని జట్లకూ ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్నాం.

# సచిన్‌కు 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్' అవార్డు.. ఉత్తమ క్రికెటర్లుగా బుమ్రా, మంధాన

ముంబయి: 2023-24 సీజన్‌కుగాను ఉత్తమ అంతర్జాతీయ పురుష క్రికెటర్‌గా టీమ్ఇండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాను బీసీసీఐ ఎంపిక చేసింది. అతణ్ని పాలి ఉమ్రిగర్ అవార్డుతో సత్కరించనుంది. బీసీసీఐ ఉత్తమ మహిళా క్రికెటర్‌గా స్మృతి మంధాన నిలిచింది. శనివారం బీసీసీఐ వార్షిక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో వివిధ విభాగాల్లో ఉత్తమ క్రికెటర్లకు పురస్కారాలు అందజేయనున్నారు. సూపర్ ఫామ్‌లో ఉన్న 31 ఏళ్ల బుమ్రా 2024కు గాను ఐసీసీ మేటి క్రికెటర్ అవార్డుకు ఎంపికైన సంగతి తెలిసిందే. అలాగే ఉత్తమ టెస్ట క్రికెటర్‌గానూ నిలిచాడు. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో అయిదు టెస్టుల సిరీస్‌లో అతను 32 వికెట్లతో అదరగొట్టాడు. మరోవైపు ఐసీసీ మహిళల వన్డే క్రికెటర్ అవార్డు దక్కించుకున్న 28


సచిన్

ఏళ్ల మంధాన గతేడాది 50 ఓవర్ల ఫార్మాట్లో 743 పరుగులు చేసింది. 2024లో వన్డేల్లో అత్యధిక పరుగులు చేసినందుకు పతకాన్ని కూడా స్వీకరించనుంది. అత్యధిక వికెట్ల పతకాన్ని దీప్తి శర్మ (24) అందుకోనుంది. గతేడాది చివర్లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన స్పిన్ దిగ్గజం అశ్విన్‌ను ప్రత్యేక పురస్కారంతో బీసీసీఐ గౌరవించనుంది.



# నిర్మలమ్మ పద్దు.. రైతులకు క్రెడిట్.. గ్రామాలకు బూస్ట్

ఆర్థిక వృద్ధికి కీలకమైన వాటిలో వ్యవసాయం ఒకటని బడ్జెట్ ప్రసంగంలో భాగంగా కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆహార భద్రత లక్ష్యంతో.. సులభంగా రుణాలు అందేలా, వ్యవసాయ రంగంలో నిరుద్యోగితను పరిష్కరించేలా, వలసలు తగ్గించేలా, సాంకేతికతను మరింత అందుబాటులోకి తెచ్చేలా మంత్రి ప్రకటనలు చేశారు.

పీఎం ధన ధాన్య కృషి యోజన..

తక్కువ ఉత్పాదకత, పంట దిగుబడి మధ్యస్థంగా ఉండే వెనకబడిన 100 జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం అందించే పీఎం ధన ధాన్య కృషి యోజన (%ూవీ ఇష్టుఇఅ-ఇష్టుఝఅఝ ఖతీఱంష్ట్రఱ¯శీయఝఅఝ%) పథకాన్ని కేంద్రం ప్రకటించింది. దీనికింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తాయి. గోదాములు, నీటిపారుదల, రుణ సౌకర్యాల కల్పన, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంభించడం, పంచాయతీ, బ్లాక్ స్థాయిల్లో పండించిన పంట నిల్వలను పెంచడం ద్వారా 1.7 కోట్ల గ్రామీణ రైతులకు లబ్ధి చేకూర్చడం దీని లక్ష్యం. గ్రామీణ ఆర్థికవ్యవస్థకు ఊతమిచ్చేలా అవకాశాలను సృష్టించడమే లక్ష్యమని మంత్రి తెలిపారు. దీనిద్వారా పొట్టచేత పట్టుకొని వలస పోయేవారికి తగ్గించగలుగుతామని ఆమె ఆశాభావం వ్యక్తంచేశారు.

కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి పెంపు..

రైతులకు పంట సాగు కోసం పెట్టుబడులు అవసరమైనప్పుడు అధిక వడ్డీ రేట్లతో అప్పులు చేయకుండా తక్కువ వడ్డీకే సమయానుసారం రుణాలు అందిస్తాయి కిసాన్ క్రెడిట్ కార్డులు (%ఎఱంఝఅ ఎతీవఅఱ్ ఝతీసం%). దీని పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు నిర్మలమ్మ వెల్లడించారు. వ్యవసాయం, మత్స్య, పశుసంవర్ధక రంగాల్లో రైతులు, అవసరమైన పరికరాల కొనుగోలు, ఇతర ఖర్చులకు స్వల్పకాలిక రుణం పొందొచ్చు. దీంతో 7.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలగనుంది.

పప్పుధాన్యాల కోసం ఆత్మనిర్భరత మిషన్..

వంట నూనెల్లో స్వయంసమృద్ధి కోసం ఎడిబుల్ ఆయిల్‌సీడ్ నేషనల్ మిషన్‌ను అమలుచేయనుంది. కంది, మినుములు, మసూర్‌లో స్వయంసమృద్ధి కోసం ఆరు సంవత్సరాల కాలానికి మిషన్ ఫర్ ఆత్మనిర్భరత ఇన్ పల్సెస్‌ను ప్రభుత్వం తీసుకురానుంది. దీనికింద తమతో ఒప్పందాలు చేసుకున్న రైతుల నుంచి కేంద్ర ఏజెన్సీలు ఈ పప్పులను కొనుగోలు చేస్తాయి.

బిహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు..

బిహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి తెలిపారు. "బిహార్‌లో ఏర్పాటుచేయనున్న మఖానా బోర్డు ద్వారా వాటి ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అవకాశాలు మెరుగుపడనున్నాయి. దీనికింద రైతులకు శిక్షణ అందుతుంది. వారు అన్ని ప్రభుత్వ పథకాల నుంచి ప్రయోజనం పొందేలా బోర్డ్ చూస్తుంది" అని మంత్రి వెల్లడించారు.

బడ్జెట్ అనంతరం నిర్మలమ్మ మీడియాతో మాట్లాడుతూ.. పీఎం కిసాన్ పథకానికి రూ.63,500 కోట్లు కేటాయింపులు చేసినట్లు తెలిపారు. విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్నిరకాల మార్పులకు శ్రీకారం చుట్టామని చెప్పారు. "పెట్టుబడి రుణసాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి ఇలా అనేకరకాలుగా మద్దతు ఇస్తున్నాం. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపరిచాం" అని మంత్రి తెలిపారు.

# : నిర్మలమ్మ 'బడ్జెట్' శారీస్.. 'పద్మశ్రీ' గ్రహీత కానుకిచ్చిన చీరలో మెరిశారిలా

ఏటా బడ్జెట్ వేళ ఆర్థిక కేటాయింపుల పైనే కాదు.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ( ధరించే చీరల పైనా అందరి దృష్టి ఉంటుంది. దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఆమె ఎంచుకునే చీరలు (%చీఱతీఎఝశ్రీఝ రాఱ్ష్టుతీఝఝఅ ఝతీవవం%) ఆసక్తిగా నిలుస్తాయి. చేనేత చీరలంటే మక్కువ చూపించే నిర్మలమ్మ ఈసారి కూడా హ్యాండ్లూమ్ శారీనే ఎంచుకున్నారు. ఆమె బంగారు అంచుతో ఉన్న గోధుమవర్ణం చీర, ఎరుపు రంగు బ్లౌజ్, ఒక శాలువాతో కనిపించారు. దీనిపై ఉన్న చేపల ఆర్ట్ ఆకట్టుకుంది.



దీనిని పద్మశ్రీ అవార్డు గ్రహీత దులారీదేవి.. మంత్రికి కానుకగా ఇచ్చారు. సీతారామన్ ( ఓ కార్యక్రమం నిమిత్తం బిహార్‌లోని మధుబనికి వెళ్లినప్పుడు ఆమెను కలిసి ముచ్చటించారు. ఆ సమయంలో కళాకారిణి అయిన దులారీ తాను డిజైన్ చేసిన ఈ చేనేత చీరను ఆర్థికమంత్రికి బహూకరించారు. బడ్జెట్ వేళ దీనిని ధరించాలని కోరారు. ఆమెకు ఇచ్చిన మాట ప్రకారమే కేంద్ర మంత్రి ఈ చీర ()ను ధరించినట్లు తెలుస్తోంది. మదుబని ఆర్ట్‌తో ఎన్నో పెయింటింగ్స్ వేసిన దులారీ దేవిని కేంద్రం 2021లో పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.

2019లో తొలిసారి ఆర్థికమంత్రిగా (%ఖీఱఝఅవ వీఱఅఱర్‌వతీ శీట ×అ-ఎఱఝ%) బాధ్యతలు చేపట్టిన నిర్మలమ్మ.. అప్పటినుంచి ఏటా బడ్జెట్ రోజున తాను ధరించే చీరల విషయంలో ఏదోఒక ప్రత్యేకత ఉండేలా చూసుకుంటున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు గత ఏడాది ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్ సమయంలో కాంతా చీరలో కళగా కన్పించారు. అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠకు ప్రతీకగా 'రామా బ్లూ' రంగు చీర ధరించారు. ఈ టస్సర్ పట్టు చేనేత చీరపై గోధుమ రంగులో బెంగాలీ సంస్కృతిని ప్రతిబింబించే ఎంబ్రాయిడరీ ఉంది. గత ఏడాది ఎన్నికల అనంతరం జులైలో ప్రవేశపెట్టిన బడ్జెట్ (సమయంలో తెలుపు రంగు, బంగారు మోటిఫ్‌లతో ఉన్న మెజెంటా బోర్డర్ కలగలిపిన చీరలో ఆమె కన్పించారు.

2023లో బ్రౌన్ రంగులో టెంపుల్ బోర్డర్‌లో ఉన్న ప్రకాశవంతమైన ఎరుపు చీరతో కనిపించారు.

2022లో మెరూన్ రంగు చీరను ధరించారు. ఇది కూడా ఒడిశాకు చెందిన చేనేత చీరే. ఆ రంగు దుస్తుల్లో ఆమె చాలా సాదాసీదాగా కనిపించారు. ఇది ఆమె నిరాడంబరతకు నిదర్శనమని విశ్లేషకులు వ్యాఖ్యానించారు.

2021లో ఎరుపు-గోధుమరంగు కలగలిసిన భూదాన్ పోచంపల్లి చీరలో కనిపించారు. తెలంగాణకు చెందిన ఈ పోచంపల్లిని సిల్క్ సిటీ ఆఫ్ ఇండియాగా పిలుస్తారు.

2020లో నీలం రంగు అంచులో పసుపుపచ్చ-బంగారు వర్ణంలో ఉన్న చీర కట్టులో మెరిశారు. ఈ రంగు శ్రేయస్సు, సమృద్ధిని సూచిస్తుంది. అలాగే 'ఆస్పిరేషనల్ ఇండియా' థీమ్‌కు అనుగుణంగా దీనిని ధరించారు.

2019లో మంగళగిరి గులాబీ రంగు చీర కట్టుకున్నారు. ఆ సమయంలో బడ్జెట్ పత్రాలు తెచ్చే సూట్‌కేస్ స్థానంలో బహీ ఖాతాతో మీడియా ముందుకువచ్చారు.



# నష్టాల్లో ట్రేడవుతున్న స్టాక్ మార్కెట్ సూచీలు

స్టాక్ మార్కెట్ సూచీలు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు లాభాల్లో కదలాడిన సూచీలు ప్రసంగం సమయంలో లాభనష్టాల మధ్య కదలాడాయి. బడ్జెట్ అనంతరం నష్టాల బాట పట్టాయి. 12:50 సమయంలో సెన్సెక్స్ 220 పాయింట్లకు పైగా నష్టంతో ట్రేడవుతోంది. నిఫ్టీ 98 పాయింట్ల నష్టంతో కదలాడుతోంది.

**పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయంసమృద్ధి పథకం ప్రకటించడంతో అగ్రి స్టాక్స్ రాణించాయి. క్లీన్‌టెక్ మిషన్ కింద సోలార్, ఈవీ, బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు ప్రకటించడంతో ఆయా రంగాల షేర్లు రాణించాయి. బీమా రంగంలో ప్రస్తుతం 74 శాతంగా ఉన్న ఎఫ్‌డీఐని 100 శాతానికి పెంచడంతో స్టార్‌హెల్త్ షేర్లలో కొనుగోళ్లు ఊపందుకున్నాయి.**

పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయంసమృద్ధి పథకం ప్రకటించడంతో అగ్రి స్టాక్స్ రాణించాయి. క్లీన్‌టెక్ మిషన్ కింద సోలార్, ఈవీ, బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు ప్రకటించడంతో ఆయా రంగాల షేర్లు రాణించాయి. బీమా రంగంలో ప్రస్తుతం 74 శాతంగా ఉన్న ఎఫ్‌డీఐని 100 శాతానికి పెంచడంతో స్టార్‌హెల్త్ షేర్లలో కొనుగోళ్లు ఊపందుకున్నాయి. అయితే బడ్జెట్ ముగిసేసరికి సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి.

రూ.12 లక్షల వరకు ఇన్‌కమ్ ట్యాక్స్ లేదు..!

సెన్సెక్స్30 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్అండ్‌టీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటాస్టీల్, ఎస్‌బీఐ, బజాజ్‌ఫిన్‌సర్వ్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. జొమాటో, మారుతీ సుజుకీ, హెచ్‌యూఎల్, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్, ఎంఅండ్‌ఎం, టైటాన్, నెస్లే ఇండియా షేర్లు లాభాల్లో కదలాడుతున్నాయి.

# 2025: పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్.. విద్య, నైపుణ్యాభివృద్ధికి బడ్జెట్‌లో పెద్దపీట



విద్య, నైపుణ్యాభివృద్ధికి ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌లో (పెద్దపీట వేశారు. ఓవైపు పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన దిశగా చర్యలు చేపడుతూనే.. చిన్నప్పటినుంచే విద్యార్థుల్లో సాంకేతిక, పరిశోధన రంగాల్లో అవగాహన పెంచేలా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌లో విద్యాశాఖకు రూ.1.28 లక్షల కోట్లను కేటాయించారు. ఇందులో ఉన్నత విద్యాశాఖకు రూ.50,057 కోట్లు, పాఠశాల విద్యాశాఖకు 78,572 కోట్లు వెచ్చించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం 'భారతీయ భాషా పుస్తక్' పథకాన్ని తీసుకొస్తున్నట్లు సీతారామన్‌వెల్లడించారు. దీనిద్వారా పాఠ్య పుస్తకాలను అన్ని భారతీయ భాషల్లో డిజిటల్ రూపంలో తీసుకురానున్నారు.

విద్య, నైపుణ్యాభివృద్ధికి నిర్మలమ్మ ప్రతిపాదనలు

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా సీతారామన్ కీలక ప్రతిపాదనలు చేశారు. రాబోయే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 50వేల అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించారు. ఈ ల్యాబ్‌లు సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్)లో పరిశోధనలకు తోడ్పాటు అందించనున్నాయి. విద్యార్థుల్లో కొత్త ఆలోచనలను ప్రోత్సహించేలా దోహదపడనున్నాయి.

'భారత్ నెట్' ప్రాజెక్టులో భాగంగా దేశంలోని సెకెండరీ పాఠశాల్లో బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందుబాటులోకి తీసుకురానున్నారు. సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ఇది ఎంతో దోహదం చేయనుంది.

దేశవ్యాప్తంగా ఉన్న 23 ఐఐటీలలో అదనపు మౌలిక సదుపాయాలు కల్పించాలని సీతారామన్ (%ఖీఱఝఅవ వీఱఅఱర్‌వతీ శీట ×అఎఱఝ%) ప్రతిపాదించారు. పదేళ్ల కిత్రం ఐఐటీ సీట్ల సంఖ్య 65 వేలు ఉండగా.. ప్రస్తుతం 1.35 లక్షలకు చేరింది. అంటే దాదాపు 100శాతం పెరిగింది. ఈనేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అదనపు మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. ముఖ్యంగా 2014 తర్వాత ప్రారంభించిన ఐదు ఐఐటీలలో అదనంగా 6,500 మంది విద్యార్థులు చదువుకునేలా ప్రణాళికలు రచించారు.

కృత్రిమమేధపై కేంద్రం మరింత దృష్టిపెట్టింది రూ.500 కోట్లతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. విద్యా విధానం, పరిశోధనల్లో ఏఐని అనుసంధానించేందుకు ఇది తోడ్పాటునందిస్తుంది.

వైద్య విద్య పైనా కేంద్రం దృష్టిసారించింది. రానున్న పదేళ్లలో అదనంగా 1.1 లక్షల యూజీ, పీజీ వైద్య సీట్లను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఏడాదికి కనీసం 10 వేల సీట్లు చొప్పున రానున్న ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్లను (ఎంచాలని నిర్ణయించింది.

నైపుణ్యాభివృద్ధి, ఉన్నత విద్యలో పెట్టుబడులపై దృష్టిసారించడంలో భాగంగా దేశవ్యాప్తంగా ఐదు నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలను స్థాపించనున్నారు. 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్'కు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునేందుకు, అందుకనుగుణంగా యువతను సన్నద్ధం చేయడానికి ఇవి దోహదం చేయనున్నాయి.

# సౌదీ కౌన్సిల్ ఆఫ్ ఇంజినీర్స్ లో నిర్మల్ వాసి మీర్జా జహీర్ బేగ్ సభ్యత్వం

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 01: నిర్మల్ కు చెందిన మీర్జా జహీర్ బేగ్ కు ప్రతిష్టాత్మక సౌదీ కౌన్సిల్ అఫ్ ఇంజినీర్స్ లో సభ్యత్వం లభించింది. జియో టెక్నికల్ (భూగర్భ సాంకేతిక) రంగ నిపుణైన బేగ్ సేవలను గుర్తించిన సౌదీ అరేబియా ప్రభుత్వం జనవరి 9న సభ్యత్వ సర్టిఫికెట్ జారీ చేసింది. యాదృచ్ఛికంగా జనవరి 9 'ప్రవాసీ భారతీయ దివస్' కావడం విశేషం. మాజీ ఎంపీ రామచంద్ర కుంతియా, వలస కార్మిక నాయకుడు మంద భీంరెడ్డి సౌదీ అరేబియాను సందర్శించిన సందర్భంగా గురువారం రాత్రి ఏర్పాటు చేసిన ఆత్మీయ కలయిక కార్యక్రమంలో బేగ్ ను సన్మానించారు. తెలంగాణ ఎన్నారై ఫోరం అధ్యక్షులు మహ్మద్ జబ్బార్ బృందం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసింది.



# రోడ్డు భద్రతా మాతోత్సవాల ముగింపు కార్యక్రమం డిపో మేనేజర్ జి హరిప్రసాద్.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,ఫిబ్రవరి 01: తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భైంసా డిపో లో రోడ్డు భద్రతా మాతోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దూప్ సింగ్ పాల్గొన్నారు. ఆయన డ్రైవర్స్ కి రోడ్డు నియమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆక్సిడెంట్ ఫ్రీ డ్రైవర్స్ కి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.ఆక్సిడెంట్ ఫ్రీ డ్రైవర్ నందు మూడవ కె మల్లికార్జున్ రావడం జరిగినది.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దూప్ సింగ్ డిపో మేనేజర్ జి హరిప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, హెడ్ కానిస్టేబుల్ భగవంతురావు మరియు సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రామేశ్వర్ పల్లిలో మార్కండేయ జయంతి సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 01: మార్కండేయ జయంతి సందర్భంగా భిక్కనూర్ మండల కేంద్రంలోని రామేశ్వర పల్లి గ్రామంలో మార్కండేయ ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.




# తిరుమల, తిరుపతి స్థానిక కోటా దర్శనాల్లో మార్పు



తిరుపతి జిల్లా ప్రతినిది, ఫిబ్రవరి 01, భారత శక్తి : ప్రతినెలా మొదటి మంగళవారం తిరుమల, తిరుపతి స్థానికులకు టీటీడీ కల్పిస్తున్న స్థానిక కోటా దర్శనాల్లో ఈనెల స్వల్ప మార్పు చేయడమైనది.ఈనెల మొదటి మంగళవారమైన 4వ తేది రథసప్తమి పర్వదినం రావడంతో భక్తులు రద్దీని దృష్టిలో ఉంచుకుని రెండో మంగళవారమైన 11వ తేదికి స్థానిక కోటా దర్శనాలను మార్పు చేయడమైనది.ఈ మేరకు తిరుమలలోని బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్, తిరుపతిలోని మహతీ ఆడిటోరియంలో 9వ తేది ఆదివారం టోకెన్లను జారీ చేయనున్నారు.స్థానికులు ఈ మార్పును గమనించి టోకెన్లు పొందాల్సిందిగా టీటీడీ విజ్ఞప్తి చేయడమైనది.

# పుట్టగొడుగుల్లా వెలసిన ఇటుక బట్టీలు.. కన్నెత్తైన చూడని అధికారులు





భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 01: నిర్మల్ పట్టణాలతోపాటు గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ప్రతి ఒక్కరు రకరకాల డిజైన్లతో చక్కటి గృహ నిర్మాణాలు చేస్తున్నారు. అలాంటి నిర్మాణాల్లో ఇటుకలు ప్రధాన భూమిక పోషిస్తాయి. ఇదే అదునుగా భావించిన ఇటుక బట్టీల వ్యాపారస్తులు అందినకాడికి దండుకుంటున్నారు.దొడ్డి దారిలో పరిధిలోని గ్రామాలలో మొత్తం 70 దాకా ఇటుక బట్టీలు వెలిశాయి. నేషనల్ హైవేతో పాటు గ్రామాల్లో ప్రధాన రహదారి, జన నివాసాలకు అతి సమీపంలో ఈ బట్టీలు వెలిశాయి.ఇటుక బట్టీ



ఏర్పాటు చేయాలంటే మొదట గ్రామ పంచాయతీ, పరిశ్రమల శాఖ, మైనింగ్, రెవెన్యూ, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ, రవాణా శాఖతో పాటు తదితర శాఖల అనుమతులు పొందవలసి ఉంటుంది. కానీ అవేమి ఇక్కడ కనిపించవు. అనుమతులు ఉన్నాయని వ్యాపారస్తులు అంటే, లేవని అధికారులు అంటున్నారు. దీన్ని బట్టి చూస్తే అన్ని కూడా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించినవే అని తెలుస్తోంది.ప్రజల నివాసాలకు 5 కిలోమీటర్ల దూరంలో ఇటుకలను తయారు చేయాలని నిబంధనలు ఉన్నా వ్యాపారస్తులు అవేం పట్టకుండా గ్రామాల్లో లక్షల వ్యాపారం సాగిస్తున్నారు. చెరువు మట్టితో ఇటుకలు తయారు చేసి, కలపతో ఆ ఇటుకలను కాల్చుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు కన్నెత్తైనా చూడకపోవడంతో వారి చీకటి స్నేహాలకు అద్దం పడుతోందని పలువురు ఆరోపిస్తున్నారు.చెరువు మట్టితో ఇటుకల తయారీ, కలపతో కాల్చడం చెరువు మట్టి తోడాలంటే రెవెన్యూ, భూగర్భ గనుల శాఖ అనుమతులు తీసుకోవాలి. అక్రమార్కులు ఎటువంటి అనుమతులు లేకుండానే అక్రమంగా రాత్రి వేళ చెరువు మట్టి తొడిస్తూ బట్టీలకు తరలిస్తున్నారు. గ్రామాల్లో చోటామోటా నాయకులతో ఒప్పందం కుదుర్చుకుని భూగర్భ వనరులకు హాని తలపెట్టే విధంగా ఒకేసారి పెద్ద పెద్ద రాసులుగా చెరువు మట్టి బట్టీలలో డంప్ చేసి, కలపతో వారు తలచిన కార్యం కానిచ్చేస్తున్నారు.

బట్టీల్లో నలుగుతున్న బాలల బ్రతుకులు

విద్యాహక్కు చట్టం ప్రకారం 6-14 సంవత్సరాల పిల్లలంతా పాఠశాలల్లోనే ఉండాలి. కానీ ఇటుకలు తయారు చేసే తల్లిదండ్రులతో పాటు పిల్లలు కూడా మట్టి పనిలో నిమగ్నమవుతున్నారు. విద్యాశాఖ, కార్మిక శాఖ అధికారుల పట్టింపు లేనితనంతో పిల్లలు చదువులకు దూరమై బట్టిల్లోనే మగ్గుతున్నారు. ఇక ఇటుక బట్టీల వ్యాపారస్తులు తమ లక్ష్యాలని ఎలాగైనా చేరుకోవాలని అత్యాశతో, వలస కూలీల జీవితాలతో ఆడుకుంటున్నా ఇటుక బట్టి యజమానులు. అధికారులు కూడా చూసి చూడనట్టుగా వివరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా మైనింగ్ శాఖ విద్యుత్ శాఖ రెవెన్యూ శాఖ అధికారులపై మండిపడుతున్న ప్రజలు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఎడిసిసి బ్యాంకు ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందించిన మేనేజర్ ఏ శిరీష్.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 01: నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలం బన్సపల్లి గ్రామంలో శనివారం ఎడిసిసి బ్యాంకు భైంసా రోడ్ నిర్మల్ బ్రాంచ్ పిఏసిఎస్ బన్సాపల్లి ఆధ్వర్యంలో క్రాఫ్ లోన్ తీసుకొని ఇటీవలే మరణించిన రొడ్డ అమృత్ కుటుంబానికి ఇన్సూరెన్స్ రూపాయలు 200000/- అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చెర్మన్ పి.వి. రమణ రెడ్డి, బ్యాంకు మేనేజర్ ఏ శిరీష్ గౌడ్, డైరెక్టర్స్ జి ముత్యం, జి పద్మ, గ్రామ మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ గౌడ్ మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామి పరమార్తదేవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా యోగా శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఫిబ్రవరి 01: శనివారం ఉదయం 5 గంటల 30 నిమిషాలకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఫ్రొబెల్స్ పాఠశాలలో పరమ పూజ్యనీయ స్వామి పరమార్తదేవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

మెగా యోగా శిబిరానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి హాజరయ్యారు.



# రథసప్తమిని పురస్కరించుకుని ఏర్పట్లపై సమావేశం నిర్వహించిన టీటీడీ పాలకమండలి

## నిర్ణయాలు ప్రకటించిన టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు



తిరుపతి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 01, భారత శక్తి : ఫిబ్రవరి 4 వ తేది జరగనున్న రథసప్తమి ఏర్పాట్లపై పాలకమండలి సమావేశం నిర్వహించారు.సప్త వాహనాలపై శ్రీవారూ తిరుమాడ వీధుల్లో ఊరేగి దర్శన భాగ్యం ఇస్తారని,రథసప్తమి నాడు 6.44 కు సూర్యోదయ గడియలు ఈ గడియల్లో స్వామి వారిని సూర్య కిరణాలు తాకుతాయని టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు.2 లక్షల మంది వస్తారని అంచనా వేసామని,రథసప్తమి నాడు ఆర్జిత సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేశామని తెలిపారు. టైం స్లాట్ టికెట్స్ 3-5 వరకు రద్దు చేశామని, ప్రత్యేక ప్రవేశ దర్శనం కలిగిన భక్తులకు నిర్ణీత సమయంలో దర్శన భాగ్యం కల్పిస్తామని అయన అన్నారు.1250 మంది పోలీసులు, 1000 మంది విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లు,పార్కింగ్, అగ్నిప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.గ్యాలరీలలో ప్రత్యేక ఏర్పాట్లు ,చక్రస్నాన సమయంలో పుష్కరిణిలో గజ ఈతగాళ్లను నియమించామని,గ్యాలరీలలో వేచి ఉన్న భక్తులకు నిరంతరాయంగా అన్నపానీయాలు వితరణ చేస్తామన్నారు.ఆలయ మాడ విధుల్లో చలవపందిళ్లు ఏర్పాట్లు,8 లక్షల లడ్డూలు భక్తుల సౌకర్యార్థం అందుబాటులో పెడుతున్నట్లు,తిరుమలను విద్యుత్, పుష్పాలంకరణతో అత్యంత సుందరంగా తీర్చి దిద్దుతామని వెల్లడించారు.తప్పిపోయిన ఉద్యోగి కోసం టీటీడీ విజిలెన్స్, యూపీ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టామని,సీసీకెమెరాల ఆధారంగా విచారణ సాగుతోందని తొక్కిసలాట పై జ్యూడీషియల్ ఎంక్వయిరీ జరుగుతున్న సమయంలో మరో ఎంక్వయిరీ చేయకూడదని టీటీడీ పాలకమండలి చైర్మన్ బి ఆర్ నాయుడు తెలిపారు.

# కేంద్ర బడ్జెట్ అంకెల గారడి, బడ్జెట్ తో పేదలకు నష్టమే: సీపీఎం నగర కార్యదర్శి గుడికందుల

కరీంనగర్, జనవరి 1(భారత శక్తి):కేంద్ర ప్రభుత్వం 2025-2026 సంవత్సరానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడిగా ఉందని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో వివరాలు తెలియజేశారు.

ఆదాయపు పన్ను 12 లక్షల వరకు మినహాయింపు, మధ్యతరగతి ప్రజలను, వేతన జీవులను మభ్యపెట్టడానికే అని ఆరోపించారు. వాస్తవంగా 12 లక్షలు ఆదాయపు పన్ను పేరుతో 5శాతం వసూలు చేస్తున్నారని, వ్యవసాయ రంగానికి, విద్య, వైద్యానికి మొండి చేయి చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ పేదలకు, ఉపాధి కార్మికులకు, కష్టజీవులకు బడ్జెట్ లో ఒరిగిందేమీ లేదని విమర్శించారు.

పెట్రోల్ డీజిల్, ధరలపై జీఎస్టీ విధించకుండా అదనంగా పెద మధ్య తరగతి ప్రజలను కేంద్ర ప్రభుత్వం దోచుకుంటుందని ఆరోపించారు.గ్రామీణ ప్రాంతాలు, పల్లెలు, వ్యవసాయం, విద్య, వైద్యానికి అధిక నిధులు కేటాయించినప్పుడే దేశం అభివృద్ధి పథం వైపు దూసుకెళ్తుందని గుర్తుచేశారు.సంపన్నులకు, పారిశ్రామికవేత్తలకు ఉపయోగపడే విధంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టినట్లు ఉందని, రాబోయే రోజుల్లో కేంద్రం తీసుకున్న నిర్ణయాలతో పెద ప్రజలు, మధ్యతరగతి కుటుంబాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందనీ సత్యం ఆవేదన వ్యక్తం చేశారు.





# బడ్జెట్ గ్రామీణ ప్రజలకు వరంలాంటిది: బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి

కరీంనగర్, జనవరి 1(భారత శక్తి):గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆర్థికాభివృద్ధిని పెంచేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని , ఈ మేరకు 2025 వార్షిక బడ్జెట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ భారీగా నిధులను కేటాయించారని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తెలియజేశారు.

శనివారం ఆయన ఒక ప్రకటనలో గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ శ్రేయస్సు, వలసలను పరిష్కరించడానికి, అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ఆర్థిక మంత్రి బడ్జెట్ లో భారీగా నిధులను కేటాయించడం హర్షణీయమన్నారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఈ , ఎగుమతులు, పెట్టుబడులతోపాటు, ఆరు రంగాల్లో సమూల మార్పుల కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం మంచి పరిణామన్నారు.

వలసలు అరికట్టడంపై అలాగే ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాలకు రుణ సదుపాయాలను కల్పించడం సంతోషకరమన్నారు . ఘనంగా బడ్జెట్లో పేదలు, యువత, రైతులు, మహిళలకు పెద్దపీట వేశారన్నారు.

ఆదాయపు పన్ను చెల్లింపుదారుల కు కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు పన్ను సున్నా , వృద్ధులకు వడ్డీపై టీసీఎస్ ఊరట, 36 ఔషధాలకు బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగింపు, కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు లాంటి అనేక అంశాలు ప్రజలందరికీ ఊరట నిచ్చే విషయమన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy